INK OF TRUTH
జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక
చందాదారులుగా చేరాలని
అనుకుంటున్నారా?
అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి
సర్క్యులేషన్ మేనేజర్
76 61 80 59 68

బుధవారం 21.08.2024
INK OF TRUTH
# జర్నలిస్ట్ ఫైల్
తెలుగు దినపత్రిక
సంపుటి - 32 సంచిక -184 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00

## చంద్రబాబుకే వెన్నుపోటా!?



- రాష్ట్ర సచివాలయం కేంద్రంగా ఎన్డీఏ ప్రభుత్వంపై కుట్రలు
- వైసీపీ కోవర్టులతో నిండిపోతున్న కీలక స్థానాలు
- ఉన్నత స్థానాలు నుంచి గన్ మెన్ ల వరకు వైసీపీ వీరధేయులే
- తెర వెనుక చక్రం తిప్పుతున్న 'మార్పు లేని ఉన్నతాధికారి'

**పొలిటికల్ డెస్క్ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వంపై కుట్ర జరుగుతోందా అంటే అవుననే అంటున్నాయి సచివాలయ వర్గాలు. సచివాలయంలో చీమ చిటుక్కుమన్నా... ఏం జరిగినా ప్రభుత్వంలోని ముఖ్యులు కంటే ముందే వైసీపీకి తెలిసిపోతోందా? రాష్ట్ర పరిపాలనకు గుండెకాయలాంటి సచివాలయంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆదేశాలు కంటే... వైసీపీ ఆదేశాలే అమలు అవుతున్నాయా అంటే అవుననే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు, కొందరు అధికారులు. రాజకీయ, అధికార వర్గాల్లో ఇప్పుడు కోవర్ట్ ప్రకంపనలు రేగుతున్నాయి.

వెయింటింగ్ లో ఉన్న ఐపీఎస్ లు విచారణలను నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలతో పాటు ఇంకా తెర మీదకు రాని అనేక అంశాల్లో వైసీపీకి వీర భక్తులలైన కొందరు అధికారులు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు చర్చ జోరుగా జరుగుతోంది. ఈ క్రమంలోనే అందరి దృష్టి సెక్రటేరియెట్ వైపునకు మళ్ళుతోంది. సచివాలయంలో తమ భక్తులను నియామకం అయ్యేలా లేదా కీలక స్థానాల్లో కొనసాగేలా వైసీపీ

2 లో

## గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వెలుగులు

- పంచాయతీరాజ్ శాఖను బలోపేతం చేస్తాం
- ఒక ఇంటికి, ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి ఏమి అవసరమో గుర్తిస్తాం...సదుపాయాలు కల్పిస్తాం
- వచ్చే జనవరి నుండి జన్మభూమి 2.0 కార్యక్రమం..గ్రామాభివృద్ధిలో ప్రజల్ని భాగస్వామ్యం చేస్తాం
- పంచాయతీ రాజ్ శాఖపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష
- పంచాయతీలకు 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.990 కోట్లు, జల్ జీవన్ మిషన్ పథకానికి రాష్ట్ర వాటా రూ.500 కోట్లు విడుదల చేస్తున్నామన్న సీఎం
- సమీక్షకు హాజరైన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, అధికారులు
- పంచాయతీరాజ్ శాఖలో తీసుకుంటున్న నిర్ణయాలు, సంస్కరణలను సీఎంకు వివరించిన డిప్యూటీ సీఎం



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిలో కీలకమైన పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలను బలోపేతం చేస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. 2014-19 మధ్య చేపట్టిన పలు కార్యక్రమాల ద్వారా నాడు గ్రామాల రూపు రేఖలు మార్చితే....గత ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేసి గ్రామాలను సమస్యలకు కేంద్రాలుగా మార్చిందని సీఎం అన్నారు. మళ్లీ గ్రామాల్లో వెలుగు తెచ్చేందుకు, మౌలిక వసతులు కల్పించేందుకు పంచాయతీ రాజ్ శాఖకు జవసత్వాలు అందిస్తామని ముఖ్యమంత్రి అన్నారు. ఒక ఇంటికి, ఒక గ్రామానికి, ఒక ప్రాంతానికి ఏమి అవసరమో గుర్తిస్తాం...సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఒక ఇంటికి అవసరమైన విద్యుత్, గ్యాస్, టాయిలెట్, నీటి కుళాయి వంటి వాటిని అందించేందుకు ప్రణాళికా బద్దంగా పనిచేయాలన్నారు. అలాగే ఒక గ్రామానికి అవసరమైన వీధి లైట్లు, డ్రైనేజీ కాలువలు, సిమెంటు రోడ్లు, తాగునీటి సరఫరా, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాల వంటి సౌకర్యాలు కల్పించాల్సి ఉందన్నారు. గ్రామం నుంచి సమీప ప్రాంతాల అనుసంధానం కోసం రోడ్లు, మార్కెట్ ప్లేస్ లు వంటివి ఏర్పాటు చేయాల్సిన అవసరముందన్నారు. వీటిని కూడా కనీస అవసరాలుగా గుర్తించి అందించేందుకు పంచాయతీ రాజ్ శాఖ సమగ్రమైన ప్రణాళికతో రానున్నరోజుల్లో పనిచేయాలని సూచించారు. వచ్చే జనవరి నుంచి జన్మభూమి 2.0 కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభిస్తున్నామని....గ్రామాల అభివృద్ధికి ముందుకు వచ్చే వారితో కలిసి పల్లెల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబోతున్నామని సీఎం తెలిపారు. సచివాలయంలో మంగళవారం పంచాయతీ రాజ్,

2 లో

### మరిన్ని కథనాలు లోపలి పేజీల్లో

## ఇక రైతులకు సిరులు



- ఏ ఒక్క రైతుకూ ఆదాయం తగ్గకూడదు
- 80 శాతం రాయితీపై విత్తనాలు అందించండి
- ప్రత్యామ్నాయ పంటల సాగుపై సూచనలివ్వండి
- రైతుకు అవసరమైన విత్తనాలకు రాయితీ ఇవ్వాలి
- ప్రత్యామ్నాయ పంటల వాస్తవ అంచనాలను రూపొందించండి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు .

## ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే

- మార్గదర్శకాలను ఉల్లంఘిస్తే చట్టపర చర్యలు తప్పవు
- ఆప్షన్-3 ఇళ్ల ఏజెన్సీలతో త్వరితగతిన పనుల పూర్తిపై పటిష్ట పర్యవేక్షణ అవసరం
- 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పరిధిలోని లక్ష్యాల పూర్తికి చర్యలు తీసుకోవాలి
- మిగిలిన ఇళ్ల నిర్మాణాల పూర్తికి సమన్వయంతో పనిచేయాలి
- ఎన్టీఆర్ జిల్లా గృహ నిర్మాణ సమీక్షలో
- రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి



## బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

- రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత



వివరాలు 3 లో

## ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో మహిళా పారిశ్రామిక వేత్తల పాత్ర కీలకం

- మహిళా పారిశ్రామికవేత్తల కున్న సామర్థ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించింది
- ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తల స్ఫూర్తికి ప్రభుత్వం మద్దతునిస్తుంది.
- చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** దేశ ఆర్థిక, సామాజిక అభివృద్ధికి చిన్న మధ్య తరహా పారిశ్రామిక రంగంలో మహిళల పాత్ర కీలకమని, పారిశ్రామిక రంగ స్వరూపాన్ని మార్చడంలో మహిళా పారిశ్రామికవేత్తల కున్న సామర్థ్యాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుర్తించి అందుకు అనుగుణంగా చర్యలు చేపడుతుందని చిన్న మధ్య తరహ పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. కె యల్ విశ్వవిద్యాలయంలో రెండు రోజులు జరుగుతున్న జాతీయ స్థాయి మహిళా మేధో సంపత్తి వ్యాపార సదస్సు- 2024ను మంత్రి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం సదస్సులో

3 లో

## మరణించిన ఏకలవ్య టీచర్ల కుటుంబాలకు రూ.15 లక్షల ఆర్థిక సహాయం, ఉద్యోగం

- గుర్తింపు లేని పాఠశాలలు, వసతి గృహాలు నడిపే వారిపై కఠిన చర్యలు
- రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



**అమరావతి, ఆగస్టు 20:** సాలూరు నియోజక వర్గం పాచిపెంట మండలంలో ఏకలవ్య పాఠశాలకు చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు వాగు దాటుతూ మృతి చెందడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ ఒక్కొక్క కుటుంబానికి రూ. 15 లక్షల ఆర్థిక సహాయం, ఉద్యోగాన్ని ప్రకటించడం జరిగిందని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని పబ్లిసిటీ సెల్లో ఆమె పాత్రికేయులతో మాట్లాడుతూ మూడు రోజుల క్రితం సాలూరు నియోజకవర్గం పాచిపెంట మండలంలో ఏకలవ్య పాఠశాలకు చెందిన మహేష్ (29), ఆర్తి (26) అనే

2 లో

## ఏపీలో 'హెచ్ సిఎల్' భారీ విస్తరణ !

- మరో 15 వేల ఉద్యోగాల కల్పన దిశగా అడుగులు
- మంత్రి లోకేష్ తో భేటీ అయిన హెచ్ సిఎల్ ప్రతినిధులు

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రముఖ సాఫ్ట్ వేర్ సంస్థ హెచ్ సిఎల్ ఆంధ్రప్రదేశ్ లో తమ కార్యకలాపాల విస్తరణకు సిద్ధమైంది. గత టిడిపి ప్రభుత్వ హయాంలో ఆంధ్రప్రదేశ్ లో కార్యకలాపాలు ప్రారంభించిన హెచ్ సిఎల్ ప్రస్తుతం 4,500 మందికి ఉద్యోగాలు కల్పించింది. రాష్ట్రంలో భారీఎత్తున విస్తరణ చేపట్టాలని నిర్ణయించినట్లు హెచ్ సిఎల్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి శివ శంకర్, అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శివప్రసాద్ వెల్లడించారు. హెచ్ సిఎల్ సంస్థ ప్రతినిధులు మంగళవారం ఉండవల్లి నివాసంలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ తో సమావేశమయ్యారు. ఎపిలో విస్తరణ ద్వారా మరో 5500 వేల మందికి ఉద్యోగాలు కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హెచ్ సిఎల్ ప్రతినిధులు తెలిపారు. ఫేజ్ 2 లో భాగంగా నూతన కార్యాలయ భవనం నిర్మాణం చేపట్టి మరో పది వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పారు. ఐటిలో ప్రస్తుతం అంతర్జాతీయంగా చోటుచేసుకున్న ట్రెండ్స్ కు అనుగుణంగా అధునాతన సాంకేతిక సేవలను అందుబాటులోకి తేవడం ద్వారా పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న స్కిల్ సెన్సస్ , స్కిల్ డెవెలప్మెంట్ లో తాము కూడా భాగస్వామ్యం వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో 20లక్షల మందికి ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యానికి తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా విస్తరణకు కావాల్సిన కొన్ని అనుమతులు, గత ప్రభుత్వం నిలిపివేసిన రాయితీలు విడుదల చేయాల్సిందిగా హెచ్ సిఎల్ ప్రతినిధులు మంత్రిని కోరారు.



**రాయితీలు విడుదల చేస్తాం**

మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ... గత టీడీపీ హయాంలో అనేక రాష్ట్రాలు పోటీపడగా, తాను స్వయంగా వెళ్లి హెచ్ సి ఎల్ ఛైర్ పర్సన్ శివ్ నాడార్ తో మాట్లాడి గన్నవరంలో క్యాంపస్ ఏర్పాటుకు ఒప్పించానని చెప్పారు. రికార్డు టైంలో అనుమతులు, భూ కేటాయింపులు చేసి, యుద్ధ ప్రాతిపదికన కార్యకలాపాలు ప్రారంభించేలా చేయడం తనకు మంచి అనుభూతి నిచ్చిందని అన్నారు. గన్నవరం వైపు వెళ్లిన ప్రతిసారీ యువతకు 4500 మందికి ఉద్యోగాలు కల్పించామన్న సంతృప్తి, సంతోషం కలిగేవని చెప్పారు. అయితే ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వ అసమర్థత కారణంగా సంస్థ కార్యకలాపాలు ముందుకు సాగలేదు. 20 వేల మందికి ఉద్యోగాలు కల్పించాల్సిన సంస్థ కేవలం 4500

2 లో

## స్థానిక సంస్థలకు రూ.1,452 కోట్ల నిధుల విడుదల

- స్థానిక సంస్థల బలోపేతమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- సీఎం చంద్రబాబు సూచనల మేరకు నిధులు విడుదల
- గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే.. మేం బలోపేతం చేస్తున్నాం
- ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** గ్రామాల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి అని మహాత్మ గాంధీ ఆశయాలను పాటించే ప్రభుత్వం మాది. స్థానిక సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం బాటలు వేస్తోంది. 15వ ఆర్థిక సంఘం నిధులను గత ప్రభుత్వం పక్కదారి పట్టించింది. ఇప్పుడున్న ప్రజా కూటమి ప్రభుత్వం ఆ నిధులను విడుదల చేస్తోంది. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకే స్థానిక సంస్థలకు మరిన్ని నిధుల విడుదలకు నిర్ణయం తీసుకున్నాం. గ్రామ పంచాయతీలకు రూ. 998 కోట్లు, పట్టణ స్థానిక సంస్థలకు రూ. 454 కోట్లు విడుదలకు నిర్ణయం తీసుకున్నాం. ఈ నిధులతో గ్రామ, వార్డు స్థాయిల్లో పనులను వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు సూచించారు. ఈ నిధుల విడుదలతో స్థానిక సంస్థలకు ఆర్థికంగా వెసులుబాటు కలిగే అవకాశం కలుగుతుంది. గత ప్రభుత్వం స్థానిక సంస్థలను నిర్వీర్యం చేస్తే.. ప్రజా కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల బలోపేతమే లక్ష్యంగా పని చేస్తోంది.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

- ప్రభుత్వ లక్ష్యసాధనకు అనుగుణంగా అధికారులు అలసత్వం వీడి బాధ్యతతో పనిచేయాలి
- ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేకంగా రేషన్ కార్డులు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం
- దివ్యాంగులకు ఉచితంగా బ్యాటరీ సైకిల్లు ఇచ్చేందుకు కృషి చేస్తాం
- బోగస్ పింఛన్లకు అడ్డుకట్ట వేయాలి, అర్హులైన చివరి వ్యక్తి వరకు పింఛను అందించాలి
- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలని, ప్రభుత్వ లక్ష్యసాధనకనుగుణంగా అధికారులు అలసత్వం వీడి బాధ్యతతో పనిచేయాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. మంగళవారం నాడు వెలగపూడి సచివాలయంలో విభిన్న ప్రతిభావంతులు, వయో వయోవృద్దులు,ట్రాన్స్ జెండర్స్ సంక్షేమంపై అధికారులతో మంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రికి వివరాలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... ప్రభుత్వం దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్ జెండర్స్ కి కల్పిస్తున్న

2 లో

## ఏపీలో 'హెచ్ సిఎల్' భారీ విస్తరణ !

(మొదటి పేజీ తరువాయి)

మంది వద్దనే ఆగిపోయింది. పూర్తి స్థాయి అనుమతులు, రాయితీలు ఇవ్వకుండా నిలిపివేసి ఇబ్బందులు పెట్టారు. ఇప్పుడు రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైంది... అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన మా లక్ష్యం. మీ కంపెనీ పూర్తి సామర్థ్యంతో కార్యకలాపాల విస్తరణకు సంపూర్ణ సహకారం అందిస్తాం, ఇందుకు అవసరమైన అన్ని అనుమతులను త్వరితగతిన క్లియర్ చేస్తాం, గత ప్రభుత్వంలో పెండింగ్ పెట్టిన రాయితీలను విడతల వారీగా చెల్లిస్తాం. మరో 15,500 మందికి ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా మీరు పనిచేయండి, అందుకు అవసరమైన పూర్తి సహకారం మేము అందిస్తామని మంత్రి లోకేష్ పేర్కొన్నారు. ఐటిలో వస్తున్న అధునాతన మార్పులకు అనుగుణంగా యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి, ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నందుకు హెచ్ సిఎల్ సంస్థ ప్రతినిధులను అభినందించారు.

## రోడ్డు ప్రమాదం కేసులోని నిందితుడు అరెస్ట్



మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ) : మంగళగిరిలో 2018లో జరిగిన రోడ్డు ప్రమాదంలో కేసులోని నిందితుడైన బ్రహ్మయ్యను అరెస్ట్ చేసినట్లు మంగళగిరి రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ తెలిపారు. బ్రహ్మయ్య కడపకు చెందిన వ్యక్తి . 2018 వ సంవత్సరంలో మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిదిలో రోడ్ యాక్సిడెంట్ కేసులో ముద్దాయిగా ఉన్నాడు. అప్పటినుండి ముద్దాయి ఇంతవరకూ కోర్టుకు వాయిదాల నిమిత్తం హాజరు కాకపోవడం తో కోర్టు వారు ముద్దాయిపై నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడంతో మంగళవారం కడప వెళ్ళి సదరు ముద్దాయిని అరెస్టు చేసి కోర్టు నందు హాజరు పరచగా కోర్టు వారు బ్రహ్మయ్యకు 15 రోజుల రిమాండ్ ఇవ్వడం జరిగిందని రూరల్ ఎస్ఐ సిహెచ్ వెంకట్ వెల్లడించారు.

## పెదకాకాని సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు



గుంటూరు, పెదకాకాని ( జర్నలిస్ట్ ఫైల్ ): పెదకాకాని సీఐ టిపి. నారాయణ స్వామిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంతేటి ఎలమందరావు మర్యాదపూర్వకంగా శాలువుతో సత్కరించి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అగతవరపాడు మాజీ సర్పంచ్ తుమ్మ చిన్న పోలిరెడ్డి, మంచాల నాగేంద్ర, గంగవరపు మధుబాబు పాల్గొన్నారు.

## రిటైర్ అయ్యే ఉద్యోగులకు బదిలీల నుండి మినహాయింపు ఇవ్వాలి - ఏపీ జేఏసీ అమరావతి విజ్ఞప్తి

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో ఇటీవల కాలంలో ప్రభుత్వం జారీ చేసిన సాధారణ బదిలీల (జి.ఓ. నెం: 75, తేదీ: 17.08.2024) ఉత్తర్వుల్లో "సంవత్సరం లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులకు ప్రస్తుత బదిలీల నుండి మినహాయింపు" ఇవ్వలేదు. అందుచేత "సంవత్సరం లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులకు ప్రస్తుత బదిలీల నుండి మినహాయింపు" కోరుతూ ఏపీ జేఏసీ అమరావతి రాష్ట్ర అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, పల్లిశెట్టి దామోదర రావు ప్రభుత్వానికి వినతి పత్రం అందజేశారు.

మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ మరియు ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులతో సమావేశమై, వ్రాత పూర్వకంగా ఈ అంశంపై తమ అభిప్రాయాలను తెలియజేశారు. 62 ఏళ్ల వయసులో అనేక శారీరక జబ్బులతో బాధపడుతున్న ఉద్యోగులకు (షుగర్, బీపీ, హార్ట్ పేషంట్స్ మొదలైనవి) బదిలీ చేసే విధానంతో తీవ్రమైన ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు. ఇలాంటి ఉద్యోగులకు రిటైర్మెంట్‌కు 6 నెలల ముందు పెన్షన్ పత్రాలు సిద్ధం చేసుకోవాల్సిన అవసరం కూడా ఉంటుందని వారు గుర్తు చేశారు. ఇంతకుముందు 2016 సంవత్సరంలో, ఆ సమయంలో ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ. నెం: 102 (తేదీ: 10.6.2016) ద్వారా ఏడాది లోపు రిటైర్ అయ్యే ఉద్యోగులకు బదిలీల నుండి మినహాయింపు ఇచ్చినట్లు గుర్తుచేశారు.

ప్రిన్సిపల్ ఫైనాన్స్ సెక్రటరీ మరియు ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు ఈ విషయంలో సానుకూలంగా స్పందించి, ఒకటి లేదా రెండు రోజుల్లో సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు అని బొప్పరాజు వెంకటేశ్వర్లు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

సౌకర్యాలు, అందిస్తున్న సంక్షేమ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలి. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి. అంధ విద్యార్థులకు ఒకేషనల్, స్కిల్ కోర్సులు కూడా ప్రవేశపెట్టాలి. పాఠశాలలు ప్రారంభించే సమయానికే వారికి పాఠ్య పుస్తకాలు అందించాలి. ట్రాన్స్ జెండర్లు గుర్తింపు కార్డులు తీసుకునేలా అవగాహన కల్పించాలి. ట్రాన్స్ జెండర్లకి ప్రత్యేకంగా రేషన్ కార్డులు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తాం.

ట్రాన్స్ జెండర్ లతో స్వయం సహాయక బృందాల ఏర్పాటుకు ప్రోత్సహించాలి. వారికి స్వయం ఉపాధి కల్పించి సమాజంలో గౌరవంగా బతికేలా చర్యలు చేపట్టాలి. దివ్యాంగులకు బ్యాటరీ ట్రై సైకిల్లు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించాలి.

దివ్యాంగులకు సేవ చేసే అదృష్టం రావడం గొప్ప భాగ్యం. అధికారులు అలసత్వం వీడి బాధ్యతతో పని చేయాలి. అధికారులు సంబంధిత శాఖలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలి. జిల్లా కలెక్టరేట్లలో జరిగే గ్రీవెన్స్ కి ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలి. బోగస్ సర్టిఫికెట్లతో పింఛన్ల పంపిణీకి అడ్డుకట్ట వేయాలి. ఆర్ధిక ఇబ్బందులు ఉన్నా చెప్పిన హామీ ప్రకారం అధికారంలోకి వచ్చిన మొదటి నెల రూ. 7000 పింఛన్ ఇచ్చాం. అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు పింఛన్లు అందించాలని మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు.

ఈ సమావేశంలో మహిళా శిశు సంక్షేమం, వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం సెక్రటరీ ఎ. సూర్య కుమారి, డిప్యూటీ డైరెక్టర్ డి. రవి ప్రకాష్ రెడ్డి, దివ్యాంగ కార్పొరేషన్ ఎండి ఎం.ఏ కుమార్ రాజా మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకే వెన్నుపోటా !?



(మొదటి పేజీ తరువాయి)

వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందన్న చర్చ ప్రభుత్వ వర్గాలకు కునుకుపట్టనివ్వడం లేదని అంటున్నారు. చాలా విభాగాల్లో సెక్షన్ ఆఫీసర్లు మొదలుకుని.. ఆ పైస్థాయి వరకు వివిధ హెూదాల్లో పాత ప్రభుత్వంలో పని చేసిన వారు ఇప్పటికీ అలాగే ఉన్నారని, అదే ఫోకల్ పోస్టింగుల్లో కొనసాగుతున్నారనే చర్చ సచివాలయ వర్గాల్లో. జోరుగా ఉంది.

వైద్యారోగ్య ఫైనాన్స్, జీఏడీ, మున్సిపల్ అడ్మిన్, విద్యా శాఖ, పంచాయతీ రాజ్, ఇలా వివిధ విభాగాల్లోని కీలక స్థానాల్లో ఇప్పటికీ చాలా చోట్ల కీలక స్థానాల్లో వైసీపీ అనుకూలురు ఉన్నారని అంటున్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎలాంటి కీలక పరిణామాలు జరిగినా.. వాళ్ళు చిటికెలో వైసీపీకి సమాచారం చేరవేస్తున్నారన్న టాక్ బలంగా నడుస్తోంది. వాళ్ల ద్వారా ప్రభుత్వంలోని ముఖ్యుల కంటే ముందుగానే వైసీపీ ముఖ్యులకు సమాచారం చేరిపోతోంది అని, ప్రభుత్వాన్ని బద్నాం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు అని ఆందోళన చెందుతున్నారు.

ప్రభుత్వం ఏర్పడ్డ తొలి నాళ్లల్లోనే ఉద్యోగులు వ్యతిరేకించే జీపీఎస్ జీవో.. గెజిట్ అప్లోడ్, వైద్య శాఖలో ప్రభుత్వ డాక్టర్లకు పీజీలో సర్వీస్ కోటా తగ్గింపు వంటివి ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చాయి. దాని వెనుక కుట్ర ఉందని తెలిసినా.. ఇప్పటి వరకు చర్యలూ లేవన్న అసహనం టీడీపీ అనుకూల వర్గాల్లో ఉంది.

సాంకేతికంగా సదరు ఉద్యోగులపై చర్యలు తీసుకోకపోవడం కుదరకున్నా.. వారిని అక్కడి నుంచి పక్కకు తప్పించారా.. అంటే.... అది కూడా లేదనే సమాధానమే వస్తోందట. ఇలాగే ఉంటే భవిష్యత్తులో కష్టాలు తప్పవనే చర్చ జరుగుతోంది. ఇక అక్కడ ఇక్కడ అని కాకుండా.. ఏకంగా సీఎం ఉండే మొదటి బ్లాక్ నుంచే కొన్ని విషయాలు ... నేరుగా వైసీపీ పెద్దలకు చేరుతున్న సంఘటనలూ ఉన్నాయనే చర్చ జరుగుతోంది. కొన్నాళ్ల క్రితం ఓ ప్రముఖ వ్యక్తి సీఎం చంద్రబాబును కలవడానికి వస్తే.. ఆ విషయం సీఎం బ్లాకులో ఉన్న వారి కంటే ముందుగానే సోషల్ మీడియాలో వచ్చేసింది. దీన్ని చూసి సీఎం బ్లాకులో ఉండేవారే కంగుతిన్నారట. ఇక మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శుల పేషీల్లోనూ కొందరు గత ప్రభుత్వ పెద్దలతో సన్నిహిత సంబంధాలు ఉన్నవాళ్లు చేరుతున్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం వెయిటింగులో ఉన్న సీనియర్ ఐపీఎస్ అధికారికి అత్యంత సమీప బంధువు ఓ కీలక మంత్రి పేషీలో ఉన్నట్టు సమాచారం.

టీడీపీని, చంద్రబాబును టార్గెట్ చేశారనే అభియోగాలు ఉన్న ఆ ఐపీఎస్ అధికారి బంధువులు ఏకంగా అత్యంత కీలకమైన శాఖ మంత్రి వద్దకు చేరడంపై విస్మయం వ్యక్తం చేస్తున్నాయట సచివాలయ వర్గాలు. అయితే.. ఆ ఐపీఎస్ తో బంధుత్వం ఉన్నంత మాత్రాన అనుమానించాల్సిన అవసరం లేదుగానీ... కానీ సదరు వ్యక్తి కదలికలు.. చేస్తున్న పనులే అనుమానాస్పదంగా ఉన్నాయంటున్నారు కొందరు. స్వయంగా ఆ అధికారి కీలక మంత్రి పేషీలో తిష్టవేయడమే కాకుండా.. తనకు పరిచయం ఉన్న వాళ్లని వివిధ మంత్రులు లేదా.. కీలక అధికారుల పేషీల్లోకి చొప్పించే ప్రయత్నం చేస్తున్నారట. ఇప్పుడిదే సచివాలయ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ఇలా వివిధ శాఖల్లో సెక్షన్ ఆఫీసర్లుగానూ.. వివిధ మంత్రులు.. కీలక అధికారుల పేషీల్లోనూ వైసీపీ తమకు అనుకూలమైన వారిని నియామకం అయ్యేలా చేస్తోందన్న చర్చ ప్రభుత్వ వర్గాల్లో జరుగుతోంది . దీనిపై ఆందోళన వ్యక్తం చేస్తున్నాయట టీడీపీ శ్రేణులు. అలాగే ఇంకొంత మంది కీలక అధికారుల దగ్గర పని చేసే గన్ మెన్ లు కూడా గతంలో మంత్రుల వద్ద పని చేసిన వారేనని చెబుతున్నారు. ప్రభుత్వానికి, కీలక విచారణలకు సంబంధించి ఎక్కడైతే యాక్టివిటీ ఎక్కువగా జరుగుతుందో.. అలాంటి అధికారుల దగ్గర తమకు అనుకూలంగా ఉండే గన్ మెన్ లను వైసీపీ అనుకూల అధికారులు జొప్పిస్తున్నట్టు వార్తలు గుప్పుమంటున్నాయి. ఇక కీలక విచారణలు చేపట్టే ఓ ఉన్నతాధికారి చుట్టూ ఉన్న వారంతా... గత ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్ గా ఉన్న వ్యక్తికి సన్నిహితంగా ఉన్నవాళ్లేనని.. ఆయన మనుషులే తన చుట్టూ ఉన్నారని సదరు అధికారి సైతం వాపోతున్నట్టు తెలిసింది. ఈ గన్ మెన్ ల విషయంలో పకడ్బందీగా ప్రణాళిక రచించి.. ఆ ప్రణాళికను జాగ్రత్తగా అమలు చేసే విషయంలో ఆ వ్యక్తి సక్సెస్ అయ్యారనే చర్చ జరుగుతోందట అధికార వర్గాల్లో. ఇతర కీలక అధికారుల వద్ద కూడా దాదాపుగా ఇలాంటి పరిస్థితే ఉందట. తెలుగుదేశం పార్టీ మీద, చంద్రబాబు మీద తీవ్ర వ్యతిరేకత ప్రదర్శించే ఆయన సామాజిక వర్గానికి చెందిన ఓ ఉన్నతాధికారి... జగన్ వీర భక్త అధికారిగా పేరొంది , కీలక శాఖను గుప్పెట్లో ఉంచుకుని అంతులేని అక్రమాలకు పాల్పడ్డారు. గత ఎన్నికల్లో ఆయన కింద పనిచేసే అధికారుల చేత వైసీపీ అనుకూలంగా పనిచేయించారు. అంతేకాకుండా వైసీపీనే గెలుస్తుందని రెండు కోట్ల రూపాయలు పందెం కూడా కాసి ఓడిపోయారు. అయితే ఎన్డీఏ కూటమి ఏర్పడిన మొదటి వికెట్ ఆ అధికారిదే అని అంతా భావించారు. అయితే అనూహ్యంగా ఆయన అదే శాఖలో కొనసాగుతూ... సచివాలయంలో చాప కింద నీరులా వైసీపీ మనుషులను వివిధ విభాగాల్లో నింపేందుకు చక్రం తిప్పుతున్నారు. ఆయన కార్యాలయంలో సైతం వైసీపీ అనుకూల అధికారులే మధ్య స్థాయి నుంచి కింద స్థాయి వరకు ఉన్నారు. అంతేకాకుండా ఈ అధికారి... కీలక స్థానాల్లో ఉండే ముఖ్యులు వద్ద సిబ్బందిని లోబర్చుకునేందుకు... తన విభాగం పరిధిలో వారికి ఆర్థికంగా లబ్ది చేకూర్చే పనులు ఆఫర్ చేస్తున్నట్లు సమాచారం.

రాష్ట్ర పరిపాలనకు గుండెకాయలాంటి సచివాలయంలోనే... తమ మనుషులు ఉండేలా వైసీపీ వేసిన స్కెచ్ చూసి టీడీపీ వర్గాలకు మతి పోతోందట. ఈ విషయంలో ప్రభుత్వ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోవడం లేదనే అభిప్రాయం తెలుగుదేశం వర్గాల్లో బలపడు తోందని అంటున్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చిన తొలి నాళ్లల్లోనే సెక్రటేరియట్ లోని కీలక విభాగాల్లో పనిచేస్తున్న 30 నుంచి 40 మందిని బదిలీ చేసిన విషయాన్ని ఇప్పుడు గుర్తు చేసుకుంటున్నారు. సెక్రటేరియెట్ వీలైనంత త్వరగా ప్రక్షాళన చేపట్టకుంటే కష్టాలు కోరి తెచ్చుకున్నట్టే అనే చర్చ జరుగుతోంది టీడీపీ వర్గాల్లో.

## ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందే

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** పేదలకు ఇళ్ల నిర్మాణం అనేది రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యంగా ఉందని.. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఇటీవల నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో ఇదే విషయాన్ని స్పష్టం చేశారని, ఇళ్ల నిర్మాణాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాల్సిందేనని రాష్ట్ర గృహ నిర్మాణంబీ సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.

మంగళవారం ఎన్‌టీఆర్ జిల్లా కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో మంత్రి కొలుసు పార్థసారథి నేతృత్వంలో గృహ నిర్మాణంపై జిల్లాస్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఏపీఎస్‌హెచ్‌సీఎల్ ఎండీ పి.రాజాబాబు, జిల్లా కలెక్టర్ డా. జి.సృజన, జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనాబీ మైలవరం, తిరువూరు శాసనసభ్యులు వసంతకృష్ణప్రసాద్, కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్ఎం ధ్యానచంద్ర, అసిస్టెంట్ కలెక్టర్ శుభం నోఖ్వాల్ తదితరులు హాజరుకాగా.. జిల్లాలో మంజూరైన ఇళ్లు, పూర్తయిన ఇళ్లు, వివిధ దశల్లో ఉన్న ఇళ్లు తదితరాలను కలెక్టర్ సృజన పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పీఎంఏవై అర్బన్ (బీఎల్‌సీ) కింద 1,08,836 ఇళ్లు మంజూరు కాగా.. ఇప్పటికే 18,820 ఇళ్ల నిర్మాణం పూర్తయిందని తెలిపారు. అదే విధంగా 40,536 ఇళ్ల నిర్మాణం వివిధ దశల్లో ఉందన్నారు. పీఎంఏవై-గ్రామీణ్ కింద 6,567 ఇళ్లు మంజూరు కాగా.. 2,127 ఇళ్లు పూర్తయ్యాయని వివరించారు. నరేగా కాంపొనెంట్, మెటీరియల్ స్టాక్, లేఅవుట్లలో మౌలిక వసతులు, ఆప్షన్-3 ఇళ్ల నిర్మాణాలు, నియోజకవర్గాల వారీగా ఇళ్ల నిర్మాణాల్లో ప్రగతి తదితరాలను కలెక్టర్ వివరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇళ్ల నిర్మాణాల ప్రగతిపై మండలాల వారీగా సమీక్ష నిర్వహించారు. నిర్దేశించిన లక్ష్యాలు, వాటిని చేరుకునేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి పార్థసారథి దిశానిర్దేశం చేశారు.

**లబ్ధిదారులను ప్రోత్సహించాలి:** వివిధ లేఅవుట్లలో విద్యుత్, నీరు, అంతర్గత రహదారులు తదితర వసతులు ఉన్నందున త్వరితగతిన ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసేందుకు అధికారులు చొరవ చూపాలని, ఇందులో భాగంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. గృహ నిర్మాణం, డీఆర్‌డీఏ, మెప్మా, మునిసిపల్, డ్వామా, లీడ్ బ్యాంక్, మండల, నియోజకవర్గాల ప్రత్యేక అధికారులు తదితరులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషిచేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన మెటీరియల్ కొరత లేకుండా చూసుకోవాలన్నారు. ఎన్‌టీఆర్ జిల్లాలో పీఎంఏవై అర్బన్ (బీఎల్‌సీ), గ్రామీణ్ పరిధిలో దాదాపు 9 వేల ఇళ్ల నిర్మాణాలు లింటెల్ లెవెల్, రూఫ్ లెవెల్, రూఫ్ క్యాస్ట్ లెవెల్‌లో ఉన్నాయని.. 100 రోజుల ప్రణాళికలో భాగంగా వీటిని యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అదే విధంగా మిగిలిన ఇళ్ల నిర్మాణాల పూర్తికి చొరవచూపాలన్నారు. ఎక్కడైనా ఫిల్లింగ్‌కు సమస్యలు ఉంటే ఫ్లైయాష్‌ను కూడా ఉపయోగించుకోవడంపై దృష్టిసారించాలన్నారు. నిర్దేశ డిజైన్ ప్రకారం ఇళ్ల నిర్మాణాలు జరిగేలా చూడాలని.. క్షేత్రస్థాయి అధికారులు నిరంతర పర్యవేక్షణ అవసరమని స్పష్టం చేశారు. అవసరం మేరకు అర్బన్ లేఅవుట్ల మౌలిక వసతులకు సంబంధించి అమృత్ ప్రాజెక్టులను రూపొందించాలని సూచించారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్‌తో పాటు మైలవరం శాసనసభ్యులు వసంత కృష్ణప్రసాద్, తిరువూరు శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు తమ తమ నియోజకవర్గాల్లో ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన అంశాలను సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. ఇళ్ల నిర్మాణాలపై నిరంతర పర్యవేక్షణ, ఏజెన్సీల పనితీరు, లేఅవుట్లలో మౌలిక వసతుల కల్పన తదితరాలపై ఎంపీ మాట్లాడగా.. చెల్లింపుల్లో 2019కి ముందు జరిగిన ఇళ్ల నిర్మాణాలకు ప్రాధాన్యం, భూ సేకరణ, గృహ నిర్మాణ శాఖ క్షేత్రస్థాయి సిబ్బంది కొరత, సొంత స్థలంలో ఇళ్ల నిర్మాణాలు, గృహ నిర్మాణ సామగ్రి, ఆప్షన్-3 ఇళ్లు తదితరాలపై శాసనసభ్యులు సమావేశంలో చర్చించారు. సమావేశంలో ప్రజాప్రతినిధులు తీసుకొచ్చిన అంశాలను గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. సమావేశంలో హౌసింగ్ చీఫ్ ఇంజనీర్ జీవీ ప్రసాద్, ఎన్‌టీఆర్ జిల్లా హౌసింగ్ పీడీ రజనీకుమారి, ఆర్‌డీవోలు బీహెచ్ భవానీ శంకర్, ఎ.రవీంద్రరావు, కె.మాధవిబీ కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీనివాసరావు, డ్వామా పీడీ జె.సునీత, అడిషనల్ కమిషనర్ కేవీ సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన ఏకలవ్య టీచర్ల కుటుంబాలకు రూ.15 లక్షల ఆర్థిక సహాయం, ఉద్యోగం



(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయులు వాగు దాటుతూ దురదృష్టవశాత్తూ మృతి చెందడం జరిగిందన్నారు. నిన్నరాత్రి ఆర్తి పార్థివ దేహం, ఉదయం మహేష్ పార్థివ దేహం దొరికాయన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆయా పార్థివ దేహాలను విమానంతో తీసుకువెళ్లి వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం జరిగిందన్నారు. కేంద్ర సాయంగా రూ. 10 లక్షలు, రాష్ట్ర సాయంగా రూ. 5 లక్షలు మొత్తం రూ. 15 లక్షలను ఒక్కొక్క కుటుంబానికి అందజేయడం జరుగుతుందన్నారు. అదే విధంగా ఆయా కుటుంబాలకు చెందిన వారికి ఉద్యోగం కూడా ఇవ్వడంతో పాటు, అన్నివిదాలుగా అండగా నిలిచేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆమె తెలిపారు.

**గుర్తింపులేని పాఠశాలలు, వసతి గృహాలు నడిపేవారిపై కఠిన చర్యలు**

అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలంలోని ప్రైవేటు వసతి గృహంలో ముగ్గురు చిన్నారులు కలుషిత ఆహారానికి మృతిచెందిన ఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయాన్ని ప్రకటించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ ఘటనపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఆ ప్రైవేటు వసతి గృహంలో ఉన్న విద్యార్థులు అందరినీ దగ్గర్లోని ప్రభుత్వ వసతి గృహం చేర్పించి విద్యను అభ్యసించే అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రి సూచించారన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా గుర్తింపులేని పాఠశాలలు, వసతి గృహాలు ఏమన్నా ఉంటే వెంటనే వాటిని గుర్తించి, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు ఆమె తెలిపారు. వారి ఆదేశాల మేరకు అన్నిజిల్లాల కలెక్టర్లను, ఐ.టి.డి.ఏ. పి.ఓ.లను, ఎం.ఆర్.ఓ.లను, ఎం.ఇ.ఓ.లను, డి.ఇ.ఓ.లను ఆదేశించడం జరిగిందని ఆమె తెలిపారు.

## గ్రామాల్లో మళ్లీ అభివృద్ధి వెలుగులు..

(మొదటి పేజీ తరువాయి)

గ్రామీణాభివృద్ధి, పర్యావరణం, అటవీ శాఖలపై సీఎం సమీక్ష చేశారు. ఈ సమీక్షకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో పాటు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

**రాబోయే 5 ఏళ్లలో 17,500 కి.మీ సీసీ రోడ్ల నిర్మాణం**

ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పలు అంశాలపై అధికారులకు దిశానిర్ధేశం చేశారు. 'గత ప్రభుత్వం తీరుతో గ్రామాల్లో ఖర్చు చేయాల్సిన నిధులు దారి మళ్లాయి.... దీని వల్ల కనీస స్థాయిలో కూడా మౌలిక సదుపాయాల కల్పన జరగలేదు. ప్రస్తుతం పంచాయతీ రాజ్ శాఖకు రావాల్సిన రూ. 990 కోట్లను ఆర్థిక శాఖనుంచి విడుదల చేస్తున్నామన్నారు. ఇంటింటికీ కుళాయి ద్వారా మంచినీళ్లు అందించేందుకు కేంద్రం తీసుకొచ్చిన జల్ జీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం ఉపయోగించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించింది. జల్ జీవన్ మిషన్ పనుల్లో రాష్ట్రం 19వ స్థానానికి దిగజారిపోయిందంటే నాటి ప్రభుత్వ అలసత్వానికి ఉదాహరణ. జల్ జీవన్ మిషన్ కోసం రాష్ట్ర వాటా కింద ఆర్థిక శాఖ నుంచి రూ. 500 కోట్లు వెంటనే విడుదల చేస్తాం. కేంద్రం ఇచ్చే నిధులను సద్వినియోగం చేసుకుని ఇంటింటికీ తాగునీరు అందిస్తాం. అలాగే రాబోయే ఐదు సంవత్సరాల్లో 17,500 కిలో మీటర్ల మేర సిమెంట్ రోడ్లు నిర్మాణం, 10 వేల కి.మీ సీసీ డ్రైనేజీ కాలవల నిర్మాణం జరపాలి. ఈ పనుల పూర్తికి ఎంత సమయం పడుతుంది... ఏడాదికి ఎంతమేర పనులు చేయగలరు అనేది లక్ష్యంగా నిర్ధేశించుకుని వెళ్లాలి.' అని సీఎం సూచించారు. నాటి తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల ఎల్ఈడి విద్యుత్ దీపాలు ఏర్పాటు చేస్తే తరవాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం వాటి నిర్వహణ కూడా చేపట్టకుండా వదిలేసిన వైనాన్ని అధికారులు వివరించారు. ఇప్పుడు గ్రామాల్లో 60 శాతం లైట్లు మాత్రమే వెలుగుతున్నాయని అధికారులు తెలిపారు. దీనికి సంబంధించి రూ. 482 కోట్లు చెల్లింపులు చేయాల్సి ఉందని..గత 5 ఏళ్లుగా ఆ నిధులు విడుదల చేయకపోవడం వల్ల కొత్త లైట్లు ఏర్పాటు, నిర్వహణ మూలన పడిందని అధికారులు తెలిపారు. అయితే దశల వారీగా ఈ చెల్లింపులు చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాలని సీఎం అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని పంచాయతీల భవనాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి చేయాలని సిఎం సూచించారు. అలాగే గ్రామాల్లో చేపట్టే నరేగా పనులపై ఆయా గ్రామాల్లో తప్పనిసరిగా గ్రామ సభలు నిర్వహించాలన్నారు. కొత్త వ్యవస్థలు వచ్చినా గ్రామ సర్పంచిని గౌరవించుకోవాల్సిన అసవరముందని సీఎం అన్నారు. గత ప్రభుత్వ తీరువల్ల మూలనపడ్డ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కేంద్రాలను మళ్లీ ప్రారంభించాలని సీఎం చెప్పారు. నరేగా పనులపై చర్చించడానికి రాష్ట్ర వ్యాప్తంగా 23వ తేదీన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు అధికారులు వివరించారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి చెత్త నుంచి సంపద సృష్టి కేంద్రాలన్నిటినీ తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. 2014-19 మధ్య ఎన్టీఆర్ జలసిరి కింద 32,693 బోర్లు వేసి పంపు సెట్లు బిగిస్తే...గత ప్రభుత్వం కేవలం 2,580 పంపు సెట్లు మాత్రమే ఇచ్చిందని అధికారులు వివరించారు. రానున్న రోజుల్లో 10 వేల కిలోమీటర్ల డ్రైన్ లు, 2,500 కిలోమీటర్ల బీటీ రోడ్లు వేయాలి అని లక్ష్యం గా పెట్టుకు న్నామని. అలాగే 5 లక్షల ఫామ్ పాండ్స్ తవ్వకాలు లక్ష్యంగా నిర్దేశించుకున్నామని అధికారులు వివరించారు.

**ప్రజలను ప్రకృతికి చేరువ చేయండి ...** 'రాష్ట్రంలో అడవుల పరిరక్షణ, అటవీ విస్తీర్ణం పెంపుపై దృష్టి పెట్టాలని సీఎం అధికారులను ఆదేశించారు. హార్టికల్చర్ తో కలుపుకుని రాష్ట్రంలో 50 శాతం గ్రీన్ బెల్ట్ సాధించాలని సీఎం అన్నారు. నగర వనం కార్యక్రమం ద్వారా 175 నియోజకవర్గాల్లో, పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపు చేపట్టాలని సీఎం తెలిపారు. పకృతితో ప్రజలు మమేకమయ్యే పరిస్థితి కల్పించాలని ఆయన అభిప్రాయడపడ్డారు. పచ్చదనం పెంచేతే ప్రజలు ఆ ప్రాంతాలకు వచ్చి సేదతీరుతారని.... అలాంటి వాతావరణం కల్పించాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో ఎకో టూరిజం ప్రాజెక్టులకు అనేక అవకాశాలున్నాయని.... ఆ దిశగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ప్రైవేటు సంస్థల భాగస్వామ్యంతో అడవుల్లో టూరిజం అభివృద్ధికి కార్యక్రమాలుచేపట్టాలని సీఎం సూచించారు. ఎర్రచందనం అక్రమ రవాణా అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు. డిపోల్లో ఉన్న ఎర్రచందనం నిల్వలను పరిరక్షించాలని సూచించారు. 6 నెలలకు ఒక్కసారి ఎర్రచందనం వేలం నిర్వహించాలని సీఎం సూచించారు. మడ అడవుల అభివృద్ధి, పరిరక్షణ కోసం రాజీ లేకుండా పనిచేయాలని సూచించారు. పంచాయతీ రాజ్ శాఖలో గత కొద్ది రోజుల్లో తీసుకున్న పలు నిర్ణయాలను, సంస్కరణలను ముఖ్యమంత్రికి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమీక్షలో వివరించారు. గ్రామాల ముఖచిత్రం మార్చడంలో కీలకమైన పంచాయతీ రాజ్, రూరల్ డెవలెప్మెంట్ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని....నేడు మళ్లీ నిధులు, కొత్త విధానాల ద్వారా గ్రామాల్లో సమూల మార్పులు తీసుకువస్తామని ముఖ్యమంత్రికి పవన్ కల్యాణ్ తెలిపారు.

## ఇక రైతులకు సిరులు

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాయలసీమ జిల్లాల్లోని ఏ ఒక్క రైతు ఆదాయం తగ్గకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. సీమ జిల్లాల్లో ఖాళీగా ఉన్న వ్యవసాయ భూముల్లో సాగు ప్రోత్సహించడంతో పాటు రైతులకు మేలు చేకూర్చేందుకు 80 శాతం రాయితీపై విత్తనాలు అందించాలని అధికారులను ఆదేశించారు. వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు గారు రాయలసీమ లోని 8 జిల్లాల వ్యవసాయ ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

రాష్ట్రంలో డిమాండ్ ఉన్న పంటలకు, రైతులు కోరుకునే రకాల విత్తనాలు సిద్దం చేయడంతో పాటు అటువంటి విత్తనాలకు రాయితీ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సాగుకు దూరంగా ఉన్న భూముల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి రైతులకు సూచనలివ్వాలని అధికారులకు తెలియచేశారు. ప్రత్యామ్నాయ పంటల వాస్తవ అంచనాలను రూపొందించాలని, రైతులకు సాధారణ సాగులో ఆదాయం తగ్గకుండా ప్రత్యామ్నాయ పంటలను సూచించాలని మంత్రి గారు తెలిపారు.

ఇప్పటికే సాగులో ఉన్న పంట దిగుబడులు తగ్గకుండా తగు చర్యలు తీసుకోవలని సూచించారు. సాధారణ స్థాయి కంటే అధిక వర్షపాతం ఉన్నా సాగు మాత్రం తక్కువ విస్తీర్ణంలో నమోదు అవడం వలన స్వల్పకాలంలో దిగుబడి వచ్చే పంటలు ప్రోత్సహించాలని తెలిపారు. ఒకేసారి వర్షం అధికంగా పడడం, ఎక్కువగా డ్రై స్పెల్స్ నమోదు అవడం వలన సాగు విస్తీర్ణం తగ్గిందని అధికారులు తెలిపారు.

రాయలసీమ జిల్లాల్లో ఇప్పటివరకు నమోదైన వర్షపాత వివరములు వివిధ పంటల సాగు విస్తీర్ణం, పంట సాగు చేయని మిగిలిన విస్తీర్ణం లో అనుకూలమైన ప్రత్యామ్నాయ పంటల ఎంపిక తదితర అంశాలపై చర్చించారు. రాయలసీమ జిల్లాల వ్యవసాయ అధికారులు ఆయా జిల్లాల్లోని వ్యవసాయ క్షేత్ర పరిస్థితులను మంత్రి అచ్చెన్నాయుడుకు , అధికారులకు వివరించారు. గత ఏడాది జూన్ మాసం నుండి ఇప్పటి వరకు నెలవారీగా వాస్తవ పంటల సాగు విస్తీర్ణము, వర్షపాతము వివరంచారు. వర్షం నమోదైన రోజులు తదితర పరిస్థితులను సాధారణ సాగు విస్తీర్ణము తదితర అంశముల తో బేరీజు చేస్తూ చర్చించారు.

వ్యవసాయ సంచాలకులు ఢిల్లీ రావు మాట్లాడుతూ, రాయలసీమ జిల్లాల్లో 15,03,613 హెక్టార్ల సాధారణ సాగు విస్తీర్ణం నకు గాను, ఇప్పటివరకు 11,24,351 హెక్టార్ల విస్తీర్ణంలో వివిధ పంటలు సాగుయిందని తెలుపుతూ, 3,79,262 హెక్టార్ల విస్తీర్ణంలో ఎటువంటి పంటలు సాగు చేపట్టక ఆ సాగు భూములు ప్రస్తుతం ఖాళీ గా నమోదైందని తెలిపారు. వాటి స్థానం లో ప్రత్యామ్నాయ ంగా 2,22,349 హెక్టార్ల అత్యధిక విస్తీర్ణంలో ఉలవలు మిగిలిన విస్తీర్ణంలో పెసర, అలసందలు, జొన్న, కొర్ర, మినుము ,సజ్జ పంటలను సిఫారసు చేసారని తెలిపారు. వీటిపై జిల్లా వ్యవసాయ అధికారులు 80 శాతం విత్తన రాయితీ ప్రతిపాదనలపై ఆంధ్రప్రదేశ్ విత్తనాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ శివప్రసాద్ టెండర్ల ప్రక్రియ చివరి అంకము లో ఉన్నదని రానున్న రెండు రోజులలో సరఫరా ఏజెన్సీ లను నియమించి విత్తన పంపిణీ చేస్తామని తెలియచేశారు.

జిల్లా వ్యవసాయ అధికారుల తో వ్యవసాయ పరిశోధనా సంచాలకులు డా. పాలడుగుల సత్యనారాయణ మాట్లాడుతూ... పంటలు బెట్ట పరిస్థితులు ఏర్పడినప్పుడు తీసుకోవలసిన చర్యలను వివరించారు. ఈ చర్చ లో పాల్గొన్న అధికారులు తమ ప్రాంతం లోని రైతులు ఎక్కువ మంది నవధాన్యాల సాగు పై ఆసక్తి చూపుతున్నారని వాటిని కూడా పంపిణీ చేయాలని కోరారు. కార్యక్రమ చివరలో ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి బుడితి రాజశేఖర్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తత తో ఉంటూ క్షేత్ర స్థాయిలో పంటలను పరిశీలిస్తూ రైతులకు ఎప్పటి కప్పుడు సూచనలను అందిస్తూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఈ సమీక్షలో వ్యవసాయ పరిశోధనా సంచాలకులు డా. పాలడుగు సత్యనారాయణ తో పాటు కమిషనర్ కార్యాలయ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

INK OF TRUTH

జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

జర్నలిస్ట్ ఫైల్ దిన పత్రికలో ప్రకటనల కోసం సంప్రదించండి

జన్మదిన శుభాకాంక్షలు, పొలిటికల్, స్వదేశాగమనం, లీగల్ ప్రకటనలు, క్లాసిఫైడ్స్ పదవీ విరమణ, ప్రారంభోత్సవం, శ్రద్ధాంజలి, సినిమా, వివాహ మహోత్సవం, షష్టిపూర్తి మహోత్సవం మరియు అన్ని శుభకార్యాలు

ప్రకటనల విభాగం

76 61 80 59 68

# గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు మరో అదనపు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో అదనపు బాధ్యత అప్పగించింది. ఇప్పటికే సామాజిక పింఛన్ల పంపిణీ బాధ్యతలు అప్పగించిన కూటమి ప్రభుత్వం తాజాగా మరో పని అప్పగించింది. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల పరిశుభ్రత ఫొటోలు అప్ లోడ్ చేయాలని గ్రామ, వార్డు సచివాలయాలకు విద్యాశాఖ ఆదేశించింది. ప్రతీ సోమ, గురువారాల్లో ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్, వార్డు ఎడ్యుకేషన్ కార్యదర్శి పాఠశాలలు సందర్శించాలని, మరుగుదొడ్ల ఫొటోలను తీసి అప్ లోడ్ చేయాలని వివరించింది. ఐఎంఎంఎస్ యాప్ లో లాగిన్ అయ్యేందుకు అవకాశం కల్పించింది. ఇంతకు ముందు ఈ బాధ్యతలను ఉపాధ్యాయులు నిర్వహించే వారు. ప్రస్తుతం వారికి బదులు గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఆ పని చేయాల్సి వస్తోంది.

# తిరుమలలో 27న గోకులాష్టమి, 28న ఉట్లోత్సవం



**తిరుమల (జర్నలిస్ట్ ఫైల్) :** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని ద్వాపరయుగ పురుషుడైన శ్రీకృష్ణునిగా స్మరించుకుంటూ ఆగస్టు 27న శ్రీకృష్ణ జన్మాష్టమిని టీటీడీ పరిధిలో వైభవంగా నిర్వహించనున్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో గోకులాష్టమి ఆస్థానం నిర్వహించనున్నారు. శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి ముఖ మండపంలో రాత్రి 8 నుంచి 10 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుంది. బంగారు సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామివారిని వేంచేపు చేసి నివేదనలు సమర్పిస్తారు. శ్రీ ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు, శ్రీకృష్ణస్వామివారికి ఏకాంత తిరుమంజనం నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధనం చేపడతారు. తిరుమలలో ఉట్లోత్సవాన్ని ఆగస్టు 28న వైభవంగా నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు ఈ ఉత్సవాన్ని తిలకించడానికి శ్రీ మలయప్పస్వామివారు బంగారు తిరుచ్చిపై, శ్రీకృష్ణస్వామివారు మరో తిరుచ్చిపై తిరుమాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు. ఆగస్టు 28న శ్రీవారి ఆలయంలో ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టీటీడీ రద్దు చేసింది. టీటీడీ శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో ఆగస్టు 27న గోకులాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ గోపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు.

# బీసీ వెల్ఫేర్ హాస్టళ్ల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత**

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ వెల్ఫేర్ హాస్టళ్ళు, గురుకులాల నిర్వహణలో అధికారులు, వార్డెన్లు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హెచ్చరించారు. రాష్ట్ర సచివాలయంలోని నాలుగో బ్లాక్ లో ఉన్న తన కార్యాలయంలో బీసీ సంక్షేమ శాఖాధికారులతో మంగళవారం ఆమె సమావేశమయ్యారు. హాస్టళ్లలో విద్యార్థులను కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బయటి ఆహారం హాస్టళ్లలోకి రానివ్వొద్దన్నారు. విద్యార్థులను కూడా బయటకు వెళ్లకుండా చూడాలన్నారు. హాస్టళ్ల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. సురక్షితమైన నీటినే తాగునీటిగా అందించాలన్నారు. ప్రభుత్వం సూచించిన మెనూ ప్రకారం...రుచికరమైన భోజనం, అల్పాహారం అందించాలన్నారు. పౌష్టికాహారం, పాలుపోయిన ఆహారాన్ని విద్యార్థులకు అందివ్వాలన్నారు. వార్డెన్లు రాత్రిళ్లు హాస్టళ్లలో బస చేయాలని మంత్రి తెలిపారు. జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు హాస్టళ్లను సందర్శిస్తూ...కింది స్థాయి సిబ్బంది పర్యవేక్షిస్తూ ఉండాలని మంత్రి స్పష్టంచేశారు. ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తూ.. ఇష్టారాజ్యంగా వ్యవహరించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సవిత హెచ్చరించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ మల్లికార్జున, బీసీ గురుకులం కార్యదర్శి కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

# ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో మహిళా పారిశ్రామిక వేత్తల పాత్ర కీలకం



(మొదటి పేజీ తరువాయి)

సభకు ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తల స్ఫూర్తి మద్దతునివ్వడమే కాకుండా, అనుగుణమైన వ్యవస్థను రూపొందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. వ్యాపారంలో మహిళలకు సాధికారత కల్పించడం, వారికి అవసరమైన వనరులు, శిక్షణ మరియు ఆర్థిక సహాయాన్ని పొందేలా చేయడం కోసం రాష్ట్రప్రభుత్వం అనేక కార్యక్రమాలు, పథకాలను రూపొందిస్తుందని చెప్పారు. అడ్డంకులను ఛేదించడానికి, పోటీ మార్కెట్లో విజయం సాధించడానికి అవసరమైన సాధనాలను మహిళలకు అందించడానికి తమ వంతు ప్రయత్నం ఎప్పుడూ ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. వ్యాపార వాతావరణంలో మేధో సంపత్తి యొక్క ప్రాముఖ్యత, ప్రపంచీకరణ నేపథ్యంలో వ్యాపార విజయానికి కీలకమైన సాధనంగా ఉద్భవించిందని చెప్పారు. మహిళల నేతృత్వంలోని ఆవిష్కరణలను రక్షించడానికి, విలువను సృష్టించడానికి దీర్ఘకాలిక వృద్ధిని సాధించడానికి మేధోసంపత్తిని అర్థం చేసుకొని ప్రోత్సాహాన్ని అందించడం కీలకమని తెలిపారు. మేము రాష్ట్ర ప్రభుత్వం తరపున వినడానికి, నేర్చుకోవడానికి సాధ్యమైన ప్రతి విధంగా మీకు సహాయం చేయడానికి ఇక్కడ తమ ప్రభుత్వం ఉందన్నారు. మీ విజయమే మా విజయమని, మీ ఎదుగుదల దేశం యొక్క అభివృద్ధికి గీటురాయి అని అన్నారు. ఈ సమ్మిట్ గొప్ప విజయాన్ని సాధించాలని, వ్యవస్థాపక ప్రయాణంలో కొత్త శిఖరాలను చేరుకోవడానికి మీలో ప్రతి ఒక్కరికి స్ఫూర్తిని, శక్తినివ్వాలని మంత్రి శ్రీనివాస్ ఆకాంక్షించారు. అనంతరం కె యల్ యూనివర్సిటీ ఇన్నోవేషన్ సెంటర్లో పలువురు రూపొందించిన నూతన ఆవిష్కరణలను మంత్రి పరిశీలించి కె యల్ యూనివర్సిటీ చేస్తున్న కృషిని అభినందించారు.

ఈ సదస్సుల ఎలిప్ అధ్యక్షురాలు కన్నెగంటి రమాదేవి, నారీ శక్తి అవార్డ్ గ్రహీత కనకాల రమాదేవి, కె యల్ యు కార్యదర్శి కోనేరు కాంచనలత, పారిశ్రామికవేత్త కె శేషుబాబు తదితరులు పాల్గొని సందేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు ఔత్సాహిక మహిళా పారిశ్రామిక వేత్తలు ,కెయల్ యు సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మల్లెలో కొమ్మ కత్తిరింపులు, యాజమాన్య పద్ధతులు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** మహిళల కురులకు అందాన్ని ఇవ్వటంతో పాటు, సువాసనలు వెదజల్లే మల్లపూలకు మార్కెట్లో మంచి గిరాకీ లభిస్తుంది. దీంతో చాలా మంది రైతులు తెలుగు రాష్ట్రాల్లో మల్లెతోటల సాగును చేపడుతున్నారు. వాణిజ్య సరళిలో చేపట్టే ఈ మల్లె తోటల సాగులో సరైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే మంచి దిగుడులు పొందేందుకు అవకాశం ఉంటుంది. మల్లెలో సాధారణంగా విడిమల్లె, దొంతమల్లె, గుండుమల్లె, బొడ్డుమల్లె అనే రకాలను రైతులు సాగు చేస్తున్నారు. మల్లెను కొమ్మ కత్తిరింపుల ద్వారా గానీ , అంటు మొక్కలు తొక్కటం ద్వారాగానీ ప్రవర్ధనం చేయవచ్చు. మల్లెలకు వచ్చే సువాసనలు ఏపువ్వులకు రావు. దాని అందం కూడా వేరు. చాలా మంది సినిమాల్లో పాటలు కూడా మల్లెపువ్వులు మీద ఎక్కువగా పెట్టుకుంటారు. అంత పేరు ఉంది. ఆపువ్వులకు. మల్లెలో ప్రధానంగా మూడు రకాలు ఉన్నాయి. అవి గుండు మల్లెలు. ఈరకం మల్లె మార్చి నుంచి సెప్టెంబర్ వరకు పూలను ఇస్తాయి. జాజిమల్లె ఈ రకం మార్చి నుంచి అక్టోబర్ వరకు పూలను ఇస్తాయి. కాగడమల్లె ఈరకం పూలు జూన్ నుంచి ఫిబ్రవరి వరకు పూలను ఇస్తాయి. సాధారణంగా మల్లి నాటిన మూడో సంవత్సరం నుండి వ్యాపార సరళిలో దిగుబడి ప్రారంభమై 12-15 సంవత్సరాల వరకు దిగుబడినిస్తోంది జనవరి నెల నుంచి మంచి యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడి తోపాటు పూల నాణ్యత బాగుంటుంది.

మల్లెలో కొత్తగా పుట్టిన రెమ్మలపై పూలు వస్తాయి. కాబట్టి పూలు పూసే కొమ్మలు, రెమ్మలు ఎక్కువ సంఖ్యలో పొందడానికి, అధిక పూల దిగుబడికి కత్తిరింపులు ఖచ్చితంగా ఉండాలి. కత్తిరింపులు చేసే ముందు మల్లెతోటలకు నవంబర్ నుంచి నీరు పెట్టకుండా చెట్లను నీటి ఎద్దడి గురిచేసి వాడపెట్టి ఆకులు రాలేలా చేయాలి. జనవరి నెల వరకు సహజంగానే చలికి ఆకులు రాలుతాయి. కొమ్మలన్నింటిని కలిపి తాడుతో కడితే ఆకులు తర్వగా రాలుతాయి. మల్లెతోటలోకి మేకలను వదిలిన కూడా అవి ఆకులను తింటాయి. కొన్ని అకులు రాలకుండా ఉంటాయి. అప్పుడు వాటిని మనుషులతో తీయించాలి. ఆకులు రాలిన తర్వాత ఐదు సంవత్సరాలలోపు వయసున్న తోటల్లో కొమ్మలు భూమి నుంచి రెండు అడుగులు, ఐదు సంవత్సరాల వయసున్న తోటల్లో మూడో అడుగులు ఉంచి మిగిలిన పైభాగాన్ని కత్తిరించాలి. ఎండుకొమ్మలను బలహీనంగా ఉన్న కొమ్మలను తొలగించాలి.

కొమ్మలు కత్తిరింపుల తర్వాత తేలకపాటి తడి ఇవ్వాలి. ఒకసారి పూలు కోసిన తర్వాత ఏడు పది రోజులకు నీరు పారించకుండా చెట్లు కొద్దిగా వాడేలా చేసి తర్వాత నీరు పారిస్తే పూల దిగుబడి ఎక్కువగా ఉంటుంది. నేల స్వభావాన్ని బట్టి ఐదు-ఆరు రోజులకు ఒకసారి పూలు కోసే సమయంలో నీరు పారించాలి. కత్తిరింపులు పూర్తి అయినా తరువాత మొదటి తవ్వకం చేసిన వారం రోజులు తర్వాత ఒక్కొక్క చెట్టుకు 10కిలోల పశువుల ఎరువు 500 గ్రాములు వేప పిండి లేదా ఆముదపు పిండి, 200 గ్రాములు అమ్మోనియం సల్ఫేట్, 200 గ్రాములు సింగిల్ సూపర్ ఫాస్పేట్, 75 గ్రాములు మ్యూరేట్ ఆఫ్ పోటాష్ ను చెట్టు చుట్టూ చిన్నగాడి తీసి అందులో వేసి మట్టితో కప్పించి నీరు పారించాలి.

పూలు పూయటం పూర్తయ్యలోపు నాలుగు సార్లు రసాయన ఎరువులను వాడుకోవాలి. దాని వల్లన పూల దిగుబడి నాణ్యత పెరుగుతాయి. పూర్తిన పెరిగిన మొగ్గల్ని ఉదయం 11 గంటలకు కోయాలి. లేకపోతే పూల నాణ్యత పూర్తిగా తగ్గిపోతుంది. దగ్గర మార్కెట్ కోసం గోన సంచులను కోసి చిన్న సంచులుగా కుట్టి, వీటిలో రెండు, ఐదు కిలోల వం-కు మొగ్గలని ప్యాకింగ్ చేయాలి. తర్వాత సంచుల్ని నీళ్ళల్లో ముంచి తీసి రవాణా చేయాలి. దూరప్రాంతాల కొరకు వెద్దరు బుట్టలను కార్డ్ బోర్డ్ పెట్టెలను వాడవచ్చు. తాజాదనం కోసం పూసిన మొగ్గలు ఎక్కువ కాలం నిలువ ఉండి తాజా సుహాసనలు రెండు మూడు రోజులు వెదజల్లుతుండాలంటే లీటర్ నీట్ గా 10 గ్రాముల సుక్రోస్ లేదా 50 గ్రాముల బోరిక్ యాసిడ్ లేదా ఒక గ్రా అల్యూమినియం సల్ఫేట్ కలిపిన ద్రావణం లో పది నిమిషాల నుంచి ఆరబెట్టి తర్వాత ప్యాకింగ్ చేయాలి.

# వైద్యుల రక్షణకు టాస్క్ ఫోర్స్



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** దేశవ్యాప్తంగా ఆసుపత్రుల్లో వైద్యుల రక్షణ ఏర్పాట్ల పరిశీలనకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ప్రస్తుత చట్టాలు వైద్యుల రక్షణకు సరిపోవని వ్యాఖ్యానించిన సుప్రీం ధర్మాసనం, మరిన్ని భద్రతా చర్యలు అవసరమని పేర్కొంది. ఆర్జీ కర్ ఆసుపత్రి ట్రెయినీ డాక్టర్ హత్యాచారం కేసును విచారించిన సీజేఐ జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం,మరో దారుణం జరిగేంత వరకూ దేశం వేచి ఉండలేదని వ్యాఖ్యానించింది.

హత్యాచారం ఘటనను నిరసిస్తూ శాంతియుత ఆందోళనలను అణచివేసే ప్రయత్నం సరికాదని పేర్కొంది. సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనంలో జస్టిస్ జేబీ పార్థీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా సభ్యులుగా ఉన్నారు. సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కు సర్జన్ వైస్ అడ్మిరల్ ఆర్ సరైన్ నేతృత్వం వహిస్తారని తెలిపిన సుప్రీం ధర్మాసనం, డాక్టర్ డి నాగేశ్వర్ రెడ్డి, డాక్టర్ ఎం. శ్రీనివాస్, డాక్టర్ ప్రతిమా మూర్తి, డాక్టర్ గోవర్ధన్ దత్ పూరి, డాక్టర్ సౌమిత్ర రావత్, ఢిల్లీ ఎయిమ్స్ ప్రొఫెసర్ అనితా సక్సేనా, ముంబయి మెడికల్ కాలేజీ డీన్ ప్రొఫెసర్ పల్లవి సప్రే, ఎయిమ్స్ న్యూరాలజీ డాక్టర్ పద్మ శ్రీవాస్తవ సభ్యులుగా ఉంటారని తెలిపింది. ఎక్స్ అఫీషియో మెంబర్లుగా కేంద్ర కేబినెట్ సెక్రెటరీ, కేంద్ర హోంశాఖ కార్యదర్శి, కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి, నేషనల్ మెడికల్ కమిషన్ చైర్ పర్సన్, నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినర్స్ ప్రెసిడెంట్ ఉంటారని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. మూడు నెలల్లో మధ్యంతర నివేదిక అందజేయాలని ఆదేశాలు జారీ చేసింది.

# శిశువులను విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు టాస్క్ ఫోర్స్ పోలీసులు



**ఎం.వి.పి.కాలనీ (జర్నలిస్ట్ ఫైల్) :** శిశువులను విక్రయిస్తున్న ముఠా గుట్టును విశాఖ టాస్క్ ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. కొందరు శిశువులను రక్షించి.. పలువురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చీ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే.. ఇటీవల ఓ ముఠా శిశువులను విక్రయిస్తున్నట్లు విశాఖ టాస్క్ఫోర్స్ పోలీసులకు సమాచారం వచ్చింది. దీంతో పోలీసులే కొనుగోలుదారులుగా వెళ్లారు. ఆ సమయంలో ఓ శిశువును పట్టుకొని 9 మంది విక్రయానికి రాగా వారందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారు ఇచ్చిన సమాచారంతో గాజువాకలో ఒక నిందితుడిపై దృష్టిపెట్టగా.. అతను నగరం విడిచివెళ్లిపోయేందుకు ప్రయత్నించాడు. అతన్ని అనకాపల్లి జిల్లా నక్కపల్లి వద్ద పట్టుకుని విచారించ్యా. అతను ఇచ్చిన సమాచారంతో విజయవాడలో ఒక మహిళ, ఢిల్లీకి చెందిన మరో వ్యక్తి చిన్న పిల్లలను కొనుగోలు చేసి గాజువాకలోని శ్రీనగర్ లో నివాసముంటున్న వ్యక్తి ద్వారా విక్రయాలు చేస్తున్నట్లు గుర్తించాం. రాష్ట్రవ్యాప్తంగా విస్తరించిన ఈ ముఠాల చేతుల్లో ఉన్న ఆరుగురు చిన్నారులను పోలీసులు రక్షించారు. ముఠాలో మొత్తం 17 మందిని అదుపులోకి తీసుకున్నా. వీరు పిల్లలు లేని వారి అవసరాలను గుర్తించి రూ. 5 లక్షల నుంచి రూ. 7 లక్షల వరకు విక్రయిస్తున్నట్లు దర్యాప్తులో గుర్తించాం. ఈ ముఠా కేవలం విశాఖకు మాత్రమే పరిమితం కాదు. ఇది అంతరాష్ట్ర ముఠాగా తేలింది. ఆర్థిక స్తోమత లేని తల్లిదండ్రులు, అవాంఛిత గర్భాలు, ఎక్కువ మంది ఆడపిల్లల సంతానం ఉన్నవారిని ఈ ముఠా గుర్తించి వారిని సంప్రదించి శిశువులను సేకరిస్తున్నారు. ముఠాలోని సభ్యుల్లో వైద్యరంగా నికి సంబంధించిన వారు ఉన్నా.. వైద్యులు ఉన్నట్లుగా మా దృష్టికి రాలేదు. ముఠాలోని సభ్యుల ఖాతాలను సైతం పరిశీలిస్తున్నా మన్నాం. ఈ వ్యవహారంలో వైద్యులకు నగదు బదిలీ జరిగినట్లుగా గుర్తిస్తే వారిపై కూడా చర్యలు తీసుకుంటాం.

ఇప్పటి వరకు ఈ ముఠా 15 మంది పిల్లలను విక్రయించి నట్లుగా దర్యాప్తులో తేలింది. ఆరుగురు శిశువులను రక్షించాం. మిగిలిన వారిని కూడా రక్షిస్తాం. ముఠాలోని మిగిలిన సభ్యులను కూడా త్వరలోనే పట్టుకుంటామన్నారు. విలేకరుల సమావేశంలో సంయుక్త కమిషనర్ ఫకీరప్ప పాల్గొన్నారు.

# దొంగతనాలు చేయడంలో గ్రాడ్యుయేషన్ ఫీజు రూ.2 లక్షలు




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** దొంగల బడి. అందులో సీటు దొరకడం చాలా కష్టం. అవును మధ్యప్రదేశ్‌లోని రాజ్‌గఢ్ జిల్లా కడియా, గుల్ జెడి, హులే?డి గ్రామాల్లో కొందరు గజదొంగలు నడుపుతోన్న దొంగతనాల శిక్షణ ఇచ్చే బడుల్లో సీటు దక్కించుకోవాలంటే చాలా కష్టం. ఈ బడుల్లో ఏడాది శిక్షణకు రూ. 2నుంచి 3 లక్షల ఫీజు చెల్లించాలి. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, జార?ండ్, బిహార్ రాష్ట్రాల నుంచి కొందరు చదువులేని వారి పిల్లలను ఈ దొంగ బడుల్లో చేర్పిస్తున్నారు. ఒక్క ఏడాది రూ. 3 లక్షలు ఖర్చు పెట్టుకుంటే ఆ తరవాత వారు ఏటా రూ. 3 నుంచి రూ. 5 లక్షలు సంపాదించిపెడతారు. ఈ దొంగ బడుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న వారిని కొందరు సంవత్సరానికి రూ. 3 నుంచి రూ. 5 లక్షలు చెల్లించి అద్దెకు తీసుకుంటున్నారు. ఇలా కొందరు గజదొంగల వద్ద పదుల సంఖ్యలో శిక్షణ పొందిన పిల్లదొంగలున్నారంటే వారి నేరాలు ఏ స్థాయికి వెళ్లాయో అర్థం చేసుకోవచ్చు.

పిల్లదొంగలు చేసిన దోపిడీలు చూస్తే పోలీసులకే మతి పోతోంది. ఇటీవల హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త కుమారుడి వివాహం జైపూర్‌లోని హయత్ హోటళ్లో చేశారు. ఆ పెళ్లిలో ఓ పిల్ల దొంగ కోటిన్నర విలువైన వజ్రాల నగ, లక్ష నగదు దోచుకోవడంతో వీరి పనితనం వెలుగులోకి వచ్చింది. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సీసీ పుటేజీ ఆధారంగా నేరుగా ఈ గ్రామానికి చేరుకుని దొంగను పట్టుకున్నారు. మరో యువ దొంగ సిసోడియా ఇటీవల గుర్గావ్‌లో ఓ వివాహ కార్యక్రమంలో ఏకంగా నగల బ్యాగ్ చోరీ చేశాడు. అందులో రూ. 2 కోట్ల విలువైన నగలున్నాయి. వెంటనే బాధితులు పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో డొంక కదిలింది. రెండు రాష్ట్రాల పోలీసులు సమన్వయం చేసుకుని దొంగను పట్టుకున్నారు.

కడియా, గుల్జెడి, హులే?డి దొంగల గ్రామాల్లో పోలీసులు అడుగు పెట్టాలన్నా హడల్. ఎవరైనా కొత్త వ్యక్తి గ్రామంలో అడుగుపెట్టగానే అంతా అలర్ట్ అయిపోతారు. ముఖ్యంగా ఎవరి చేతిలోనైనా ఫోన్ కనిపించిందంటే పోలీసులు వచ్చారని గుర్తిస్తారు. వెంటనే అన్ని తలుపులు మూసి వేస్తారు. ఎవరిని ప్రశ్నించినా సమాధానం మాత్రం చెప్పరని స్థానిక పోలీసులు తెలిపారు. ఆ మూడు గ్రామాల్లో అడుగు పెట్టాలంటే పోలీసులు కూడా గుంపులుగా వెళ్లాల్సిందేనని మధ్యప్రదేవ్ డీజీపీ తెలిపారు. కడియా, గుల్జెడి, హులే?డి ఈ మూడు గ్రామాల్లో 2 వేల జనాభా ఉన్నారు. వీరిపైన ఉన్న కేసులు పరిశీలిస్తే నోరు వెళ్లబెట్టాల్సిందే. మొత్తం వీరిపై 8 వేల కేసులు నమోదయ్యాయని పోలీసు అధికారులు తెలిపారు. ఈ గ్రామాల్లో దొంగతనాలు చేయడం అనేది తప్పుగా భావించడం లేదని పోలీసులు గుర్తించారు. దేశ వ్యాప్తంగా ఎక్కడ భారీ చోరీ జరిగినా ఈ గ్రామానికి లింకుంటుందని పోలీసులు చెబుతున్నారు. ఇంతకీ ఈ గ్రామాలు ఏ మారుమూలనో ఉన్నాయనుకుంటే పొరపాటే. మధ్యప్రదేశ్ రాజధానికి కేవలం 117 కి.మీ దూరంలోనే కడియా, గుల్జెడి, హులే?డి గ్రామాలున్నాయి.

# ఏపీలో చలన చిత్రాభివృద్ధికి ముందుకొచ్చిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్




**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** రాష్ట్రంలో తెలుగు చలనచిత్రాభివృద్ధికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు నిర్మాతల మండలి ముందుకొచ్చింది. తెలుగు సినీ పరిశ్రమ నుంచి ఒక బృందం త్వరలో అమరావతిని సందర్శించనుంది. చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావలసిన సహకారం, ప్రోత్సాహకాలు, అనుమతులు తదితర అంశాలపై ఆ బృందం చర్చించనుంది. ప్రకృతి రమణీయతకు, సుందరమైన ప్రదేశాలకు నెలవైన ఏపీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, రాష్ట్రానికి రావాలని పర్యాటక, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేశ్ ఇటీవల రాసిన లేఖపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సానుకూలంగా స్పందించింది. ఏపీలో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి సంసిద్ధతను వ్యక్తం చేస్తూ మంత్రికి సమాధానంగా తిరిగి లేఖ రాసింది. 'మీ ఆహ్వానం సంతోషాన్ని కలిగించింది. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎపెక్స్ కమిటీ త్వరలో అమరావతికి రానుంది. ఏపీలో పరిశ్రమ అభివృద్ధికి చర్చించి, ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళదాం. చిత్ర నిర్మాణాలకు ఏకగవాక్ష విధానంలో వివిధ అనుమతులు తదితర అంశాలపై చర్చిద్దాం' అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అందులో పేర్కొంది.

# రైలు ప్రమాదాల నివారణకు కీలక ప్రణాళిక



**(జర్నలిస్ట్ ఫైల్) :** రైలు ప్రమాదాల నివారణకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో కూడిన సీసీటీవీ కెమెరాలను బిగించనున్నట్లు రైల్వే బోర్డు చైర్‌పర్సన్, సీఈవో జయ వర్మ సిన్హా ప్రకటించారు. అన్ని రైళ్ళు, కీలకమైన అన్ని రైల్వే యార్డుల వద్ద ఈ ప్రణాళికను అమలు చేయనున్నారు. ప్రయాగ్‌రాజ్ రైల్వే జంక్షన్‌లో మీడియాతో మాట్లాడిన జయవర్మ సిన్హా, భద్రతా చర్యలను మెరుగుపరచడంలో ఏఐ సాంకేతికతతో కూడిన సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. అసాధారణ పరిస్థితులను గుర్తిస్తాయని వివరించారు. వచ్చే ఏడాది కుంభమేళా నేపథ్యంలో సంఘవిద్రోహులు ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా నిరంతరం నిఘా ఉంచుతాయన్నారు. కుంభమేళా ప్రారంభానికి ముందే అవసరమైన మౌలిక సదుపాయాలు, విస్తరణ ప్రాజెక్టులు పూర్తవుతాయన్నారు. 2019 కుంభమేళా సందర్భంగా సుమారు 530 ప్రత్యేక సర్వీసులు నడిపిన విషయాన్ని గుర్తు చేశారు. 2025లో జరిగే కుంభమేళా కోసం దాదాపు 900 ప్రత్యేక రైళ్ళు నడపనున్నట్లు ప్రకటించారు.

# ఆస్కీ డైరెక్టర్ జనరల్‌గా డా.నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ బాధ్యతల స్వీకరణ



**ఖైరతాబాద్, (జర్నలిస్ట్ ఫైల్) :** అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా(ఆస్కీ) డైరెక్టర్ జనరల్‌గా విశ్రాంత ఐఏఎస్ అధికారి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల మాజీ కమిషనర్ డాక్టర్ నిమ్మగడ్డ రమేశ్‌కుమార్ బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్ సోమాజిగూడలోని బెల్లవిస్టా క్యాంపస్‌లో బాధ్యతలు చేపట్టారు. 1982వ బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన రమేష్‌కుమార్ ఏపీ కేడర్‌కు చెందినవారు. రాష్ట్ర విభజన సమయంలో ఆయన ఏపీ, తెలంగాణ గవర్నర్‌కు ముఖ్యకార్యదర్శిగా, తర్వాత ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తితిదే జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, వాణిజ్య పన్నుల శాఖ కమిషనర్‌గా, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, హౌసింగ్ శాఖల ప్రధాన కార్యదర్శిగా, ఆర్థిక శాఖ కార్యదర్శిగానూ బాధ్యతలు నిర్వర్తించారు. అనంతరం కొత్తగా ఏర్పడిన ఏపీ ఎన్నికల కమిషనర్‌గా కూడా కొనసాగారు. ఆస్కీ కోర్ట్ ఆఫ్ గవర్నర్స్ సభ్యుడిగా కొనసాగిన రమేశ్‌కుమార్ తాజాగా అదే సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు తీసుకున్నారు.

# జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ మరోసారి వాయిదా



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్) :** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అక్రమాస్తుల కేసుల విచారణ మరోసారి వాయిదా పడింది. జగన్ అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలన్న పిల్‌పై తెలంగాణ హైకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. జగన్ కేసులప త్వరితగతిన విచారణ జరపాలని హరిరామ జోగయ్య పిల్ దాఖలు చేశారు. ఇప్పటికే జగన్‌తో పాటు సీబీఐకి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ప్రజాప్రతినిధుల కేసులను త్వరితగతిన జరపాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నాయని పిటిషనర్ వాదించారు. ఈ క్రమంలో పిటిషన్లపై విచారణను సెప్టెంబర్ 17కు తెలంగాణ హైకోర్టు వాయిదా వేసింది. మరోవైపు ఏపీ మాజీ సీఎం జగన్ అక్రమాస్తుల కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. కేసు విచారణ నుంచి జస్టిస్ సంజయ్ కుమార్ తప్పుకొంటున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే.. జగన్ అక్రమాస్తుల కేసులకు సంబంధించి నమోదైన సీబీఐ కేసుల్లో తీర్పు వెలువడిన తర్వాతే ఈడీ కేసుల్లో తీర్పులు ఇవ్వాలని గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా లేదా సమాంతరంగా విచారించినా ఆ పద్ధతినే అనుసరించాలని అప్పట్లో స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పును గతేడాది మే నెలలో ఈడీ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఆగస్టు 14న ఈడీ పిటిషన్లపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ చేపట్టింది.

అయితే.. కేసు ప్రారంభమైన వెంటనే తాను విచారణ నుంచి తప్పుకొంటున్నానని జస్టిస్ సంజయ్ కుమార్ స్పష్టం చేశారు. వాదనలు వినిపించేందుకు ఇరుపక్షాల న్యాయవాదులు సిద్ధమవగా జస్టిస్ సంజీవ్ కుమార్ లేని ధర్మాసనం ముందు పిటిషన్‌ను లిస్ట్ చేయనున్నట్టు జస్టిస్ సంజీవ్ ఖన్నా వెల్లడించారు. సెప్టెంబరు 2 నుంచి మొదలయ్యే వారంలో సీజేఐ ఆదేశాల మేరకు మరో ధర్మాసనం ముందు లిస్ట్ చేయాలని ఆయన ఆదేశించారు.

# గాయాలు చేసి అఘాయిత్యం

● కోల్‌కతా వైద్యురాలి శరీరంపై 14 చోట్ల గాయాలు ● ప్రధాన నిందితుడికి నేడు లైడిటెక్టర్ పరీక్షకు హైకోర్టు అనుమతి

**కోల్‌కతా :** వైద్యురాలి శరీరంపై 14 చోట్ల గాయాలున్నాయని శవ పరీక్షలో గుర్తించినట్టు జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. బలవంతంగా లైంగిక చర్య జరిగిన ఆనవాళ్లు ఉన్నాయని, దీని కారణంగా ఆమె వ్యక్తిగత అవయవాల వద్ద లోతైన గాయం జరిగినట్టు ఆ నివేదికలో ఉంది. ఊపిరితిత్తుల్లో ఎక్కువ మొత్తం రక్తస్రావం జరిగినట్టు పోస్ట్‌మార్టమ్‌లో గుర్తించారు. సంఘటన సమయంలో నిందితునితో విపరీతంగా ఆమె పోరాడి ఉంటుందని నివేదికలో పేర్కొన్నారు. నిందితుడు సంజయ్ రాయ్‌కి వైద్య పరీక్షలు నిర్వహించినప్పుడు అతడి శరీరంపై గోళ్లతో రక్కిన గుర్తులు కన్పించాయని, బాధితురాలి మృతదేహాన్ని పరిశీలించగా, ఆమె గోళ్ల లోని చర్మం, రక్త నమూనాలు నిందితుడి నమూనాలతో సరిపోలినట్టు తెలుస్తోందని అధికార వర్గాలు వెల్లడించినట్టు మీడియా కథనాలు పేర్కొన్నాయి. గొంతు నులిమి ఊపిరాడకుండా చేయడం వల్లనే ఆమె మృతి చెందినట్టు పోస్ట్‌మార్టమ్ నివేదికలో పేర్కొన్నారు. బాధితురాలు గాఢ నిద్రలో ఉన్న సమయంలో నిందితుడు ఈ దాడికి పాల్పడి ఉంటాడని నివేదికలో వెల్లడించినట్టు తెలుస్తోంది.

### అక్రమాలపై నిలదీసినందుకే హత్యాచారం?

స్థానిక ఆర్‌జి కార్ ఆసుపత్రి అక్రమ మందుల వ్యాపారం, బదిలీల లంచాల చివరికి అవయవాల అమ్మకాల కేంద్రంగా ఉన్నట్లు వెల్లడైంది. లేడీడాక్టర్ హత్యాచారానికి ఇక్కడి అక్రమాలకు లింక్ ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. ఈ డాక్టరు తరచూ ఈ అక్రమాలపై తరచూ వివిధ వేదికల ద్వారా ప్రశ్నించారు. దీనితోనే కొన్ని శక్తులు ఆమెపై కక్షతో ఈ విధంగా డ్యూటీలో ఉన్నప్పుడు చిత్రవధకు గురి చేసినట్లు ప్రాథమికంగా తెలుస్తోందని వెల్లడించారు. ఇక్కడ కోట్లాది రూపాయల విలువ చేసే అక్రమ లావాదేవీలు సాగినట్లు గుర్తించారు. భారీ స్థాయి కుంభకోణంలో పశ్చిమ బెంగాల్‌కు చెందిన రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారుల హస్తం కూడా ఉందని కనుగొన్నారు.

### వైద్యురాలి మృతదేహాన్ని మొదట చూసిన సాక్షి వివరణ

వైద్యురాలి మృతదేహాన్ని మొదటిసారి చూసిన ఓ సాక్షి మీడియాతో మాట్లాడారు. " సెమినార్ హాల్‌లోని పోడియం వద్ద ఆమె విగతజీవిగా కన్పించింది. ఒంటిపై కుర్తా చిందరవందరగా చిరిగిపోయింది. ట్రౌజర్స్ కన్పించలేదు. మెడ నుంచి మోకాలివరకు నీలం రంగు బెడ్‌షీట్ కప్పి ఉంది. ఆమె ల్యాప్‌టాప్, నోట్‌బుక్, సెల్‌ఫోన్, వాటర్‌బాటిల్ పక్కనే ఉన్నాయి" అని ఆ సాక్షి ఓ జాతీయ మీడియాకు వివరించారు. సెమినార్ హాలులో విశ్రాంతి తీసుకునేందుకు వచ్చిన ఆమె ఒంటరిగా ఉందని గ్రహించిన నిందితుడు ఈ దారుణానికి పాల్పడ్డాడనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### ట్రయినీ వైద్యురాలి డైరీలో చిరిగిన పేజీ

హత్యాచార సంఘటనకు గురైన 31 ఏళ్ల ట్రయినీ డాక్టర్ తండ్రి మరికొన్ని వివరాలు వెలుగు లోకి తెచ్చారు. తమ కుమార్తె డైరీలో ఓ పేజీ చిరిగి ఉందని చెప్పారు. "ఆమె బ్యాగులో ఎప్పుడూ పర్సనల్ డైరీ ఉంటుంది. దాన్ని మేం ఎప్పుడూ చదవం. ఆస్పత్రి నుంచి వచ్చాక రోజూ మాతో అన్ని విషయాలు మాట్లాడుతుంది. అయితే సంఘటన తరువాత తన డైరీని చూస్తే అందులో ఓ పేజీ కొంత చిరిగి ఉంది. దానికి సంబంధించిన ఫోటో నావద్ద ఉంది"అని హతురాలి తండ్రి ఓ మీడియాకు వెల్లడించారు. ఆ పేజీలో ఏమున్నదో చెప్పడానికి ఆయన అంగీకరించలేదు. ఈ విషయాలను బయటకు వెల్లడించవద్దని సంయమనం పాటించాలని సిబిఐ సూచించినట్లు ఆయన వివరించారు.

# కాంగ్రెస్ పెద్దలతో కెసిఆర్ మ్యాచ్ ఫిక్సింగ్

• మంచి ముహూర్తం చూసుకుని బిఆర్‌ఎస్ విలీనం
• కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు



**జర్నలిస్ట్ ఫైల్**/కరీంనగర్ బ్యూరో: బిఆర్‌ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్ ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలతో మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకున్నారని కేంద్రహోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్‌లోని తన నివాసం వద్ద బండి సంజయ్‌కుమార్ తన నివాసంలో జరిగిన రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొని హిందూ బంధువులందరికి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రపంచ ఫోటోగ్రఫి దినోత్సవాన్ని పురస్కరించుకుని ఫోటో, వీడియో జర్నలిస్టులకు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు వారితో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలకు చెల్లించాల్సిన కప్పంకట్టేసిండు. అందుకే కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ సహా కెసిఆర్ కుటుంబంపై ఉన్న అవినీతి కేసులన్నింటినీ అటకెక్కించారు' అని వ్యాఖ్యానించారు. కెసిఆర్ కుటుంబాన్ని జైలులో వేస్తానన్న వాళ్లు ఇప్పుడు సైలెంట్ అయ్యారని ఎద్దేవా చేశారు. విలీనంపై కాంగ్రెస్‌తో కెసిఆర్ మాటముచ్చట కూడా పూర్తి చేసినట్లు సమాచారముందని, ఇక మంచి ముహూర్తం చూసుకుని విలీనం కావడమే తరువాయి అని వ్యాఖ్యానించారు. రుణమాఫి విషయంలో కాంగ్రెస్ చేస్తున్న ప్రచారానికి వాస్తవానికి పొంతనే లేదన్నారు. సోనియాగాంధీ పుట్టిన రోజు రైతులందరికీ రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కొందరికే మాఫీ చేశారని అన్నారు. 40 వేల కోట్ల రూపాయలు మాఫీ చేస్తామని చెప్పి రూ.17 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి సోనియాగాంధీనే మోసం చేసిన ఘనులని అన్నారు. రైతు భరోసా, విద్యా భరోసా, మహాలక్ష్మి వంటి ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు. ఇవన్నీ అడుగుతుంటే బిజెపిలో బిఆర్‌ఎస్ విలీనమంటూ డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. విలీనం అంశం గంగలో కలవనీయండన్నారు. వాటితో ప్రజలకు ఒరిగిదేముందని అన్నారు. ఆ మాటకొస్తే కెసిఆర్ ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దలకు కప్పం కట్టేసినట్లు సమాచారం ఉందన్నారు.

## ఆర్మీ మాజీ చీఫ్ పద్మనాభన్ కన్నుమూత

**చెన్నై :** భారత సైనిక మాజీ ప్రధానాధికారి జనరల్ సుందరరాజన్ పద్మనాభన్ కన్నుమూశారు. ఆయన 2000 సంవత్సరం నుంచి 2003 వరకూ ఆర్మీ చీఫ్‌గా ఉన్నారు. 84 సంవత్సరాల పద్మనాభన్ సైనిక వృత్తిలో సుదీర్ఘంగా 43 ఏండ్లు ఉన్నారు. పలు దళాలకు అధినేతగా, శిక్షకుడిగా కూడా వ్యవహరించారు. మిలిటరీ ఇంటలిజెన్స్ డైరెక్టర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. నార్తర్న్ కమాండ్ అధిపతిగా కూడా పనిచేసిన అనుభవం ఉంది.సైనిక నిఘా విభాగానికి సారథిగా ఉన్నప్పుడు ఆయన కనబర్చిన నాయకత్వ పటిమ సైన్యానికి అనేక విధాలుగా ఇప్పటికీ వినూత్న ప్రక్రియలకు తోడ్పడుతోంది. ఆయనకు విశిష్ట సేవా పతకం అందింది. అంతా ఆయనను అభిమానంతో పద్దీ అని పిలుస్తారు. 2002 డిసెంబర్ 31న రిటైర్ అయ్యారు. వృద్ధాప్య అనారోగ్య సమస్యలతో ఆయన చనిపోయ్యారు. ఈ విశిష్ట సైనిక అధిపతికి భార్య , కుమారుడు ఉన్నారు.

## కాళేశ్వరంపై 21 నుంచి జస్టిస్ ఘోష్ విచారణ

**జర్నలిస్ట్ ఫైల్**/హైదరాబాద్ : కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవకతవకలకు సంబంధించిన అంశాలపై విచారణ చేస్తున్న జస్టిస్ పిసి ఘోష్ కమిషన్, బుధవారం నుంచి బహిరంగ విచారణ చేపట్టనుంది. ఇప్పటి వరకు అఫిడవిట్లు దాఖలు చేసిన అధికారులను హైదరాబాద్ బిఆర్‌కె భవన్‌లో విచారణ చేయనున్నారు. అఫిడవిట్లలోని అంశాల ఆధారంగా జస్టిస్ పిసి ఘోష్ వారిని ప్రశ్నించనున్నారు. కమిషన్ తరఫున మొదట న్యాయవాదిని నియమించుకోవాలని అనుకున్నప్పటికీ, వివిధ కారణాలతో సాధ్యం కాకపోవడంతో నేరుగా జస్టిస్ పిసి ఘోష్ వారిని ప్రశ్నించనున్నారు. కాళేశ్వరం ఆనకట్టల అంశాలపై రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఇప్పటికే విచారణ చేసిన నేపథ్యంలో అందుకు సంబంధించిన మధ్యంతర నివేదిక ఇవ్వాలని కమిషన్ ఆదేశించింది. మరోవైపు సోమవారం విజిలెన్స్ డిజి సివి ఆనంద్ జస్టిస్ పిసి ఘోష్ ముందు హాజరయ్యారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టల అంశాలకు సంబంధించి విజిలెన్స్ విచారణ గురించి ఆయన వివరించారు. మధ్యంతర నివేదిక సిద్ధంగా ఉందని సివి ఆనంద్ కమిషన్‌కు తెలిపారు. మరి కొన్ని అంశాల గురించి కూడా సివి ఆనంద్‌ను ఆరా తీసిన జస్టిస్ పీసీ ఘోష్, అదనపు సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రాజెక్టు విచారణపై తుది నివేదిక కూడా త్వరగా ఇవ్వాలని కమిషన్ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై విచారణ నిమిత్తం నీటి పారుదల శాఖ నుంచి తీసుకున్న దస్త్రాలు, వివరాలు కూడా కమిషన్ అడిగినట్లు తెలిసింది. వాటిని స్వాధీనం చేయాలని జస్టిస్ పిసి ఘోష్ కమిషన్, నీటి పారుదల శాఖకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై ఇప్పటి వరకు 57 మంది అధికారులు పిసి ఘోష్ కమిషన్‌కు అఫిడవిట్లు దాఖలు చేశారు. మాజీ సిఎస్ సోమేశ్ కుమార్ ఇంకా అఫిడవిట్ దాఖలు చేయలేదని సమాచారం. కమిషన్ నుంచి మరోమారు ఆయనకు నోటీసులు పంపనున్నట్లు తెలిసింది.

## రాజీవ్ విగ్రహాన్ని తొలగిస్తాం : కెటిఆర్

● అధికారంలోకి వచ్చాక.. ఆ స్థానంలో తెలుగుతల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని వెల్లడి

**జర్నలిస్ట్ ఫైల్**/హైదరాబాద్ : సచివాలయం ముందు తెలంగాణ తల్లి విగ్రహం ప్రతిపాదించిన చోట రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తప్పుబట్టారు. బిఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ స్థానంలో తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రతిష్ఠిస్తామని వెల్లడించారు. తెలంగాణ పౌరుషం, వైభవాన్ని చాటేలా అద్భుతంగా నిర్మించిన సచివాలయం సమీపంలో అతి పెద్ద అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని, పాలకులకు అమరవీరుల త్యాగాలను, స్ఫూర్తిని జ్వలింపజేస్తూ అమరజ్యోతి స్మారకాన్ని నిర్మించినట్లు వివరించారు. తెలంగాణ అస్తిత్వం, ఆత్మ గౌరవానికి ప్రతీకైన తెలంగాణ తల్లిని ఆ మధ్యలో ప్రతిష్టించాలన్న ఉద్దేశంతో ఒక ఐలాండ్‌ను అభివృద్ధి చేసినట్లు వెల్లడించారు. తెలంగాణ తల్లికి కేటాయించిన స్థలంలో కాంగ్రెస్ పార్టీ రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెడుతోందని మండిపడ్డారు. వందలాది మంది తెలంగాణ ప్రజల ప్రాణాలు తీసిన కాంగ్రెస్ పార్టీ, మరోసారి తెలంగాణ ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా తెలంగాణ తల్లి విగ్రహాన్ని పక్కకు పెట్టి, రాజీవ్ గాంధీ విగ్రహాన్ని పెడుతోందని మండిపడ్డారు. సిఎం రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనరని, అతి పెద్ద అంబేద్కర్‌కు కనీసం పూలదండ వేయరని, అమరజ్యోతిలోకి ఇప్పటి వరకు సందర్శకులను అనుమతించ లేదని ఆక్షేపించారు. తెలంగాణ బిడ్డ అంజయ్యను అవమానించిన రాజీవ్ గాంధీ విగ్రహం పెడుతున్నారని, ఆయనకు తెలంగాణతో ఏం సంబంధమని ప్రశ్నించారు.

### కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదు: మల్లు రవి

అధికారం పోయినా కేటీఆర్‌లో అహంకారం తగ్గలేని, రాజీవ్ గాంధీ విగ్రహం ఏర్పాటు విషయంలో బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడిన తీరు తీవ్ర అభ్యంతరకరమని, కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి అన్నారు. రాజీవ్ గాంధీ, గాంధీ కుటుంబాలు ఈ దేశానికి చేసిన సేవలు ఈ దేశ ప్రజలు మరిచిపోరని, దేశం కోసం ప్రాణాలర్పించిన వ్యక్తి రాజీవ్ గాంధీ, ఆయన గురించి మాట్లాడే హక్కుకేటీఆర్ కు లేదని స్పష్టం చేశారు.

### రాజీవ్ విగ్రహం జోలికి వస్తే ఊరుకోం : ఆది శ్రీనివాస్

రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కెటిఆర్ చేసిన వ్యాఖ్యలకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తీవ్రంగా స్పందించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజీవ్ గాంధీ మహానేత అని, అలాంటి మహానేతపై కెటిఆర్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాజీవ్ గాంధీ జోలికి ఎవరు వచ్చినా ఊరుకునేది లేదన్నారు.

## రుణమాఫీపై చర్చకు సిద్ధం

### హరీశ్‌కు కోదండరెడ్డి జవాబు

**జర్నలిస్ట్ ఫైల్**/ హైదరాబాద్ : రైతు రుణమాఫీపై చర్చకు సిద్ధమని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి అన్నారు. చర్చకు ఎక్కడి రమ్మంటారో చెప్పాలని ఆయన మాజీ మంత్రి హరీశ్ రావుకు అడిగారు. పదేండ్ల బిఆర్‌ఎస్ హాయంలో రైతులకు ఏమి చేశారని ఆయన ప్రశ్నించారు. 8 నెలల్లో రేవంత్ ప్రభుత్వం రైతులకు చేసింది ఏంటో డేటాతో సహా వస్తామని సవాల్ చేశారు. 2018–24 వరకు వ్యవసాయేతర భూములకు రైతుబంధు రూ.25,676 కోట్లు ఇచ్చారని, అందులో బిఆర్‌ఎస్ పార్టీ నాయకులకు ఎక్కువ మొత్తంలో డబ్బులు అందాయని ఆరోపించారు. గాంధీభవన్‌లో కోదండరెడ్డి మీడియాతో మాట్లాడుతూ 'ఔటర్ రింగ్ రోడ్డులో భూమి కోల్పోతే నష్టపరిహారం ఇచ్చారని, మొన్నటి వరకు రైతు బంధు కూడా వచ్చిందని అన్నారు. మీ ప్రభుత్వం మాదిరి నాలుగు గోడల మధ్య కూర్చొని నిర్ణయాలు తీసుకోమని, రైతులకు రూ.2 లక్షల కంటే ఎక్కువ రుణం ఉంటే, ఆ పైన ఉన్న మొత్తం చెల్లిస్తే రూ 2 లక్షలను ప్రభుత్వం మాఫీ చేస్తుందని తెలిపారు. రైతాంగాన్ని అనవసరంగా బిఆర్‌ఎస్ నేతలు కన్ఫ్యూజన్ చేయొద్దని హితువుపలికారు.

ట్రేడ్

# డిపాజిట్లను పెంచండి




• సైబర్ సెక్యూరిటీని బలోపేతం చేయండి
• బ్యాంకుల ఆస్తుల నాణ్యత మెరుగుపడింది.. ఎన్‌పిఎ తగ్గింది
• బ్యాంక్ అధిపతులతో సమావేశంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల

**న్యూఢిల్లీ :** బ్యాంకుల్లో ఆస్తుల నాణ్యత మెరుగుపడిందని, అయితే డిపాజిట్లను పెంచాల్సిన అవసరం ఉందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రభుత్వ రంగ బ్యాంకుల సీనియర్ అధికారులకు సూచించారు. కేంద్ర మంత్రి సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బ్యాంకుల్లో డిపాజిట్ల పెంపు, డిజిటల్ చెల్లింపులు, సైబర్ సెక్యూరిటీ, క్రెడిట్ ఉత్పత్తులు, పథకాలు వంటి పలు అంశాలపై ఆర్థిక మంత్రి బ్యాంకులతో చర్చించారు. కస్టమర్ సేవపై దృష్టి సారించాలని, అలాగే గ్రామీణ, సెమీ అర్బన్ ప్రాంతాల్లోని ఖాతాదారులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె అన్ని ప్రభుత్వ బ్యాంకులను ఆదేశించారు. మోసం, సైబర్ భద్రతకు సంబంధించి బ్యాంకులు, ప్రభుత్వం, నియంత్రణ, భద్రతా సంస్థల మధ్య సహకారాన్ని పెంచాలని నిర్మలా సీతారామన్ అన్నారు. బడ్జెట్ ప్రకటనల అమలుకు వేగంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, పిఎం విశ్వకర్మ యోజనపై బ్యాంకులు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సమావేశంలో సెక్రటరీలు వివేక్ జోషి, ఎం నాగరాజు, అన్ని బ్యాంకుల అధిపతులు, ఆర్థిక సేవల విభాగం అధికారులు పాల్గొన్నారు.

### ఎన్‌పిఎ 0.76 శాతానికి తగ్గింది..

2024 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వరంగ బ్యాంకుల పనితీరుపై నిర్మలా సీతారామన్ సంతృప్తి వ్యక్తం చేశారు. బ్యాంకుల ఆస్తుల నాణ్యత మెరుగుపడిందని, అంతేకాకుండా నికర ఎన్‌పిఎ (నిరర్థక ఆస్తులు) కూడా 0.76 శాతానికి తగ్గాయని అన్నారు. బ్యాంకుల నికర లాభం రూ.1.45 లక్షల కోట్లుగా ఉంది. అలాగే ఆయన రూ.27,830 కోట్ల డివిడెండ్‌ను పంపిణీ చేశారు. మరోవైపు బ్యాంకులు కూడా మార్కెట్ నుండి విజయవంతంగా మూలధనాన్ని సేకరించాయి. బ్యాంకుల రుణ వృద్ధి కూడా అద్భుతంగా ఉంది, కానీ ఇప్పుడు వారు డిపాజిట్లను పెంచడానికి వేగంగా పని చేయాల్సి ఉందని మంత్రి సూచించారు.

### ఆర్‌బిఐ మార్గదర్శకాలను పాటించాలి

ఖాతాదారులపై బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆర్థిక మంత్రి కోరారు. అలాగే బ్యాంకింగ్ రంగంలో చోటు చేసుకుంటున్న మార్పులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. సైబర్ బెదిరింపులను దృష్టిలో ఉంచుకుని అన్ని బ్యాంకులు ఎప్పటికప్పుడు తమ ఐటి సిస్టమ్స్‌లో మార్పులు చేస్తూనే ఉండాలి. ఇంకా అన్ని బ్యాంకులు ఎంఎస్‌ఎంఇలకు ఆర్థిక సహాయాన్ని పెంచడానికి కృషి చేయాలి. ఆర్‌బిఐ (భారతీయ రిజర్వ్ బ్యాంక్) మార్గదర్శకాలను అనుసరించి పని చేయాలని ఆర్థిక మంత్రి అన్ని బ్యాంకులను ఆదేశించారు. అలాగే సకాలంలో రుణాన్ని మూసివేసే కస్టమర్‌లకు అన్ని పత్రాలు అందుబాటులో ఉంచాల్సిన అవసరం ఉందని అన్నారు.

## కల్తీ టీలపై 'టాటా టీ జెమినీ' అవగాహన కార్యక్రమం

**న్యూఢిల్లీ :** టాటా టీ జెమినీ టీ నాణ్యత ఆవశ్యకత గురించి తెలపటంతో పాటుగా ప్యాకెట్ల రూపంలో కాకుండా కల్తీ లేదా రంగుతో విక్రయించే టీ వల్ల కలిగే నష్టాల గురించి వినియోగదారులకు అవగాహన కల్పించేందుకు ఒక కార్యక్రమాన్ని ప్రారంభించనుంది. దేశవ్యాప్తంగా అనేక మార్కెట్లలో కల్తీ లేదా రసాయనిక రంగు టీలు సర్వసాధారణం అయ్యాయి. టీలో అనుమతించని అదనపు రంగు పదార్థాలు ఉంటాయి, వీటినే కల్తీ టీ అని పిలుస్తారు. టీ ఆకులకు బిస్మార్క్ బ్రౌన్, పొటాషియం బ్లూ, పసుపు, నీలిమందు, ప్లంబాగో మొదలైన రంగులు కలుపుతున్నారు. కల్తీ, ఒరిజినల్ టీల మధ్య తేడాను ఎలా గుర్తించాలనే దాని గురించి టాటా టీ జెమినీ తెలంగాణ వినియోగదారులకు అవగాహన కల్పిస్తోంది. ఇంటింటికీ అవగాహన ప్రచారంతో ఈ ప్రాంతంలోని 30,000 గృహాలకు చేరుకుందని టాటా కన్స్యూమర్ ప్రొడకట్స్ ప్రెసిడెంట్ ప్యాకేజ్డ్ బెవరేజెస్ (ఇండియా, సౌత్ ఆసియా) పునీత్ దాస్ వెల్లడించారు.



## వయనాడ్ బాధితులకు రూ.25 లక్షల విరాళం

### కేరళ సిఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేసిన బొండాడ ఇంజినీరింగ్ సిఎండి రాఘవేంద్రరావు

**జర్నలిస్ట్ ఫైల్** / హైదరాబాద్ : బొండాడ గ్రూప్‌కు చెందిన బొండాడ ఇంజినీరింగ్ లిమిటెడ్ (బిఇఎల్) కేరళలో వయనాడ్ విపత్తు బారినపడ్డ బాధితులకు సిఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.25 లక్షలు విరాళం అందజేసింది. బొండాడ ఇంజినీరింగ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ రాఘవేంద్ర రావు బొండాడ రూ.25 లక్షల చెక్కును కేరళ సిఎం పినరయి విజయన్‌కు అందజేశారు. వయనాడ్ బాధితులకు పునర్‌నిర్మాణ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని కూడా కంపెనీ తెలిపింది. బిఇఎల్ సామాజిక సేవా కార్యక్రమాలకు కట్టుబడి ఉండడమే కాకుండా సిఎస్ఆర్ కార్యక్రమాల్లో తరచూ పాల్గొంటుంది.

## రిలయన్స్ పవర్‌ను కొనేందుకు అదానీ గ్రూప్ చర్చలు

**న్యూఢిల్లీ :** అదానీ గ్రూప్ రిలయన్స్ పవర్ ప్లాంట్‌ను కొనుగోలు చేయడానికి సిద్ధమవుతోంది. ఈ డీల్ కోసం అదానీ గ్రూప్ రూ.2,400 నుంచి 3000 కోట్లు ఖర్చు చేయనున్నట్టు తెలుస్తోంది. అదానీ పవర్ ప్రస్తుతం ఈ ప్లాంట్‌ను కొనుగోలు చేసేందుకు సిఎఫ్‌ఎం అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీతో చర్చలు జరుపుతోంది. నివేదిక ప్రకారం, అదానీ పవర్ నాగ్‌పూర్‌లో ఉన్న 600 మెగావాట్ల బుటిబోరి థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను కొనుగోలు చేయాలని యోచిస్తోంది. దీని నియంత్రణ గతంలో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ పవర్‌తో ఉండేది. ఈ ప్లాంట్ కోసం ఒక్కో మెగావాట్‌కు రూ.4 నుంచి 5 కోట్లు చెల్లించేందుకు అదానీ గ్రూప్ సిద్ధంగా ఉంది. ఈ ప్రాజెక్టులో రెండు పవర్ ప్లాంట్ యూనిట్లు ఉండగా, వీటి విలువ గతంలో రూ.6000 కోట్లు ఉంది. అయితే ఉత్పత్తి ఆగిపోవడంతో వాల్యుయేషన్ సగానికి పడిపోయింది. దీంతో ఈ ప్లాంట్‌పై అదానీ గ్రూప్ దృష్టిపెట్టింది. బుటిబోరి థర్మల్ పవర్ ప్రాజెక్ట్ రిలయన్స్ పవర్ అనుబంధ సంస్థ అయిన విదర్భ ఇండస్ట్రీస్ పవర్ ద్వారా నిర్వహిస్తున్నారు. రిలయన్స్ పవర్ ఆర్థిక సంక్షోభంలో చిక్కుకోవడంతో ఈ ప్రాజెక్ట్ ఆగిపోయింది. అంతకుముందు సజ్జన్ జిందాల్ కంపెనీ అయిన జెఎస్‌డబ్ల్యు ఎనర్జీ కూడా ఈ సంస్థను కొనుగోలు చేయాలని ప్రయత్నించింది. కానీ అధిక వాల్యుయేషన్, కార్యాచరణ సమస్యల కారణంగా వారు వెనక్కి తగ్గారు. బుటిబోరి ప్రాజెక్ట్ ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. రుణగ్రస్తులు కంపెనీపై దివాలా పిటిషన్ వేశారు. కానీ ప్రస్తుతం దివాలా ప్రక్రియ ప్రారంభం కాలేదు. అదానీ గ్రూప్ దీనిని కొనుగోలు చేసి, నాగ్‌పూర్ సమీపంలో ఉన్న తిరోడా పవర్ ప్లాంట్‌కు అనుసంధానించాలని భావిస్తోంది.

## బిబిజి కొత్త ప్రాజెక్ట్ 'విలాసం ఎస్టేట్స్'

**జర్నలిస్ట్ ఫైల్**/ హైదరాబాద్: ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ బిల్డింగ్ బ్లాక్స్ గ్రూప్ తన తాజా ప్రాజెక్ట్ 'విలాసం ఎస్టేట్స్'ను ప్రారంభించింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ఇటీవల అవుట్ లుక్ బిజినెస్ స్పాట్ లైట్ రియాలిటీ అవార్డు వచ్చింది. ఈ అవార్డును సినీ నటి శృతి హాసన్ చేతుల మీదుగా బిబిజి ఫౌండర్ మల్లికార్జున రెడ్డి అందుకున్నారు. బిబిజి తన లాభాలలో కొంత భాగాన్ని విద్య, ఆడపిల్లల సాధికారత కోసం వినియోగిస్తోంది. ఇప్పటి వరకు దాదాపు 1.7 లక్షల మంది బాలికలకు సాధికారత కల్పించింది. 2040 నాటికి 20 లక్షల మంది బాలికలకు చేరుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది.

## ఇంజనీరింగ్ ఫ్రెషర్లకు వేతనం రూ.4 నుండి 12 లక్షలు

● తక్కువ జీతం ఇస్తోందనే విమర్శలపై కాగ్నిజెంట్ స్పష్టత

**న్యూఢిల్లీ :** ప్రముఖ ఐటి కంపెనీ కాగ్నిజెంట్ ఫ్రెషర్‌లకు తక్కువ జీతం ఇస్తోందంటూ ఇటీవల విమర్శలు వెల్లువెత్తాయి. ఈ విషయంపై కంపెనీ క్లారిటీ ఇచ్చింది. సాధారణంగా ఇంజనీరింగ్ ఫ్రెషర్లకు వార్షిక వేతనం రూ.4 నుండి 12 లక్షల వరకు ఉంటుందని కంపెనీ తెలిపింది. తాజాగా ఇంజినీరింగ్ ఫ్రెషర్లకు కేవలం రూ.2.52 లక్షల వేతనాన్ని అందజేస్తున్నట్లు కంపెనీపై ఆరోపణలు వచ్చాయి. దీంతో తీవ్ర విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. దీని తర్వాత కంపెనీ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చింది. ఈ ఆఫర్ నాన్‌ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ డిగ్రీ హోల్డర్ల కోసం అని తెలిపింది. కాగ్నిజెంట్ అమెరికా ఇవిపి, ప్రెసిడెంట్ సూర్య గుమ్మడి మాట్లాడుతూ, రూ.2.52 లక్షల జీతం ఇస్తామని ఆఫర్ చేసిన పోస్టు ఇంజనీరింగ్ యేతర పోస్టుల కోసమని అన్నారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు ఈ జీతం ఇవ్వడం లేదు. సామాజిక మాధ్యమాల్లో వాస్తవాలను తప్పుగా చూపించారు. నాన్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్‌లకు మాత్రమే ఈ జీతం ఇస్తున్నారు. ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లకు కంపెనీ వార్షిక వేతనం రూ.4 నుంచి 12 లక్షల వరకు అందజేస్తోందని అన్నారు.




## హిందుస్థాన్ జింక్ గ్రీన్ పవర్ ట్రాన్సిషన్ వేగవంతం



**న్యూఢిల్లీ:** అక్షయ్ ఉర్జా దివాస్ జ్ఞాపకార్థం హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ దాని శక్తి మిశ్రమంలో పునరుత్పాదక పదార్థాల పరిమాణాన్ని గణనీయంగా పెంచడం ద్వారా దాని గ్రీన్ పవర్ పరివర్తనను వేగవంతం చేసింది. హిందుస్థాన్ జింక్ తన 450 మెగావాట్ల రౌండ్ ది క్లాక్ పునరుత్పాదక విద్యుత్ పంపిణీ ఒప్పందంలో భాగంగా సెరెంటికా రెన్యూవబుల్స్ 180 మెగావాట్ల సోలార్ పార్క్ నుండి గ్రీన్ పవర్ సరఫరాను ప్రారంభించినట్లు ఇటీవల ప్రకటించింది. పవర్ డెలివరీ ఒప్పందంలో భాగంగా ఏటా 2.7 మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని కంపెనీ లక్ష్యంగా చేసుకుంది. హిందుస్తాన్ జింక్ పంత్‌నగర్ మెటల్ ప్లాంట్ వేదాంత ఏకైక యూనిట్, పునరుత్పాదక శక్తిపై పనిచేస్తోంది, ఇది సంవత్సరానికి 30,000 టన్నుల కంటే ఎక్కువ కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుంది. హిందుస్తాన్ జింక్ 5 రాష్ట్రాలలో 273.5 మెగావాట్ల సామర్థ్యంతో భారతదేశంలోని అతిపెద్ద పవన విద్యుత్తు ఉత్పత్తిదారుల్లో ఒకటి, 40.70 మెగావాట్ల సౌర శక్తి, 48.46 మెగావాట్ల వ్యర్థ ఉష్ణ పునరుద్ధరణ శక్తిని కలిగి ఉంది. హిందుస్థాన్ జింక్ సిఇఒ అరుణ్ మిశ్రా మాట్లాడుతూ, అక్షయ్ ఉర్జా దివస్‌ను జరుపుకుంటున్నందున 2050 నాటికి నికర సున్నాగా మారాలనే లక్ష్యం దిశగా వేగంగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉందని అన్నారు. స్కోప్3 ఉద్గారాలను 25% తగ్గించే దిశగా అంతర్‌యూనిట్ రవాణా, పూర్తయిన వస్తువుల రవాణా కోసం లాజిస్టిక్స్‌లో 180 ఎల్‌ఎన్‌జి వాహనాలు అండ్ ఇవి ట్రక్కుల విస్తరణను ప్రారంభించింది.

## 3 లక్షల కోట్లకు ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ ఎయుఎం

**ముంబై:** ఐసిఐసిఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ తమ నిర్వహణలోని అసెట్స్ పరంగా (ఎయుఎం) కీలకమైన రూ.3 లక్షల కోట్ల మైలురాయిని అధిగమించింది. 2024 జూలై 31 నాటికి కంపెనీ ఎయుఎం రూ. 3.14 లక్షల కోట్లుగా ఉంది. వివిధ వ్యాపార విభాగాల వ్యాప్తంగా 2024 జూన్ నాటికి 9.84 కోట్ల లైవ్స్‌కి కంపెనీ జీవిత బీమా కవరేజీ అందించింది. 2022 జూన్‌లో నమోదైన 6.19 లైవ్స్‌తో పోలిస్తే ఇది 59 శాతం అధికంగా ఉంది. 2024 జూన్ 30 నాటికి అమల్లో ఉన్న మొత్తం సమ్ అష్యూర్డ్ రూ. 35.10 లక్షల కోట్లుగా ఉంది. కంపెనీ క్లెయిమ్ సెటిల్మెంట్ నిష్పత్తి 2024 ఆర్థిక సంవత్సరంలో 99.17 శాతంగా ఉండగా, నాన్ ఇన్వెస్టిగేటెడ్ రిటైల్ డెత్ క్లెయిమ్‌లకు సంబంధించి టర్నెరౌండ్ సమయం సగటున 1.27 రోజులుగా ఉంది.

## ఫ్లాట్‌గా ముగిసిన మార్కెట్లు

**న్యూఢిల్లీ :** దేశీయ స్టాక్‌మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిశాయి. మిడ్‌క్యాప్ ఇండెక్స్, స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో కొనుగోళ్లు కనిపించాయి. ఆటో స్టాక్స్‌పై ఒత్తిడి కనిపించడం, బ్యాంక్ స్టాక్‌ల మందగమనం మార్కెట్‌ను లాగాయి. ముగిసే సమయానికి మార్కెట్ తన జోరును కోల్పోయింది. ఆఖరికి బిఎస్‌ఇ సెన్సెక్స్ 12.16 పాయింట్ల పతనంతో 80,424 వద్ద, ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 31.50 పాయింట్లు పెరుగుదలతో 24,572.65 వద్ద ముగిశాయి.

## నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్...
# నూతన కమిటీ ఎన్నిక

**ఆలూరు , ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** నవ్యాంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పరిషపోగు శ్రీనివాసరావుమాదిగ జిల్లామహిళా అధ్యక్షురాలు కదిరి



కోట బతుకమ్మ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు ఆలూరు మండలం అంబేద్కర్ సర్కిల్ గెస్ట్ హౌస్ నందు ఎమ్మిగనూరు తాలూకా ప్రధాన కార్యదర్శి సుమాల చార్లెస్, టౌన్ అధ్యక్షుడు ప్రసన్నకుమార్ మాదిగ ఆధ్వర్యంలో ఈరోజు తాలూకా కమిటీ నీ ఎన్నుకోవడం జరిగింది. కమిటీ ఎన్నిక అనంతరం అందరు కలిసి ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలను వేయడం జరిగింది ఈ సందర్భంగా కదిరికోట బతుకమ్మ మరియు సుమాల చార్లెస్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి భావజాలాలు మరియు ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అయితే ఆలూరు ప్రాంతంలో మరియు ఆదోని డివిజన్ ప్రాంతంలో దళితులపైన ఈనాటికి ఎక్కువగా దాడులు మరియు వివక్ష కొనసాగుతూనే ఉన్నాయి. వీటిని రూపుమాపడానికి యువత ముందుకు రావాలని ప్రధాన పాత్ర పోషించాలని నాయకుల కోరారు. ఈ కమిటీ నందు తాలూకా అధ్యక్షుడు ఎస్. రామాంజినేయులు మరియు తాలూకా ఉపాధ్యక్షుడు బి.నర్సప్ప మరియు యూత్ అధ్యక్షుడు రవితేజ లను ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో విజయ్, ఈరన్న మహేంద్ర, ప్రదీప్,రంజిత్ దేవరాజు, సుంకన్న, అజిత్, రామదాసు, అంతోని,దేవరాజు,జయపాల్, అంజి, నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రాలయం సి ఐ రామంజులు గారిని మర్యాదపూర్వకంగా కలిసిన
# వాల్మీకి బి లక్ష్మన్న జనసేన నాయకులు

**మంత్రాలయం , ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** మంత్రాలయం పోలీస్ స్టేషన్ CI పి రామాంజులు గారిని మంత్రాలయం నియోజవర్గం జనసేన పార్టీ ఇన్చార్జి, రాష్ట్ర



ఐక్య వాల్మీకి పోరాట కమిటీ, రాష్ట్ర అధ్యక్షులు బి లక్ష్మన్న , మరియు జనసేన నాయకులు రాష్ట్ర ఐక్య వాల్మీకి పోరాట కమిటీ రాష్ట్ర నాయకులు బీవీ రవిచంద్ర మంత్రాలయం పోలీస్ స్టేషన్ సీఐ రామాంజులు గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పూలమాలవేసి సత్కరించారు. మంత్రాలయం పోలీస్ స్టేషన్ కు సిఐగా వచ్చినందుకు స్వాగతం చెబుతూ రాఘవేంద్ర స్వామి ఆరాధన సందర్భంలో వచ్చినందువల్ల మీకు అంతా మంచే జరుగుతుందని, రాఘవేంద్ర స్వామి మీరు ఆయురారోగ్యాలతో మీ ఫ్యామిలీ అంతా సంతోషంగా ఉండేలా శ్రీ రాఘవేంద్ర స్వామి ఆశీస్సులు ఉంటాయని ఈ సందర్భంగా లక్ష్మన్న,రవిచంద్ర తెలిపారు తెలిపారు.

# టిడిపి నాయకులు బీటీ గంగన్న మృతి
## గుండె పోటు రావడంతో అక్కకక్కడే మృతి
## సంతాపం తెలిపిన ఎమ్మెల్యే డా బి వి .జయనగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు, ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం కే తిమ్మాపురం గ్రామానికి చెందిన టిడిపి గ్రామ కమిటీ



అధ్యక్షుడు బోయ తంగరడోణ గంగన్న (70) గుండె పోటు తో మరణించాడు.సోమవారం ఉదయం బీటీ గంగన్న తమ స్వగ్రామం కే తిమ్మాపురం గ్రామం నుండి ఎమ్మిగనూరు పట్టణానికి వచ్చాడు. ఎమ్మిగనూరు పట్టణంలోని సిండికేట్ బ్యాంక్ ముందు గంగన్న ఉన్నట్టుండి కుప్పకూలి కింద పడిపోయాడు. అక్కడ ఉన్న కొందరు ఏమైందని అడుతుండాగానే గంగన్న నోట మాట రాలేదు.దీంతో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. వైద్యులు పరీక్షించి గుండె పోటు తో మరణించినట్లు నిర్ధారించారు. గంగన్న మృతదేహాన్ని కే తిమ్మాపురం కు తరలించారు. గంగన్న గతంలో సీపీఐ లో కీలక నాయకుడిగా ఉన్నారు.గత కొన్ని ఏళ్లుగా టిడిపి లో ఉంటూ టిడిపి బలోపేతానికి కృషి చేశారు.గంగన్న కు బార్య తో పాటు 4 కుమారులు,4 కూతుళ్ళు ఉన్నారు. గంగన్న మృతి పట్ల ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి బీటీ చిన్నన్న సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి అండగా ఉంటానని బీవీ భరోసా ఇచ్చారు. అలాగే గంగన్న బౌతికయానికి ఎమ్మిగనూరు మండల టిడిపి అద్యక్షుడు పార్లపల్లి మల్లికార్జున ,కే తిమ్మాపురం గ్రామ టిడిపి నాయకులు బేత పల్లి రంగన్న, కురువ వెంకటేష్ సంతాపం తెలిపారు.

## బస్సులో ప్రసవం...
# తల్లి కూతుళ్ళు క్షేమం

**జోగులాంబ , ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** గద్వాల జిల్లా, గద్వాల మండలం, కొండపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ మహిళ సంధ్య సోమవారం రాఖీ



పౌర్ణమి సందర్భంగా తన సోదరులకు రాఖీ కట్టేందుకు గద్వాల డిపో నుంచి వనపర్తి బస్సు ఎక్కి వెళ్తుండగా మార్గమధ్యంలో ఆమెకు పొరటి నొప్పులు రావడంతో బస్సులోని కండక్టర్ భారతి ప్రసవం చేశారు ప్రస్తుతం తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నట్లు కండక్టర్ భారతి తెలిపారు ఈ సందర్భంగా సంధ్య కుటుంబ సభ్యులు కండక్టర్ భారతికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## గ్రామ, వార్డు హెల్త్ సెక్రటరీలను...
# వైద్య ఆరోగ్య శాఖలో కొనసాగించాలి

**కర్నూలు , ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** గ్రామ వార్డు హెల్త్ సెక్రటరీలను వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోకి తీసుకుని వస్తూ ఇచ్చిన ఉత్తర్వులను అమలు చేయాలని ఏ.పీ యునైటెడ్ విలేజ్ అండ్ వార్డ్ హెల్త్ సెక్రటరీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ( ఉషా) రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సంధ్యారాణి డిమాండ్ చేశారు గ్రామ, వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీలు ఎదుర్కొంటున్న సమస్యల పైన అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎం.డి అంజిబాబు జిల్లా అధ్యక్షురాలు మహేశ్వరి తో కలిసి కలెక్టర్ గారికి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హెల్త్ సెక్రటరీలకు ఆరోగ్య శాఖలో కొనసాగించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు, హెల్త్ సెక్రటరీల సీనియారిటీ లిస్టు తయారుచేసి అందరికీ ఎం.పీ.హెచ్.ఏ (ఎఫ్ ) ప్రమోషన్స్ కల్పించాలని కోరారు ఫీల్డ్ వర్క్ చేయవలసి ఉన్నందున హెల్త్ సెక్రటరీలకు బయోమెట్రిక్ నుండి వెసులుబాటు కల్పించాలని అన్నారు మాతా శిశు సంరక్షణ సేవలను (యానిమల్ ,ఆర్ సి హెచ్, యు విన్ న్) అనే ఇలా మూడు యాప్ లలో లోడ్ చేయవలసి వస్తుందని ఈ మూడింటిని ఒకే యాప్ లో ఒకేసారి చేసే విధంగా వెసులుబాటు కల్పించాలని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా హెల్త్ సెక్రటరీలకు సాధారణ బదిలీలను కల్పించాలని కోరారు హెల్త్ సెక్రటరీలకు జాబ్ చార్ట్ లో ఉన్న పనులు కాకుండా ఇతర పనులు కల్పించరాదని కోరారు కొత్త ప్రోగ్రామ్స్ వచ్చినప్పుడు అవసరమైన ట్రెనింగ్ ఫిజికల్ గా ఇవ్వాలని అలా శిక్షణ ఇవ్వకుండా ఫీల్డ్ లెవెల్ లో ఏదైనా సమస్య



వచ్చినప్పుడు అధికారులతో హెల్త్ సెక్రటరీ బాధ్యతలు చేస్తున్నారని ఆ విధానాన్ని మానుకోవాలని కోరారు హెల్త్ సెక్రటరీలు సెలవు మంజూరు చేయటానికి హెల్త్ డిపార్ట్మెంట్ పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్లను సంప్రదించాల్సి వస్తుందని అలా కాకుండా వైద్య ఆరోగ్యశాఖ పరిధిలోనే సెలవు మంజూరు అయ్యే విధంగా చూడాలని కోరారు హెల్త్ సెక్రటరీలకు రావాల్సిన అన్ని అలవెన్సులు రాష్ట్ర ప్రభుత్వం ఒకేలాగా అమలుచ పరచాలని (యూనిఫారం ఏవిడి మిషన్ ఫీజులు ఇంక్రిమెంట్ మరియు ఎరియర్స్) కోరారు గత ప్రభుత్వం ఆర్. సి .హెచ్ టు జీరో రిజిస్టర్లు హెల్త్ సెక్రటరీలకు అందజేశారని అందులో సరైన సమాచారం లేనందున హెల్త్ సెక్రటరీలు అదనంగా మరో రికార్డును రాయవలసి వస్తుందని కాబట్టి మునుపటి విధంగానే ఒకే రికార్డులు అన్ని రాసే లాగా వెసులుబాటు కల్పించాలని కోరారు ప్రతి నెల అన్ని బుధ, శనివారాలు కలిపి ఎనిమిది ఇమ్యునైజేషన్ సెషన్స్ చేయవలసి వస్తుందని దీని వల్ల వ్యాక్సిన్ వృధా అవుతున్నదని గతంలో మాదిరే జనాభా ప్రాతిపదికన ప్రోటీన్ ఇమ్యునైజేషన్ సెషన్స్ ఏర్పాటు చేయాలని కోరారు అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ కార్యక్రమం పట్ల వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేసిన తర్వాత మాత్రమే అడల్ట్ బిసిజి వ్యాక్సిన్ ప్రోగ్రాం అమలు చేయాలని కోరారు క్షేత్రస్థాయిలో ఇన్ఫాంట్ డెత్ మేటర్నిటీ డెత్ కి హెల్త్ సెక్రటరీలను మాత్రమే బాధ్యులను చేస్తున్నారని అది సరైనది కాదని అన్నారు జిఎస్ఎన్ఎల్ శిక్షణ పొందిన వారిని సిన్సి సీనియారిటీ ప్రకారం దగ్గరగా ఉన్న హాస్పిటల్లో పోస్టింగ్ ఇవ్వవలసిందిగా ఆమె కోరారు ఈ సమస్యల పైన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల కలెక్టర్లకు వినతి పత్రాలు అందజేస్తున్నామని రాబోకాలంలో రాష్ట్రస్థాయి అధికారులను కూడా సంప్రదించిన తర్వాత ఈ సమస్యల పరిష్కారం కోసం యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన బాట పట్టవలసి వస్తుందని అన్నారు కావున గ్రామ వార్డు సచివాలయ హెల్త్ సెక్రటరీ లుఅందరూ ఐక్యంగా తమ సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరారు

# దళితవాడల్లో అభివృద్ధి పనులు చేపట్టండి!
## మునిసిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన ఎస్సీ కాలనీ వాసులు

**ఎమ్మిగనూరు టౌన్ , ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** ఎమ్మిగనూరు పట్టణంలో మునిసిపల్ 6,7,8,9,10,12 వార్డులలో... ఎస్సీ కాలనీ విస్తరించి ఉంది.గత పది



సంవత్సరాలుగా దళిత వాడలు అభివృద్ధికి నోచుకోవడం లేదని ఎస్సీ కాలనీ నివాసులు పెద్ద ఎత్తున తరలివచ్చి సోమవారం మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి కి వినతి పత్రం



అందజేశారు. ఎం.బి.చర్చి నుండి ఖబర్ స్థాన్ వరకు గత కొన్నేళ్లుగాపెండింగ్ లో ఉన్న రోడ్డు ను వెంటనే నిర్మాణం చేపట్టాలని కోరారు. అలాగే ఎస్సీ స్మశాన వాటిక రోడ్డు తో పాటు కూలిపోయిన ప్రహరీ గోడను నిర్మించి, లోపల అంతర్గత రోడ్లు వేసి ఇరువైపులా మొక్కలు నాటి శవాల ఖననం అనంతరం శుభ్రం చేసుకునేందుకు మంచినీటి సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. కలుగొట్ల రోడ్డులోని దళితుల ఆశాజ్యోతి,భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ కాలనీకి ముఖద్వారం (ఆర్చి) నిర్మాణానికి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం నెం.718 తేది:15.02.2020 మేరకు రూ.5 లక్షలు మంజూరుకు ఆమోదం అయినప్పటికీ ఇంత వరకు పనులు ప్రారంభించలేదని ఇందుకు వెంటనే ఆర్చి పనులు చేపట్టాలని విన్నవించారు. ఎస్సీ కాలనీ యువతకు ఉపయోగపడేలా వ్యాయామశాల,డా.బి.ఆర్.అంబేద్కర్ పేరుతో..గ్రంథాలయం ను ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఎస్సీ.ఎస్టీ సబ్ ప్లాన్ నిధులతో... ఎస్సీ కాలనీకి శాశ్వత తాగునీటి సౌకర్యం కల్పించేలా..5 లక్షల లీటర్ల నీటి సామర్థ్యం కలిగిన "ఓవర్ హెడ్ ట్యాంకు" నిర్మాణం, వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ప్రత్యేకంగా"అర్బన్ హెల్త్ సెంటర్"ను నిర్మించాలని తెలిపారు. ఎం.బి.చర్చి వెనుక భాగంలో ఎస్సీలకు కేటాయించిన "కమ్యూనిటీ హాల్" ను గత ప్రభుత్వం వార్డు సచివాలయాలకు కేటాయించిందని వాటిని వేరొక చోటకు మార్చి ఎస్సీలకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దళితవాడలో పెండింగ్ లో ఉన్న రోడ్లు, డ్రైనేజీలను గుర్తించి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి దళితవాడలను ప్రగతి పథంలో నడిపించాలని కమీషనర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో.. కదిరికోట ఆదెన్న, కదిరికోట వెస్లీ సునీల్, అడ్వకేట్ సూరిపోగు ఆనంద్, పెనుబడి ఇమ్మానుయెల్, గిరిపోగు ఆనంద్ చైతన్య మాదిగ,యస్.రాజు, కె.ప్రసాద్, డి.సంజీవ్, సమాల ఆంథోనీ, సూమాల రాజు, రోజా ఆర్ట్స్ ఉసేని,కదిరికోట రంగన్న, కంపాడు హరి, కదిరికోట అశోక్ ఆర్ట్స్, విద్యా కమిటి ఆనంద్, ఆల్వాల ప్రసాద్, బంగారప్ప, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## దేశంలో మహిళలకు
# రక్షణ కరువు
## కొల్ కత్తా మహిళా డాక్టర్ పై జరిగిన అత్యాచార ఘటన ను నిరసిస్తూ కొవ్వొత్తుల ర్యాలీ

**ఎమ్మిగనూరు, ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** KVPS జిల్లా అధ్యక్షులు s.దేవసహాయం గారి ఆధ్వర్యంలో నిరసన, ర్యాలీ ఎమ్మిగనూరు సోమప్ప కూడలి నుండి గాంధీ విగ్రహం వరకు అదేవిధంగా అంబేద్కర్ సర్కిల్ లో మానవహారం చేపట్టారు ఈ



నిరసను ఉద్దేశించి KVPS జిల్లా అధ్యక్షులు s.దేవసాహయం మాట్లాడుతూ పశ్చిమ బెంగాల్ రాజదాని కొల్ కత్తాలో RGR మెడికల్ కాలేజ్ లో ట్రైనీ డాక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న మౌమిత దినబంధ్ అను మహిళ వైద్యురాలిని ఆగస్టు 8వ తేదిన అత్యంత పాశవికంగా అత్యాచారం చేసి చంపడం జరిగింది.ఈ విషయం ఇదే నెల ఆగస్టు 14న అంటే మనకు స్వాతంత్రం వచ్చే అర్ధరాత్రి బయట పడడం, అర్ధరాత్రి ఒక మహిళకు అందులో దేశంలో మనుషుల ప్రాణాలను కాపాడే ఒక మహిళ వైద్యురాలికి రక్షణ లేకుండా ఇటు వంటి ఘటనలు జరగడం అత్యంత విచారకరం.ఇందుకు పూర్తి బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వహించాలని మహిళలకు భద్రతతో కూడుకున్నటువంటి మహిళా చట్టాలను వెనువెంటనే అమలుపరిచి దోషులను ఏటువంటి విచారణ లేకుండా వెంటనే బహిరంగా ఉరిశిక్ష విధించా లని కోరడం జరిగింది. అదేవిధంగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి UTF నాయకులు s. సుధాకర్ గారూ మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని స్పష్టం చేస్తూ దోషులను కఠినంగా శిక్షించాలని లేదంటే జిల్లా స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు ధర్నాలు రాస్తారోకులతో రాష్ట్రాన్ని దిబ్బందిస్తామని హెచ్చరించారు అదేవిధంగా ఈ ర్యాలీని ఉద్దేశించి ఎమ్మిగనూర్ కెవిపిఎస్ మండల అధ్యక్షులు గుంటేప్ప మాట్లాడుతూ దేశంలో మహిళలకు రక్షణ లేని నిర్భయ, దిశ లాంటి చట్టాలు ఎందుకు ఉన్నాయి అని ప్రశ్నించారు తక్షణమే కేంద్ర ప్రభుత్వం మహిళా చట్టాలను అమలు చేసి దోషులను కఠినాతి కఠినంగా శిక్షించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మిగనూరు రూరల్ KVPS మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కోటెకల్.చిన్నప్ప, సొగనూర్ తిమ్మప్ప ఎమ్మిగనూరు KVPS టౌన్ అధ్యక్షు & ప్రధాన కార్యదర్శులు సుమల. ఆంథోనీ, గుంటెప్ప KVPS మండల కార్యవర్గ సభ్యులు సిరలదొడ్డి చిన్న,ఎర్రకోట అరుణ్,సోగనూర్రాముడు,భాస్కర్,మరియు తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీ హాస్టళ్లలను ఏర్పాటు చేయాలి : పీడీఎస్‌యూ
## జిల్లా కలెక్టర్‌ను కోరిన పీడీఎస్ యూ నాయకులు

**కర్నూలు , ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** ఎమ్మిగనూరు పట్టణంలో ఎస్సీ, బాలుర మరియు బాలికల ప్రీ మెట్రిక్ హాస్టళ్లు లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు కొంతమంది విద్యార్థులు హాస్టళ్లు లేక చదువులు మధ్యలో ఆపేస్తున్నారు తక్షణమే హాస్టలను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా గారికి వినతిపత్రం ఇచ్చి కోరడం జరిగింది ఈ సందర్భంగా పీడీఎస్ యూ రాష్ట్ర కార్యదర్శి రాజేశ్ మాట్లాడుతూ ఎమ్మిగనూరు నియోజవర్గంలో ఎస్సీ జనాభా సుమారు 50 వేలు దాకా ఉంటుంది ఈ ప్రాతిపదికన చూసుకుంటే దళితుల వలసలు వెళుతుంటారు ఈ క్రమంలో వారి పిల్లలను వలసలుకు తీసుకెళ్లకుండా ఇక్కడ చదవించాలి ఆశలు ఉన్న వారికి ఎమ్మిగనూరులో ఎస్సీ బాలురు,మరియు బాలికల ప్రీ మెట్రిక్ హాస్టళ్లు సౌకర్యం లేక చాలా మంది విద్యార్థులు,వారి తల్లిదండ్రులు బాధ పడుతున్నారు వారి చదువులు మధ్యలో అగిపోతున్నాయి గతంలో ఎమ్మిగనూరు



పట్టణంలోనే ఎస్సీ బాలికలు హాస్టల్ భవనంతో సహా ఇందిరా నగర్ లో ఉండగా అది ఎత్తి వేయడం జరిగింది .అలాగే ఎస్సీ బాలుర హాస్టల్ ఎన్టీఆర్ కాలనిలో భవనం తో సహా ఉండగా అది కూడా ఎత్తి వేశారు అప్పటి నుండి ఇప్పటి వరకు చాలా మంది దళిత విద్యార్థులు హాస్టళ్లు లేక ఇబ్బందులు గురవుతున్నారు గత వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మిగనూరులో ఎస్సీ హాస్టళ్లను ఏర్పాటు చేయాలి అనేక ఉద్యమాలు చేయడం జరిగింది. అక్రమ కేసులు బనాయించడం పెట్టడం జరిగిందని తెలిపారు ఎమ్మిగనూరులో ఎస్సీ బాలికలు మరియు బాలుర హాస్టళ్లు ఏర్పాటు చేసి దళిత విద్యార్థులు భవిష్యత్ ను కాపాడాలి కోరారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నాయకులు రాజు,వినయ్,సునీల్ కుమార్,వెంకటేష్,మధు తదితరులు పాల్గొన్నారు

# అర్జీలు తక్షణమే పరిష్కరించాలి



**బాపట్ల, ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** బాధితుల నుంచి వచ్చిన అర్జీలు తక్షణమే నాణ్యతతో పరిష్కరించి మేలు జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మానికి జిల్లా నలుమూలల నుంచి అర్జీదారులు పాల్గొన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ వినతి పత్రాల ద్వారా కలెక్టర్ కు విన్నవించారు. మొత్తంగా 91అర్జీలు .. రెవెన్యూ సర్వే సెటిల్మెంట్ అండ్ ల్యాండ్ రికార్డ్స్, పోలీస్ ,సి పి డి సి ఎల్, మార్కెటింగ్, పురపాలక శాఖ ,ఏపీ వక్ఫ్ బోర్డ్ ,నీటిపారుదల ,గృహ నిర్మాణం ,చేనేత, దేవాదాయ, పంచాయతీరాజ్, స్కూల్ ఎడ్యుకేషన్ మొదలగు శాఖలకు సంబంధించి నమోదయ్యాయి. కలెక్టర్ తన పరిధిలోని వాటికి అక్కడికక్కడే ఆయన పరిష్కార మార్గం చూపారు. మిగిలినవి పరిశీలన, విచారణ చేయాలంటూ సంబంధిత అధికారులకు పురమాయించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ప్రజా సమస్యల పరిష్కరించడంలో అలసత్వం చేయరాదని అధికారులకు కలెక్టర్ తెలిపారు. అర్జీలు మీ పరిధిలో పరిష్కారం జరిగితే జిల్లా కలెక్టరేట్ కార్యాలయంకు ఎందుకు వస్తారని కలెక్టర్ ప్రశ్నించారు. అర్జీదారుల సమస్యను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ బి సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాల్లో అధికారుల తనిఖీలు



**పొన్నూరు , ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** పొన్నూరు పట్టణం ఎరువుల దుకాణాల్లో వ్యవసాయ సహాయ సంచాలకులు వి. రామ కోటేశ్వరి సోమవారం తనిఖీలు నిర్వహించారు.యూరియా, డిఏపి,కాంప్లెక్స్, పొటాష్, సింగిల్ సూపర్ ఫాస్పేట్ ఎరువులు రైతులకు అందుబాటులో ఉన్నాయి.అలాగే మండలంలోని ఏడు డీసీఎంఎస్, నిడుబ్రోలు సొసైటీ, పీటి పర్రు సొసైటీ, దో ప్పలపూడి సొసైటీ, మునిపల్లి సొసైటీ, చింతలపూడి సొసైటీ, పెదపాలెం సొసైటీ, భారతి నగర్ సొసైటీ సొసైటీలలో డిఏపి,కాంప్లెక్స్ యూరియా ఎరువులు అందుబాటులో ఉన్నాయి. అందరూ డిఐపి, యూరియా, కాంప్లెక్స్ ఎరువులు వాడుకోవాల్సిందిగా రైతులకు సూచించడం అయినది. డీలర్లు ఎవరైనా ఎరువుల ను ఎమ్మార్పీ కంటే ఎక్కువగా అమినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం సహాయ వ్యవసాయ సంచాలకులు హెచ్చరించారు. రైతులు మొదటి దపా కి అవసరమైన ఎరువులు మాత్రమే కొనుగోలు చేయాలని తర్వాతి ద ఫాలకి కూడా అవసరమైన ఎరువులు కొనుగోలు చేయరాదని సూఛించారు. అన్ని ఎరువులు ఎప్పుడు అందుబాటులో ఉండేటట్లుగా చూస్తామని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి దేగల వెంకట రామయ్య తనిఖీలలో పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీల విద్య, స్వయం ఉపాధికి 2024-25 బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలి



**కొరిశపాడు, ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** ఎస్సీ ఎస్టీల విద్య, స్వయం ఉపాధికి 2024-25 బడ్జెట్ లో కేటాయింపులు పెంచాలని దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కన్వీనర్ అల్లడి దేవకుమార్ అన్నారు. సోమవారం దళిత గిరిజన బడ్జెట్ వాచ్ ప్రకాశం జిల్లా సమావేశం ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ నందు జిల్లా కన్వీనర్ దార్ల కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగినది. ముఖ్య అతిథు లు అల్లడి దేవకుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల లను ఇంటర్మీడియట్ లో అడ్మిషన్ల కొరకు 12 వేలసీట్లు అందుబాటులో ఉండగా, 39,000 దరఖాస్తులు ప్రతి సంవత్సరం వస్తున్నాయి, అంటే 27,000 మంది విద్యార్థులు గురుకులాల్లో చదువుకునే అవకాశం ప్రతి సంవత్సరం కోల్పోతు న్నారని, వీరిలో బాలికలు డ్రాప్ అవుట్స్ గా మిగిలిపోతున్నారని ప్రభుత్వం ఈ అంశాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రతి సంవత్సరం 20 కొత్త గురుకుల పాఠశాల లను నిర్మించి వాటికి అవసరమైన బడ్జెట్ ను కేటాయించాలని, ప్రతి జిల్లాలో ఎస్సీ ఎస్టీ విద్యార్థుల కొరకు ఒక బాలుర, ఒక బాలిక రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల నిర్మించి, అందుకొరకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలని, రాష్ట్ర విశ్వవిద్యాలయంలో చదువుకున్న ఎస్సీ ఎస్టీ రీసెర్చ్ స్కాలర్స్ కి ఉపకారవేతన పథకాన్ని ప్రవేశపెట్టాలని, కనీసం నెలకు 30 వేల రూపాయలు అంబేద్కర్ రీసెర్చ్ ఫెలోషిప్ పేరుతో పిలవాలని, అందుకు సంబంధించిన బడ్జెట్ ను కేటాయించి ఉన్నతమైన విద్యకు ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకోవాలని ఆయన అన్నా రు. దళిత గిరిజన బడ్జెట్ వాచ్ రాష్ట్ర కో- ఆర్డినేటర్ డాక్టర్ బి.రమణ మూర్తి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ ద్వారా ప్రతి ఎస్సీ, ఎస్టీ కౌలు రైతుకు సెల్ఫ్ డెకరేషన్ ద్వారా కౌలు కార్డు ఇచ్చి ప్రభుత్వం అందించే 20వేల పంట ఆర్థిక సహాయం, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు, బ్యాంకు నుండి పంటల రుణాలు పంట నష్ట పరిహారాన్ని కౌలు రైతులకు చర్యలు తీసుకొని అందుకు అవసరమైన బడ్జెట్ కేటాయించాలని వారు అన్నారు. రాష్ట్ర యానాది సేవా సంఘం అధ్యక్షులు డాక్టర్ ఈగ శ్రీనివాసరావు మాట్లాడుతూ గతంలో ఎస్సీ ఎస్టీలకు భూమి కొనుగోలు పథకా నికి సంవత్సరానికి 500 కోట్లు బడ్జెట్ లో నిధులు కేటాయించి భూమి లేని ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు భూమిని ప్రభుత్వమే కొని రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది అన్నారు. ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా అందించే స్వయం ఉపాధి పథకంలో ఎన్ఎస్ ఎఫ్ డి సి, అనేక సంక్షేమ పథకాలను పునః ప్రారంభించి అమల్లోకి తీసుకోరావాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కుల వివక్ష పోరాట సమితి జిల్లా కార్యదర్శి బి.రఘురాం మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలుతీరును ఎస్.సి.ఆర్. డి 20-21 నివేదికను పరిశీలిస్తే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పై రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం రెండుసార్లు జనవరి మరియు జూలై నెలలో ముఖ్యమంత్రి అధ్యక్షతన సమావేశం నిర్వహించాలని ఆయన కోరారు. మాలమహా రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య మాట్లాడుతూ 1994- 95 నుండి 2019 వరకు 53 సమావే శాలు జరగాల్సి ఉండగా కేవలం నాలుగు సమావేశాలు జరిగా యని, ప్రతి సంవత్సరం ఆరు నెలలకు ఒకసారి ముఖ్యమంత్రి అధ్యక్షతన హై పవర్ కమిటీ సమావేశాన్ని తప్పనిసరిగా నిర్వహించి ఈ కమిటీలోకి ఎస్సీ ఎస్టీ ప్రజా సంఘాల ప్రతిని ధులను సభ్యులుగా చేర్చుకోవాలని, అదేవిధంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ, POCSO కేసులలో ఎఫ్ ఐ ఆర్ అయిన వెంటనే చర్యలు తీసు కొని దానికి సంబంధించిన బడ్జెట్ లో కేటాయి ంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డి. బి.ఆర్.సి సిటీ కో-ఆర్డినేటర్ గుత్తి కోటేశ్వరరావు, గుంటూరు నాగమణి, పౌర సమాజం నాయకులు గుమ్మళ్ళ నరసింహారావు, డిప్యూటీ కలెక్టర్ పేరయ్య, ప్రముఖ న్యాయవాది బుద్ధ కోటి, వి సి కె పార్టీ జిల్లా అధ్యక్షుడు మిట్నాల ఆదినారాయణ, జిల్లాలోని వివిధ ప్రజా సంఘాల నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కోల్‌కతా మెడికో విద్యార్థి ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలి



**బాపట్ల , ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** కోల్ కత్తా మెడికో విద్యార్థి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని ప్రజా సంఘాల నాయ కులు గళం విప్పారు.సోమవారం బాపట్లలోని ఎస్ఎఫ్ఐ, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, కెవిపిఎస్ ఆధ్వర్యంలో స్థానిక వ్యవసాయ కళాశాల నుంచి పాత బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు.అనంతరం పాత బస్టాండ్ వద్ద మానవహారం గా ఏర్పడి నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు మేము నితిన్, ఎన్ భాను తేజ మాట్లాడుతూ కోల్ కత్తా లోని ఆర్జీ కర్ ప్రభుత్వ వైద్య కళాశాల మెడికో విద్యార్థి హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా సంచలనమయ్యింది. అర్ధరాత్రి వరకు విధులు నిర్వర్తించి, విశ్రాంతి తీసుకుందామని సెమినార్ హాల్ కి వచ్చిన యువతి, ఉదయానికి అర్ధనగ్న దేహంతో శవమై కనిపించింది. ఆమెపై దారుణంగా అత్యాచారం జరిగిందని, శరీరంపై, ప్రైవేటు భాగాలపై గాయాలు అయ్యి, రక్తస్రావం జరిగి నట్లు పోస్టుమార్టం ద్వారా వెల్లడైంది. ఈ ఘటనకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వైద్య విద్యార్థులు, వైద్యులు విధులను బహిష్కరించి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడుతున్నారు. ఈ ఆందోళనల ఫలితంగా ఘటనలోని నిందితుడిని పట్టుకున్నప్పటికీ కళాశాల యాజమాన్యం, పోలీసుల నిర్లక్ష్యం సహించరానిది. గతంలోనూ ఇలాంటి సంఘటనలు జరిగిన దాఖలాలు ఉన్నప్పటికీ, జాతీయ స్థాయిలో వైద్య విద్యార్థులు, వైద్యులు, వైద్య సిబ్బంది ఒక్కతాట పైకి వచ్చి విధులను బహిష్కరించి, నిరసన ప్రదర్శనలకు దిగడం ఇటీవలి కాలంలో ఇదే ప్రథమం. విధి నిర్వహణలో ఉన్న యువ వైద్యురాలిపై అత్యాచారం జరిగిన తీరు, నిందితుడి ఉన్మాద వైఖరి దృష్ట్యా ఈ ఉదంతం దేశమంతటినీ కదిలించింది. నిందితుడిని కఠినంగా శిక్షించడంతోపాటు ఆస్పత్రులలో పని చేసే సిబ్బందికి రక్షణ కల్పించేలా పటిష్టమైన చట్టాలకు రూపకల్పన చేయాలని, కేసును సిబిఐకి అప్పగించాలని వైద్య విద్యార్థులు, వైద్యులు కోరుతున్నారు.యాభై ఏళ్ళ క్రితం ముంబయిలోని కెఇఎం ఆస్పత్రిలో అరుణా షాన్‌బాగ్ అనే నర్సుపై అదే ఆస్పత్రిలో పని చేసే వార్డుబాయ్ అత్యాచారం చేసి, చంపబోయాడు. ఆమె కోమాలోకి వెళ్లిపోయి, 42 ఏళ్లపాటు అదే స్థితిలో ఉండి కన్ను మూసింది. గత నెలలో గురుగ్రామ్‌లో ఓ ఆస్పత్రిలో చికిత్స కోసం చేరిన విదేశీ మహిళపై అదే ఆస్పత్రిలో పనిచేసే అటెండెంట్ అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇక బీహార్‌లోని చంపారన్ జిల్లాలో ఓ నర్సుపై డాక్టర్, ఇతర సిబ్బంది సామూహిక అత్యాచారానికి పాల్పడి హత్య చేశారు. ఆస్పత్రులలో జరుగుతున్న ఘోరాలకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. అప్పటి నుంచీ ఇప్పటి వరకూ ఇలాంటి సంఘటనలకు అడ్డుకట్ట పడలేదనడానికి కోల్‌కతా ఘటన తాజా నిదర్శనం అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి. కృష్ణమోహన్ మాట్లాడుతూ ఇటువంటి ఘటనలు జరిగి ఆందోళనలు పెల్లుబికినపుడు పాలకులు నిర్భయ, దిశ లాంటి చట్టాలను తీసుకురావటం, నిందితులు ఆర్థికంగా, రాజకీయంగా బలహీ నులైతే ఎన్కౌంటర్లు చేయటమో, ఉరితీయటమో చేస్తున్నారు తప్పితే, మహిళల భద్రత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టడం లేదన్నారు. తక్షణమే ఈ హత్యాచార ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఇటువంటివి ఘోరాలు పునరావృతం కాకుండా మహిళల భద్రతకై కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. మహిళలపై హింసను ప్రేరేపించే మద్యం, మత్తు పదార్థాలు, పోర్న్ సైట్లను నిషేధించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి టి కృష్ణమో హన్,ఐద్వా జిల్లా నాయకురాలు టి సుభాషిని, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ కే శరత్, ఎస్ఎఫ్ఐ నాయకులు సందీప్, యేసు రత్నం, గురువారెడ్డి శీను, నికేష్, గని, కృష్ణ, సాద్విక్ ,ఆనందు, వెంకటే శు గౌతమ్, చరణ్, అంకమ్మరావు పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**బాపట్ల , ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** సీజనల్ వ్యాధుల పట్ల ప్రజ లు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా మలేరియా ఆరోగ్య పర్యవేక్షకులు జూగుంట రాంబాబు అన్నారు. సోమవారం ఆయన బాపట్ల ఏరియా వైద్యశాలలో జ్వరంతో బాధపడుతున్న పేషంట్లను పరిశీలించారు. డెంగ్యూ నిర్ధారణ కేంద్రాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

అనంతరం ఇన్ పేషెంట్ జ్వరాల నిమిత్తము చికిత్స పొందుతున్న రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అక్కడ ప్రత్యేక నిపుణులైన వైద్యులు పర్యవేక్షణలో అందుతున్న వైద్య సేవలు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ప్ర తి ఒక్కరు తప్పనిసరిగా వైద్యులు సూచనలు , సలహాలు మేరకు అన్ని జాగ్రత్తలు, పాటించి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జ్వరము పూర్తిగా తగ్గిన తరువాతనే వైద్యులను సంప్రదించి వారి సలహా మేరకు సురక్షితంగా ఇంటికి వెళ్లాలన్నారు. ఈ సీజను లో దోమకాటు బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## ఎమ్మెల్యే జీవికి రాఖీ కట్టిన తెలుగు మహిళలు



**వినుకొండ, ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** రాఖీ పౌర్ణమి సందర్భంగా వినుకొండ నియోజకవర్గ తెలుగు మహిళలు సోమవారం ఎమ్మెల్యే నివాసంలో శాసనసభ్యులు జీవి ఆంజనేయులు కి రాఖీ కట్టి రక్షా బంధన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్నా చెల్లెలు, అక్కా తమ్ముళ్ల అనురాగానికి ప్రత్యేక రక్షాబంధన్ అని ఎమ్మెల్యే తెలిపారు. కుటుంబ బాంధవ్యాలకు అధిక ప్రాధాన్యత నిచ్చే మన భారతీయులకు శ్రావణ పౌర్ణమి నాడు వచ్చే ఈ రాఖీ పండుగ ఎంతో ఆనందాల వేడుకని వివరించారు. సోదర భావంతో ప్రేమానురాగంతో పౌర్ణమి నాడు రాఖీలు కట్టుకుంటూ అన్నాచెల్లెళ్ల ఆత్మీయతను పెంపొందించే గొప్ప పండుగ రాఖీ పండుగ అని అన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు దగ్గరకు వచ్చిన తెలుగు మహిళా సోదరీమణులందరికీ ఆయన ఆశీర్వదించి కానుక అందించారు.

## తహసీల్దార్‌ని సన్మానించిన తెలుగుదేశం ఎస్సీ సెల్ నాయకులు



**జె పంగులూరు, ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** డి నాగరాజారావు బదిలీపై జె పంగులూరు మండలానికి తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా వారిని మర్యాద పూర్వకంగా కలిసి పూ లమాల శాలువాతో సత్కరించి శుభాభినందనలు తెలియచేసిన తెలు గుదేశం పార్టీ అద్దంకి నియోజక వర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వలపర్ల సుబ్బారావు, ప్రధానకార్యదర్శి కొలకలూరి వెంకటరావు, మండల పార్టీ ప్రధానకార్యదర్శి ఉన్నం రవికుమార్, మాజీ మండల కార్యదర్శి తెలగతోటి రాధాకృష్ణమూర్తి, రేణింగవరం మాజీ సర్పచి అమర్తపూడి చిన్నా మండల తెలుగుదేశం పార్టీ నాయుకులు మర్యాద పూర్వకం గా కలిసి సన్మానం చేయడం జరిగింది.

### కలకత్తాలో అసువులు బాసిన వైద్యురాలు మౌమిత సంఘటనలో

## మానవ మృగాలను ఉరితీయాలి

### వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు అసోసియేషన్




**గుంటూరు, ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** గుంటూరు మున్సిపల్ కార్పొ రేషన్ పరిధిలో నీ భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సెంటర్ లాడ్జి సెంటర్ నందు వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు అసోసియేషన్ రిజిస్టర్ నంబర్ 166/2020 రాష్ట్ర అధ్యక్షులు మరియు గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు, మహిళా ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు ఆధ్వర్యంలో కలకత్తా పట్టణం లో అసువులు బాసిన ఆడబిడ్డ వైద్యురాలు మౌమిత హృదయ పూర్వ క సంతాపం తెలియజేస్తూ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ మాట్లాడుతూ భారత దేశం విలువలు తో కూడిన కుటుంబ వ్యవస్థ ను కలిగిన దేశంగా ప్రపంచం లోనే ముందుఉంది అలాంటి దేశం లో ఈలాంటి సంగటనలు జరగటం కుటుంబ వ్యవస్థ పూర్తిగా విలువలకు తిలోదకాలు ఇచ్చే స్థితి లోనికి వెళ్తుంది అని దేశం లోనే ప్రతి ఒక్క కుటుంబం కుల మత లు కి అతీతంగా కుటుంబం లోని మగ బిడ్డలకు విలువలు నేర్పే దిశగా ముందుకు రావాలి అని ఆకాంక్షించారు. మహిళా అధ్యక్షురాలు జాహ్నవి మాట్లాడుతూ ప్రభుత్వము పాఠ్య పుస్తకాలు స్థాయి లోనే ఆడపిల్లలకు గౌరవం ఇవ్వాలి అనే దిశగా ప్రభుత్వము ను కోరారు. గుంటూరు జిల్లా కోశాధికారి రాజ కుమారి మాట్లాడుతూ బేటీ పడావో భేటీ బచావో నినాదమే కాకుండా ఉద్యోగాలు చేస్తున్న ప్రాంతలో మహిళలు కు రక్షణ కల్పించాలని కోరారు. ఈలాంటి సంగటనలు జరగటం దేశ సమగ్రత కు దేశ మాత మిద జరిగిన సంఘటన గా అభివర్ణిస్తూ ఇలాంటి సంఘటనలు జరగకుండా రాష్ట్ర ప్రభుత్వం లు, కేంద్ర ప్రభుత్వాలు తక్షణమే బాధ్యులు అయిన నిందితులు మిద ఈలాంటి చర్యలు కు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ హృదయ పూర్వక సంతాపం తెలియ జేశారు. ఈ కార్యక్రమం లో వార్డ్ సచివాలయం ఎన్విరాన్మె ంట్ కార్యదర్శులు అసోసియేషన్ రిజిస్టర్ నంబర్ 166/2020 రాష్ట్ర అధ్యక్షులు చింతల రాజ్ కుమార్, గుంటూరు మున్సిపల్ కార్పొరేష న్ పట్టణ వార్డ్ సచివాలయం ఎన్విరాన్మెంట్ కార్యదర్శులు అసోసియే షన్ అధ్యక్షులు ఆహార్ని, కోశాధికారి రాజ కుమారి, అసోసియేషన్ సభ్యులు జాహ్నవి,కవిత, పాల్గొన్నారు.

## కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయండి



**వినుకొండ, ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** ప్రభుత్వ కళాశాలలలో చదివే పేద విద్యార్థులకు మధ్యాహ్నం భోజన పథకం తిరిగి అమలు చేయాలని శాసన సభ్యులు జీవి. ఆంజనేయులు ని కలిసి వినతి పత్రం ఇచ్చిన రాష్ట్ర విద్యార్థి యువసేన అధ్యక్షులు సంపెంగుల రవికుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు. టిడిపి ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన ఇంటర్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకాన్ని మరలా తిరిగి ప్రవేశ పెట్టాలని, గత వైసిపి ప్రభుత్వం ఆ పథకాన్ని ఆపివేసి ఎంతో మంది పేద ఇంటర్ విద్యార్థులను ఆకలితో అలమటించేలా చేసింది అని, అప్పుడు మేము ఎన్నో ధర్నాలు,నిరసనలు,చేసి విద్యార్థుల కోసం ఉద్యమించినప్పుడు నాడు ప్రతిపక్ష నేతగా ఉన్న మీరు కూడా మమ్మల్ని ప్రోత్స హించి, కొన్ని ఉద్యమాల్లో తమరు మాతో ప్రత్యక్షంగా పాల్గొన్నారు అని, నారా లోకేష్ యువగళం పాదయాత్రలో కూడా మన ప్రభుత్వం వచ్చిన తరువాత మరలా తిరిగి ఆ పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పారు అని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన పథకం అమలు అయ్యేలోపు పేద ఇంటర్ విద్యార్థులకు అన్న క్యాంటీన్ ద్వారా ఐనా వారికి భోజన వసతి ఏర్పాటు చేయాలని జీవి కు విన్నవించారు. ఇంటర్ విద్యార్థుల సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ తో మాట్లాడి ఈ పథకం అమలుకు కృషి చేస్తాం అని, అన్న క్యాంటీన్ ఓపెన్ అయ్యేలోపు ఇంటర్ పేద విద్యార్థుల లిస్ట్ తాయారు చేయమని కళాశాల ప్రిన్సిపాల్ కి చెప్తామని హామీ ఇచ్చి, విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకొని వాళ్ళకి ఏ సమస్య వచ్చినా నన్ను కలవాలని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మన్నం ఇజ్రాయిల్,వెలిగండ్ల కోటేశ్వరరావు, మేకల సుబ్బారావు,రాచపూడి రాజు, జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

**పొన్నూరు, ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** ప్రపంచ ఫోటోగ్రఫీ డే ను పురస్క రించుకొని పొన్నూరు ఫోటో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోగ్రఫీ డే వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. స్థానిక లక్ష్మీ స్టూడియో నందు కేక్ కట్ చేసి మిఠా యిలు పంచారు. కెమెరా సృష్టికర్త డాగురె చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమ్మ సేవా నిలయం నందు వృద్ధులకు మిఠాయిలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ జిలాని మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్న ఫోటోగ్రఫీ డే ఫోటోగ్రాఫర్లందరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. కాలానుగుణంగా మార్పులు చెందినప్పుడే పోటీ ప్రపంచంలో మనుగడ సాధ్యమని కొత్త టెక్నాలజీ పట్ల ప్రతి ఫోటోగ్రాఫర్ అవగాహన కలిగి ఉం డాలని ఆయన కోరారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి అసోసియేషన్ కట్టుబడి పని చేస్తుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డిబిజి తిలక్ ,ఉపాధ్యక్షులు గేరా సుధీర్, జాయింట్ సెక్రెటరీ షేక్ జానీ షహీద్, ట్రెజరర్ బి రామాంజనేయులు, కోఆర్డినేటర్ బి ప్రసాద్, కార్యవర్గ సభ్యులు గుల్జార్, వెంకట్, ఆంజనేయులు, ఫోటోగ్రాఫర్లు గోవర్ధన్, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



## ఆగస్టు 21 భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

### మాల మానాడు జాతీయ అధ్యక్షుడు గోళ్ళ అరుణ్ కుమార్



**గుంటూరు, ఆగస్టు 20, జర్నలిస్ట్ ఫైల్ :** ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆగస్టు 1వ తేదీన ఏడుగురు జడ్జీల ధర్మాసనంతో ఎస్సీ వర్గీకరణ మరియు క్రిమినర్ పై ఇచ్చిన తీర్పును నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 21 భారత బంద్ కి రెండు తెలుగు రాష్ట్రాలలోని మాలలు మాల సంఘాలు ప్రజాస్వామ్యవాదులు అంబేద్కర్ వాదులు విజయవంతం చేసే దిశగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ పిలుపునిచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఆయా జిల్లాల పోలీస్ అధికారులు ఎటువంటి ఇబ్బందులు బందుకు తలెత్తకుండా సహకరించాలని అలాగే వ్యాపారవేత్తలు విద్యాసంస్థలు ఆర్టీసీ తో పాటు రైల్వే సంబంధించిన అందరూ రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్స్ ఎత్తివేసే ప్రక్రియలో భాగంగా వచ్చిన సుప్రీంకోర్టు తీర్పును ప్రతి ఒక్కరు వ్యతిరేకిస్తూ బందులో పాల్గొని విజయవంతం చేయాలని ప్రధానంగా వ్యాపారవేత్తలకు మనవి దేశంలో ఉత్పత్తిదారులుగా ఉన్న మెజారిటీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాల ఆత్మగౌరవ పోరాటం 21 భారత బందు ద్వారా తెలియజేస్తామని ప్రతి ఒక్కరు సహకరించి రాజ్యాంగాన్ని కాపాడుకునే అంశంలో అండగా నిలవాలని బంధువులు విజయవంతం చేయాలని ఈ బందులో ఎమర్జెన్సీ కార్యక్రమాలకు సంబంధించి ఆంబులెన్స్ అలాగే హాస్పిటల్స్ వారికి మినహాయింపు ఉంటుందని తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గోదా జాన్ పాల్, గుంటూరు జిల్లా అధ్యక్షులు ధారా హేమ ప్రసాద్,పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కోండ్రు విజయ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ కుల రాజశేఖర్, గుంటూరు ఆశీర్వాదం,మాలే మరియ దాసు, సేవా సామేలు, చింతపల్లి నాగేశ్వరరావు, సేవా చంద్ర,దొడ్డ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రిటైల్ సెక్టార్‌లో 26 వేల మంది ఇంటికి

## కిందటి ఆర్థిక సంవత్సరంలో భారీగా ఉద్యోగ కోతలు

**టెంపరరీ, పర్మినెంట్ ఉద్యోగులను తగ్గించుకుంటున్న కంపెనీలు**

**సేల్స్, డిమాండ్ పడిపోవడమే కారణం**

**మూతపడుతున్న స్టోర్లు.. ఆగిన బిజినెస్ విస్తరణ**

**న్యూఢిల్లీ:** రిలయన్స్, టైటాన్, రేమండ్ వంటి రిటైల్ కంపెనీలు పెద్ద మొత్తంలో ఉద్యోగులను తీసేశాయి. కిందటి ఆర్థిక సంవత్సరంలో దేశంలోని రిటైల్ కంపెనీలు సుమారు 26 వేల మందిని ఇంటికి పంపించేశాయని అంచనా. దీంతో రిటైల్ ఇండస్ట్రీలో ఉద్యోగుల సంఖ్య 4,55,000 నుంచి 4,29,000 కు తగ్గింది. ఉద్యోగులను తొలగించిన కంపెనీల్లో లైఫ్‌స్టైల్, గ్రోసరీ, క్విక్‌కామర్స్ సెగ్మెంట్‌లకు చెందిన 12 లిస్టెడ్ కంపెనీలు ఉన్నాయి. అంతకు ముందు రెండు ఆర్థిక సంవత్సరాల్లో ఇవి భారీగా నియామకాలు చేపట్టాయని, కానీ డిమాండ్ పడిపోవడంతో తాజాగా ఉద్యోగులను తీసేస్తున్నాయని ఎకనామిక్ టైమ్స్ రిపోర్ట్ చేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా కలుపుకుంటే ఉద్యోగుల కోత ఇంకా ఎక్కువగా ఉంది. రిలయన్స్ రిటైల్, టైటాన్, రేమండ్, పేజ్, స్పెన్సర్స్ కాంట్రాక్ట్ ఉద్యోగులను కూడా కలుపుకొని మొత్తం 52 వేల మంది ఉద్యోగులను 2023-24 లో తొలగించాయి. వీటి మొత్తం వర్క్‌ఫోర్స్‌లో ఇది 17 శాతానికి సమానం.

**పడిన డిమాండ్**

దుస్తులు, లైఫ్‌స్టైల్, ఎలక్ట్రానిక్స్ వంటి నాన్ ఎసెన్షియల్ ప్రొడక్ట్‌లపై వినియోగదారులు చేసే ఖర్చులు తగ్గాయి. ఫలితంగా 2022 దీపావళి తర్వాత రిటైలర్ల సేల్స్ గ్రోత్ 4 శాతానికి పడిపోయింది. ఇన్‌ఫ్లేషన్ పెరగడం, వడ్డీ రేట్లు ఎక్కువవ్వడం, ఐటీ సెక్టార్‌లో ఉద్యోగాల కోత వంటివి వినియోగదారుల ఖర్చులు తగ్గడానికి కారణమయ్యాయి. సేల్స్ పెరగకపోవడంతో రిటైల్ కంపెనీలు తమ స్టోర్లను విస్తరించడానికి ఒకటికిరెండుసార్లు ఆలోచిస్తున్నాయి. కంపెనీల స్టోర్ల విస్తరణ గత



ఐదేళ్లలో తక్కువైన 9 శాతం రేటుతో కొనసాగుతోంది. ఫలితంగా టాప్ ఎనిమిది సిటీల్లో 2023 లో 71 లక్షల చదరపు అడుగు స్పేస్ తీసుకున్న రిటైల్ సెక్టార్, ఈ ఏడాది 60-65 లక్షల చదరపు అడుగుల స్పేస్ తీసుకుంటుందని సీబీఆర్ఈ అంచనా వేస్తోంది. మరోవైపు ట్యాలెంట్ కొరత ఉందని రిటైలర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సీఈఓ కుమార్ రాజగోపాలన్ అన్నారు. ఇండస్ట్రీ మరింత మందిని హైర్ చేసుకోవడానికి యూనివర్సిటీలతో టై అప్ అయ్యిందని పేర్కొన్నారు. బిజినెస్‌లను క్లోజ్ చేయడంతో కొన్ని కంపెనీలు ఉద్యోగులను తొలగించి ఉండొచ్చని అన్నారు. కానీ, షాపర్స్ స్టాప్, ట్రెంట్ వంటి కంపెనీలు తమ బిజినెస్‌ను విస్తరిస్తున్నాయని, వీటికి భారీగా స్టాఫ్ అవసరమవుతారని వివరించారు. కరోనా సంక్షోభం తర్వాత వినియోగదారుల ఖర్చులు పెరిగాయని, ఫలితంగా రిటైల్ కంపెనీలు కూడా తమ నెట్‌వర్క్‌ను, ఫ్లోర్ స్పేస్‌ను పెంచాయని రిటైల్ కన్సల్టింగ్ కంపెనీ థర్డ్ ఐసైట్ దేవంగ్షు దత్తా అన్నారు. కానీ, వీటిలో కొన్ని స్టోర్లు లాభదాయకం కాకపోతే కంపెనీలు వీటిని క్లోజ్ చేస్తున్నాయని, ఉద్యోగులను తీసేస్తున్నాయని చెప్పారు. మరోవైపు ట్యాలెంట్ ఉన్నవారిని నిలుపుకోవడానికి కూడా కంపెనీలు ప్రయత్నాలు చేస్తున్నాయి. ట్యాలెంట్ మేనేజ్‌మెంట్ కీలకమని అవెన్యూ సూపర్‌మార్ట్స్ సీఈఓ నెవెల్లీ నోరొన్హ అన్నారు. 'రానున్న పదేళ్లలో నిలకడైన వృద్ధి చెందాలంటే మనకు ఇకముందు ఎటువంటి ట్యాలెంట్ అవసరమో ఆలోచించాలి' అని షేర్‌హోల్డర్లను ఉద్దేశిస్తూ ఆయన గతంలో పేర్కొన్నారు.

# దూసుకుపోతున్న అదానీ గ్రూప్

- ఏప్రిల్- జూన్ క్వార్టర్‌లో రూ.22,570 కోట్లకు పెరిగిన ఆపరేటింగ్ ప్రాఫిట్
- అదరగొడుతున్న ఇన్‌ఫ్రా బిజినెస్‌లు



**న్యూఢిల్లీ:** అదానీ గ్రూప్ ఆపరేటింగ్ ప్రాఫిట్ పెరుగుతోంది. ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో ఈ గ్రూప్ ఇబిటా (ట్యాక్స్‌లు, వడ్డీలు, ఇతరత్రాకు ముందు ప్రాఫిట్) కిందటేడాది జూన్ క్వార్టర్‌తో పోలిస్తే 32.87 శాతం పెరిగి రూ. 22,570 కోట్లకు చేరుకుంది. గత 12 నెలలను పరిగణనలోకి తీసుకుంటే గ్రూప్ ఇబిటా ఏడాది ప్రాతిపదికన 45.13 శాతం పెరిగి రూ.79,180 కోట్లకు చేరుకుంది. కీలకమైన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిజినెస్ మంచి పెర్ఫార్మెన్స్ చేస్తోందని అదానీ గ్రూప్ ఓ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. మొత్తం ఇబిటాలో కోర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిజినెస్‌ల వాటా 80 శాతం ఉందని వివరించింది. కిందటేడాది జూన్ క్వార్టర్‌తో పోలిస్తే ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో 41.6 శాతం గ్రోత్ నమోదు చేసిందని తెలిపింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్, అదానీ గ్రీన్ ఎనర్జీ, అదానీ పవర్, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్, అదానీ టోటల్ గ్యాస్, అదానీ పోర్ట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బిజినెస్‌లలో ఉన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ - జూన్ క్వార్టర్‌లో ఈ గ్రూప్ నికర లాభం రూ.10,279 కోట్లకు పెరిగింది. ఇది కిందటేడాది జూన్ క్వార్టర్‌లో వచ్చిన ప్రాఫిట్‌తో పోలిస్తే 50 శాతం ఎక్కువ. అదానీ ఎంటర్‌ప్రైజెస్ నికర లాభం ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో ఏడాది ప్రాతిపదికన రెండింతలు పెరిగి రూ.1,776 కోట్లకు చేరుకుంది. అదానీ గ్రీన్ ఎనర్జీ నికర లాభం రూ. 629 కోట్లకు, అదానీ పవర్ నెట్ ప్రాఫిట్ రూ.3,490 కోట్లకు, అదానీ పోర్ట్స్ లాభం రూ.3,107 కోట్లకు ఎగిసింది. అదానీ టోటల్ గ్యాస్ నికర లాభం తక్కువగా పెరిగింది. ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో ఈ కంపెనీ ప్రాఫిట్ 14.4 శాతం వృద్ధి చెంది రూ.172 కోట్లకు చేరుకుంది. ఇతర ఇన్‌ఫ్రా బిజినెస్‌లు అదానీ న్యూ ఇండస్ట్రీస్, ఎయిర్‌పోర్ట్స్, రోడ్స్ అదానీ ఎంటర్‌ప్రైజెస్ కింద ఉన్నాయి.

## హిందుస్థాన్ కాపర్‌లో వాటా అమ్మిన ఎల్‌ఐసీ

న్యూఢిల్లీ: ప్రభుత్వ యాజమాన్యంలోని హిందుస్థాన్ కాపర్‌లో 2.09 శాతం వాటాను రూ. 447 కోట్లకు విక్రయించినట్లు లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్‌ఐసీ) సోమవారం వెల్లడించింది. రెగ్యులేటరీ ఫైలింగ్ ప్రకారం హిందుస్థాన్ కాపర్‌లో బీమా కంపెనీ మొత్తం 2,01,62,682 షేర్లు లేదా 2.085 శాతం వాటాను విక్రయించింది. హిందుస్థాన్ కాపర్ షేర్లు ఒక్కొక్కటి సగటు ధర రూ. 221.64 చొప్పున అమ్ముడయ్యాయని, లావాదేవీ విలువ రూ. 446.8 కోట్లకు చేరుకుందని ఎల్‌ఐసీ తెలిపింది. దీంతో ఈ ప్రభుత్వరంగ సంస్థలో ఎల్‌ఐసీ వాటా 8.17 శాతం నుంచి 6.09 శాతానికి తగ్గింది. హిందూస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సీఎల్) గనుల మంత్రిత్వ శాఖ నియంత్రణలో ఉంది.

# అరబిందో చైనా ప్లాంట్ రెడీ

- వచ్చే క్వార్టర్‌లో ప్రొడక్షన్ మొదలవుతుందని వెల్లడి



**న్యూఢిల్లీ:** చైనాలో ఏర్పాటు చేసిన తయారీ ప్లాంట్ వచ్చే క్వార్టర్‌లో ప్రారంభమవుతుందని అరబిందో ఫార్మా ప్రకటించింది. 2025-26 లో పూర్తి స్థాయిలో పనిచేస్తుందని కంపెనీ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ సంతానం సుబ్రమణియన్ అన్నారు. ఈ హైదరాబాద్ కంపెనీ చైనా ఫ్యాక్టరీని నవంబర్-డిసెంబర్ టైమ్‌లో ప్రారంభించి, వచ్చే ఏడాది మార్చి క్వార్టర్‌లో తయారీ కెపాసిటీ పెంచాలని చూస్తోంది. యూఎస్, చైనాలో కొత్త మందులను అమ్మడానికి అనుమతుల కోసం ఎదురుచూస్తున్నామని, చైనా మార్కెట్ నుంచి మరికొన్నేళ్లలో రెవెన్యూ పుంజుకుంటుందని సుబ్రమణియన్ చెప్పారు. ఈ ఏడాది మాత్రం సేల్స్, వాల్యూ తక్కువగా ఉంటుందన్నారు. ఆంధ్రాలోని పెన్-జీ (పెన్సిలిన్) ప్లాంట్‌లో ప్రొడక్షన్ ఈ ఏడాది అక్టోబర్ నుంచి పుంజుకుంటుందని వివరించారు. అరబిందో ఫార్మా రూ.2,400 కోట్లతో ఆంధ్రప్రదేశ్‌లో పెన్-జీ ప్లాంట్‌ను నిర్మించింది. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ (పీఎల్ఐ) కింద అర్హత పొందింది. ఈ ప్లాంట్ కెపాసిటీ ఏడాదికి 15 వేల టన్నులు. యూఎస్ మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న ధరలు కొనసాగుతాయని సుబ్రమణియన్ అన్నారు. యూరప్ మార్కెట్‌లో గ్రోత్ కొనసాగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇబిటా 21-22 శాతం పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అరబిందో ఫార్మాకు ఈ ఏడాది జూన్ క్వార్టర్‌లో రూ.919 కోట్ల నికర లాభం వచ్చింది.

## యూఎస్‌లో గ్లెన్‌మార్క్ కంటి మందు



**న్యూఢిల్లీ:** గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ సోమవారం తన యూఎస్ మార్కెట్లో కంటి దురదకు ఉపయోగించే జెనరిక్ మందులను ప్రవేశపెట్టినట్లు తెలిపింది. గ్లెన్‌మార్క్ థెరప్యూటిక్స్ ఒలాపటిడిడిన్ హైడ్రోక్లోరైడ్ ఆప్తాల్మిక్‌సొల్యూషన్ (ఓటీసీ)ని విడుదల చేసిందని ముంబైకి చెందిన ఈ డ్రగ్ మేకర్ రెగ్యులేటరీ ఫైలింగ్‌లో పేర్కొంది. గ్లెన్‌మార్క్ ఫార్మాస్యూటికల్స్ ఓటీసీ సేల్స్, మార్కెటింగ్ హెడ్ ఫాబియో మోరెనో మాట్లాడుతూ తమ మందు ఈ విభాగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చుతుందని అన్నారు. మార్కెట్ అవసరాలను తీర్చడానికి తాము కట్టుబడి ఉన్నామని చెప్పారు.



## జొమాటోలో వాటా అమ్మనున్న యాంట్‌ఫిన్

**న్యూఢిల్లీ:** యంట్‌ఫిన్ సింగపూర్ జొమాటోలో 408 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.3,356 కోట్లు) విలువైన షేర్లను బ్లాక్ డీల్ ద్వారా అమ్మనుందని ఇంగ్లీష్ మీడియా రిపోర్ట్ చేసింది. ఒక్కో షేరుకు రూ. 251.68 ఫ్లోర్ ధరకు విక్రయించే అవకాశం ఉందని తెలిపింది. ప్రస్తుతం దీనికి జొమాటోలో 4.3శాతం వాటా ఉంది. ఎన్ ఎస్ ఈలో సోమవారం ముగింపు ధర రూ. 263.24 కంటే 4.6శాతం తగ్గింపుతో షేర్లు అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. సోమవారం జోమాటో షేర్లు జీవితకాల గరిష్ఠ స్థాయి రూ. 280.90కి చేరాయి. జొమాటోకు జూన్ క్వార్టర్‌లో కార్యకలాపాల ద్వారా వచ్చే ఆదాయం ఏడాది ప్రాతిపదికన 74శాతం పెరిగి రూ.4,206 కోట్లకు చేరుకుంది. 2024 క్యాలెండర్ సంవత్సరంలో జొమాటో షేర్లు ఇప్పటివరకు రెండింతలు పెరిగాయి. మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ. 2.5 లక్షల కోట్ల మార్కుకు చేరుకుంది.

# చుక్కల్లో విమాన చార్జీలు

- పండుగ డిమాండ్‌తో 25 శాతం పెంపు



**న్యూఢిల్లీ:** పండుగ సీజన్‌లో విమాన చార్జీలు దూసుకువెళుతున్నాయి. కీలకమైన దేశీయ రూట్లలో వన్‌వే టికెట్ సగటు ధర 10-15 శాతం ఎక్కువగా ఉంది. దీపావళి, ఓనం కోసం కేరళ నగరాలకు వెళ్లే కొన్ని విమానాల చార్జీలు 20-25 శాతం పెరిగాయని ట్రావెల్ పోర్టల్ ఇక్సిగో తెలిపింది. దీని స్టడీ ప్రకారం.. అక్టోబర్ 30-నవంబర్ 5 మధ్య కాలంలో ఢిల్లీ-చెన్నై రూట్‌లో నాన్‌స్టాప్ ఫ్లైట్ కోసం వన్‌వే ఎకానమీ క్లాస్ ధర రూ. 7,618 ఉంది. ఇది గతేడాది నవంబర్ 10 -16 మధ్య కాలంలోని చార్జీలతో పోలిస్తే ఇది 25 శాతం ఎక్కువ. ముంబై-హైదరాబాద్ రూట్‌లో చార్జీలు 21 శాతం ఎక్కువ ఉన్నాయి. వన్‌వే టికెట్‌కు రూ. 5,162 వరకు చెల్లించాలి. ఢిల్లీ-గోవా, ఢిల్లీ-అహ్మదాబాద్ రూట్లలో చార్జీలు వరుసగా రూ. 5,999లకు, రూ. 4,930లకు పెరిగాయి. కొన్ని ఇతర మార్గాలలో చార్జీలు 1-16 శాతం ఎక్కువగా ఉంటాయి. దీపావళి ప్రయాణానికి డిమాండ్ పెరుగుతోందని ఇక్సిగో సీఈఓ రజనీష్ కుమార్ చెప్పారు. "ఢిల్లీ-చెన్నై, ముంబై-బెంగళూరు, ఢిల్లీ-హైదరాబాద్ వంటి పాపులర్ రూట్లలో సగటు వన్‌వే చార్జీలు రూ. 4,000-5,000 మధ్య ఉన్నాయి. పండుగ సమీపిస్తున్న కొద్దీ ఇవి వార్షికంగా 10-15 శాతం పెరుగుతున్నాయి" అని ఆయన చెప్పారు.

**కొన్ని రూట్లలో తగ్గుదల**

కొన్ని రూట్లలో చార్జీలు పెరుగుతుండగా, కొన్ని రూట్లలో చార్జీలు కూడా 1 శాతం నుంచి 27 శాతం వరకు తగ్గాయి. ముంబై-అహ్మదాబాద్ విమాన టిక్కెట్ ధర 27 శాతం క్షీణించి రూ.2,508కి చేరుకోగా, ముంబై-ఉదయ్‌పూర్ విమాన టికెట్ ధర 25 శాతం తగ్గి రూ.4,890లకు పడిపోయింది. బెంగళూరు-హైదరాబాద్ విమానాల చార్జీలు 23 శాతం తగ్గి రూ. 3,383కి, ముంబై-జమ్మూ విమానానికి 21 శాతం తగ్గి రూ.7,826కి చేరుకుంది. కేరళలో జరగబోయే పండుగ కోసం ఎంపిక చేసిన మార్గాల్లో విమాన చార్జీల ధరలు కొన్ని మార్గాల్లో ఒక శాతం నుంచి 25 శాతం వరకు పెరిగాయని తేలింది. కొన్ని రూట్లలో టికెట్ ధరలు 6-35 శాతం తగ్గాయి. గత ఏడాది ఓనంను 2023 ఆగస్టు 20-29 మధ్య జరుపుకున్నారు. ఈ సంవత్సరం సెప్టెంబర్ 6-15 మధ్య జరుగుతుంది. వార్షికంగా చార్జీలు బాగా పెరిగాయి. హైదరాబాద్-తిరువనంతపురం విమానానికి రూ. 4,102 వసూలు చేశారు. అంటే 30 శాతం పెరుగుదల నమోదయింది. ముంబై-కాలికట్ విమానాల చార్జీ ధర రూ. 4,448లకు పెరిగింది. కొచ్చిన్, కాలికట్, తిరువనంతపురం వంటి కీలక నగరాలకు సగటు విమాన చార్జీలు 20-25 పెరిగాయని రజనీష్ కుమార్ చెప్పారు. అనవసరమైన చార్జీల పెంపుతో ప్రయాణికులు నష్టపోకుండా ఉండేలా ఫిర్యాదులను పరిష్కరించడానికి ఆన్‌లైన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని మంత్రిత్వ శాఖ యోచిస్తోందని పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఈ నెల ప్రారంభంలో లోక్‌సభకు తెలిపారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం, మార్చి 1994లో ఎయిర్ కార్పొరేషన్ చట్టాన్ని రద్దు చేసిన తర్వాత విమాన చార్జీలను ప్రభుత్వం నియంత్రించడం లేదు.

## ఇంకో నెలలో డేటా ప్రొటెక్షన్ చట్టం డ్రాఫ్ట్

**న్యూఢిల్లీ:** డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టానికి సంబంధించి డ్రాఫ్ట్ రూల్స్‌ను ఇంకో నెలలో ప్రభుత్వం విడుదల చేస్తుందని యూనియన్ మినిస్టర్ అశ్వినీ వైష్ణవ్ సోమవారం పేర్కొన్నారు. చట్టాన్ని అమలు చేయగలగడంపై మొదట ప్రభుత్వం పనిచేసిందని, ఆ తర్వాత రూల్స్‌ను తగినవిధంగా తీసుకొచ్చిందని అన్నారు. ఫ్రేమ్‌వర్క్ రెడీ అయ్యిందన్నారు.

## త్వరలో ట్రూఆల్ట్ ఐపీఓ

**న్యూఢిల్లీ:** ట్రూఆల్ట్ బయోఎనర్జీ త్వరలో ఐపీఓకి రానుంది. బయోఫ్యూయల్‌ను తయారు చేసే ఈ కంపెనీ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) పేపర్లను సెబీ వద్ద ఫైల్ చేసింది. ఫ్రెష్‌గా షేర్లను ఇష్యూ చేయడం ద్వారా రూ.750 కోట్లు సేకరించాలని కంపెనీ చూస్తోంది. మరో 36 లక్షల వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ కింద షేర్ హోల్డర్లు విక్రయించనున్నారు. ద్రాక్షాయణి సంగమేష్ నిరాణి, సంగమేష్ రుద్రప్ప నిరాణి 18 లక్షల షేర్ల చొప్పున అమ్ముతారు. బెంగళూరు బేస్డ్ కంపెనీ అయిన ట్రూఆల్ట్ బయోఎనర్జీ ఇథనాల్ ప్రొడక్షన్‌లో ఉంది. కెపాసిటీ రోజుకి 1,400 కిలోలీటర్లు. ఈ ఏడాది అక్టోబర్ నాటికి రోజుకి 2 వేల కిలోలీటర్లకు



ప్రొడక్షన్ కెపాసిటీ పెంచాలని టార్గెట్ పెట్టుకుంది. కంపెనీ రెవెన్యూ కిందటి ఆర్థిక సంవత్సరంలో రూ.1,223.40 కోట్లుగా ఉంది. రూ.31.81 కోట్ల నికర లాభం సాధించింది.

## క్లీన్ ఎనర్జీని పెంచుతున్న హిందుస్థాన్ జింక్

**హైదరాబాద్,** ఆగస్టు 20 హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ రెన్యువబుల్ ఎనర్జీని గణనీయంగా పెంచుతున్నట్టు ప్రకటించింది. గ్రీన్ పవర్‌కు వేగంగా మారుతున్నామని వెల్లడించింది. కంపెనీ తన 450 మెగావాట్ల రౌండ్‌దిక్లాక్ రెన్యువబుల్‌కరెంట్ పంపిణీ ఒప్పందంలో భాగంగా సెరెంటికా రెన్యూవబుల్స్ 180 మెగావాట్ల సోలార్ పార్క్ నుంచి గ్రీన్ పవర్ సరఫరాను ప్రారంభించింది. పవర్ డెలివరీ ఒప్పందంలో భాగంగా ఏటా 2.7 మిలియన్ టన్నుల కార్బన్ ఉద్గారాలను తగ్గించాలని కంపెనీ లక్ష్యంగా పెట్టుకుంది. హిందుస్థాన్ జింక్ భారతదేశపు మొట్టమొదటి లో కార్బన్ 'గ్రీన్' జింక్ బ్రాండ్ ఎకోజెన్‌ను కూడా ప్రవేశపెట్టింది.

## వాణిజ్య సంబంధాలపై కజకిస్తాన్ కాన్సుల్ మీటింగ్

**హైదరాబాద్,** ఆగస్టు 20 కజకిస్తాన్, తెలంగాణ మధ్య ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ డాక్టర్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ కీలక సమావేశం నిర్వహించారు. హైదరాబాద్, మహేశ్వరంలోని బీటీఆర్ గ్రీన్స్ మ్యాక్ ప్రాజెక్ట్ లో కజకిస్తాన్‌లోని అస్తానా ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ మేనేజ్‌మెంట్ బోర్డ్ చైర్మన్ యూసుఫ్ అల్జాదర్‌తో ఈ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యూసుఫ్ అల్జాదర్ అస్తానా అంతర్జాతీయ విమానాశ్రయం, వివిధ దేశాలలో 12 విమానాశ్రయాలను నిర్వహిస్తున్న టెర్మినల్ హోల్డింగ్స్ యూఏఈ కార్యకలాపాలపై సంక్షిప్తంగా వివరించారు. జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ప్రదీప్ పణికర్, ఏరో, కార్గో, చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ ఆశిష్ కుమార్ దేశ విదేశాలలో తమ కార్యకలాపాలు గురించి తెలిపారు. హైదరాబాద్ నుంచి కజకిస్థాన్‌లోని అస్తానా మధ్య నేరుగా విమానాలు నడిపే అవకాశాలపై ఈ సమావేశంలో చర్చించారు.





## బ్యాంక్ డిపాజిట్లలో సగం సీనియర్ సిటిజన్స్‌వే

- గత రెండు ఆర్థిక సంవత్సరాల్లో తగ్గిన డిపాజిట్ల గ్రోత్
- షార్ట్ టెర్మ్‌లో నెమ్మదించనున్న బ్యాంకుల క్రెడిట్ గ్రోత్: ఎస్‌బీఐ రిపోర్ట్

**న్యూఢిల్లీ:** బ్యాంకుల దగ్గరున్న మొత్తం టర్మ్ డిపాజిట్లలో సగం వాటా సీనియర్ సిటిజన్లకు చెందినవని ఎస్‌బీఐ ఎకనామిస్టులు పేర్కొన్నారు. యువత ఎక్కువ రిటర్న్స్ ఇచ్చే అసెట్స్ వైపు చూస్తున్నారని అన్నారు. డిపాజిట్లకు సంబంధించి ట్యాక్స్ విధానాల్లో మార్పు రావాలని, అప్పుడే బ్యాంకులు క్రెడిట్ గ్రోత్ మరింతగా పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఎస్‌బీఐ రిపోర్ట్ ప్రకారం, 2021-22 ఆర్థిక సంవత్సరం తర్వాత బ్యాంకుల్లో డిపాజిట్లు రూ.61 లక్షల కోట్లు పెరిగాయి. ఇదే టైమ్‌లో బ్యాంకులిచ్చిన అప్పులు రూ.59 లక్షల కోట్లుగా ఉన్నాయి. అప్పుల గ్రోత్‌కు తగ్గట్టు డిపాజిట్ల గ్రోత్ లేదనడం అవాస్తవం. బ్యాంకులిస్తున్న అప్పులు పెరుగుతున్నంత వేగంగా ఇవి సేకరించే డిపాజిట్లు పెరగడం లేదని గత ఏడాది కాలంగా ఆందోళనలు పెరిగాయి. దీంతో బ్యాంకులు డిపాజిట్లను ఆకర్షించడానికి వడ్డీని పెంచుతున్నాయి. ఫలితంగా వీటి లాభాలు తగ్గే ఛాన్స్ ఉంది. 2022-23, 2023-24 లో మాత్రం అప్పులు పెరిగినంతగా, డిపాజిట్లు పెరగలేదని ఎస్‌బీఐ రిపోర్ట్ పేర్కొంది. డిపాజిట్లు రూ.24.3 లక్షల కోట్లు పెరిగితే, బ్యాంకులు రూ.27.5 లక్షల కోట్ల అప్పులిచ్చాయి. వరుసగా 26వ నెలలోనూ బ్యాంకుల డిపాజిట్ల గ్రోత్ నెమ్మదిగా ఉందని ఎస్‌బీఐ రిపోర్ట్ పేర్కొంది. వచ్చే ఏడాది జూన్ - అక్టోబర్ నాటికి క్రెడిట్ గ్రోత్ నెమ్మదిస్తుందని అంచనా వేసింది. అంతేకాకుండా కొత్త రూల్స్‌తో బ్యాంకులు లిక్విడిటీ నిల్వలను పెంచాల్సి ఉంటుంది. దీంతో షార్ట్ టెర్మ్‌లో క్రెడిట్ గ్రోత్ తగ్గే ఛాన్స్ ఉందని పేర్కొంది.

# డిపాజిట్లు పెంచాలె...

## స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించాలి

- కోర్ బ్యాంకింగ్‌పై దృష్టి సారించాలి
- పీఎస్‌బీలకు మంత్రి నిర్మల సూచన



**న్యూఢిల్లీ:** ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సోమవారం ప్రభుత్వ రంగ బ్యాంకుల చీఫ్‌లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిపాజిట్ వృద్ధిని మెరుగుపరచాలని కోరారు. ఇందుకోసం కస్టమర్లతో సంబంధాలను మెరుగుపర్చుకోవాలని, స్పెషల్‌డ్రైవ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. గత కొన్ని నెలలుగా క్రెడిట్ వృద్ధి కంటే డిపాజిట్లు 300-400 బేసిస్ పాయింట్లు తక్కువగా పెరుగుతుండటంతో ఈమె ఈ సూచన చేశారు. ఆర్థిక మంత్రి ఈ సందర్భంగా బ్యాంకుల ఆర్థిక పనితీరును సమీక్షించడంతోపాటు పీఎం ఆవాస్ యోజన, పీఎం సూర్య ఘర్, పీఎం విశ్వకర్మ యోజనతో సహా ప్రభుత్వం వివిధ ప్రధాన పథకాల అమలులో సాధించిన పురోగతిని సమీక్షించారు. డిపాజిట్ వృద్ధి, క్రెడిట్ టు డిపాజిట్ నిష్పత్తి (సీడీ నిష్పత్తి), ఆస్తుల నాణ్యతను కూడా పరిశీలించారు. కోర్ బ్యాంకింగ్ వ్యాపారంపై దృష్టిసారించాలని, వినూత్న ఉత్పత్తులను ప్రవేశపెట్టడం ద్వారా డిపాజిట్ వృద్ధి వేగాన్ని పెంచాలని బ్యాంకుల చీఫ్‌లను మంత్రి కోరారు. డిపాజిట్, రుణ వృద్ధి మధ్య అసమతుల్యత ఉందని ఇటీవల మంత్రి అన్నారు. వడ్డీ రేటు విషయంలో ఆర్‌బీఐ బ్యాంకులకు స్వేచ్ఛను ఇచ్చిందని, ఆ స్వేచ్ఛను ఉపయోగించి బ్యాంకులు డిపాజిట్లను మరింత పెంచుకోవాలని ఆమె అన్నారు. ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ ఇదే తరహాలో మాట్లాడారు. బ్యాంకులు తమ విస్తారమైన బ్రాంచ్ నెట్‌వర్క్‌ను ఉపయోగించుకోవడం ద్వారా వినూత్న ఉత్పత్తులతో, సేవలతో డిపాజిట్లను సమీకరించాలని కోరారు. "పెరుగుతున్న క్రెడిట్ డిమాండ్‌ను తీర్చడానికి బ్యాంకులు స్వల్పకాలిక నాన్-రిటైల్ డిపాజిట్లు, ఇతర ఇన్‌స్ట్రుమెంట్లను ఎక్కువగా ఆశ్రయిస్తున్నాయి. దీనివల్ల లిక్విడిటీ సమస్యలు రావొచ్చు" అని అన్నారు.

### సైబర్ సెక్యూరిటీ గురించి కూడా..

ఈ సమావేశంలో సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన ఆందోళనలు, ఆర్థిక రంగానికి ఎదురయ్యే నష్టాలపై కూడా చర్చించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. మోసం, ఉద్దేశపూర్వక ఎగవేతదారులకు సంబంధించిన సమస్యలు, నేషనల్ అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌ఏఆర్‌సీఎల్) పురోగతి గురించి కూడా సమాలోచనలు జరిగాయి. నిర్మల 2024-25 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన తర్వాత బ్యాంకులతో ఇదే మొదటి సమీక్ష సమావేశం. పనితీరు విషయంలో, మార్చి 2024తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో పీఎస్‌యూ బ్యాంకుల నికర లాభం రూ. 1.4 లక్షల కోట్లను దాటింది. రూ. లక్ష కోట్ల అధిక బేస్ వల్ల గత ఏడాదితో పోలిస్తే 35 శాతం వృద్ధిని నమోదు చేసింది. మనదేశంలోని 12 ప్రభుత్వ రంగ బ్యాంకులు (పీఎస్‌బీ) కలిసి 2022-23లో రూ. 1,04,649 కోట్ల నికర లాభాన్ని ఆర్జించాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో ఆర్జించిన రూ. 141,203 కోట్ల మొత్తం లాభంలో, మార్కెట్ లీడర్ స్టేట్ ఎస్‌బీఐ వాటా 40 శాతానికి పైగా ఉంది. ఎస్‌బీఐ గత ఆర్థిక సంవత్సరం (రూ. 50,232 కోట్లు) కంటే 22 శాతం అధికంగా రూ.61,077 కోట్ల లాభాన్ని ఆర్జించింది.

## వైసీపీ కవ్వింపు చర్యలు.. తాడిపత్రిలో టెన్షన్.. టెన్షన్



**తాడిపత్రి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** వైసీపీ నాయకుల కవ్వింపు చర్యలతో అనంతపురం జిల్లా తాడిపత్రిలో మరోసారి ఉద్రిక్తత చోటు చేసుకుంది. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రిలో అడుగు పెట్టగానే వైకాపా నేతలు కవ్వింపు చర్యలతో రెచ్చిపోయారు. వైసీపీ నాయకుల రెచ్చగొట్టే ధోరణితో ఆ పార్టీ నేత రఫీపై తెదేపా కార్యకర్తలు దాడి చేశారు. దీంతో వైసీపీ నాయకుడు కందిగోపుల మురళి. తెదేపా కార్యకర్తలను మరింత రెచ్చగొట్టేలా వ్యవహరించారు. దీంతో ఆయన ఇంటిపై దాడి చేసి ఫర్నిచర్, వాహనాలు ధ్వంసం చేశారు. ఈ ఘటనలతో తాడిపత్రిలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితి అదుపు చేశారు. పెద్దారెడ్డిని తాడిపత్రి నుంచి అనంతపురం పంపించారు. ప్రస్తుతం పరిస్థితులు అదుపులోనే ఉన్నాయని, పెద్దారెడ్డిని అనంతపురం పంపించామని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు.

తాడిపత్రిలో ప్రశాంతత కోరుకుంటున్నా: జేసీ ప్రభాకర్ రెడ్డి

మురళీ తుపాకీ చూపడం వల్లే తమ కార్యకర్తలు రెచ్చిపోయారని టీడీపీ నేత జేసీ ప్రభాకరరెడ్డి చెప్పారు. పెద్దారెడ్డి తాడిపత్రికి వస్తున్నారని పోలీసులకు తెలిసినా నిలువరించే ప్రయత్నం చేయలేదన్నారు. " పెద్దారెడ్డి తాడిపత్రికి వచ్చాక వైకాపా కార్యకర్తలు మా వాళ్లను రెచ్చగొట్టారు. మా ఇంటి వద్దకు వచ్చి మురళీ తుపాకీ చూపుతూ కవ్వించారు. రెచ్చగొట్టడం వల్లే మా వాళ్లు గట్టిగా సమాధానం చెప్పారు. తాడిపత్రిలో ప్రశాంతత కోరుకుంటున్నా.. పోలీసులు సహకరించాలి" అని ప్రభాకర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం ప్రకటించబోయే మద్యం పాలసీలో గౌడలకు రిజర్వేషన్ పెంచాలి



**గుంటూరు, పెదకాకాని ( జర్నలిస్ట్ ఫైల్ ):** ప్రభుత్వం ప్రకటించబోయే మద్యం పాలసీలో గౌడ కులానికి 10 శాతం నుంచి 25% వరకు రిజర్వేషన్ పెంచాలని, కల్లుని కోరుతూ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ నుంచి తొలగించాలని కోరుతూ మంగళవారం సెక్రటేరియట్లో ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్రను కలసి ఏపీ గౌడ జేఏసీ రాష్ట్ర నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సానుకూలంగా స్పందించి దీనిపై త్వరలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారు. కార్యక్రమంలో ఏపీ గౌడ జేఏసీ నాయకులు యామా మురళి గౌడ్, దొంత సురేష్ గౌడ్, మోర్ల వెంకటకృష్ణ, కుక్కల రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టిడ్కో, రాజీవ్ గృహకల్ప ప్రాంతంలో డ్రోన్ సాయంతో దోమల మందులు పిచికారి



**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో మంగళగిరి టిడ్కో గృహ సముదాయం,రాజీవ్ గృహకల్ప ఏరియా లలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా డ్రోన్ సహాయంతో మంగళవారం దోమల మందు పిచికారి చేశారు.

మంగళగిరి నియోజకవర్గంలో మంత్రి నారా లోకేష్ ఆదేశాలలో శానిటేషన్ పై స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఏంటీఎంసీ కమిషనర్ పర్యవేక్షణలో మంగళగిరి టిడ్కో పరిసరాలలో చెరువులను తలపిస్తున్న నాలుగు లోతట్టు ప్రాంతాలలో నిలిచి ఉన్న నీటి పై డ్రోన్ సహాయంతో శానిటేషన్ సిబ్బంది దోమల మందు పిచికారి చేశారు.

## ఆర్టీసీ ఉద్యోగుల బదిలీలపై మార్గదర్శకాలు జారీ - ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ హర్షం

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై ప్రభుత్వం జారీ చేసిన జీవోను అనుసరించి, ఆర్టీసీ ఉద్యోగుల బదిలీలపై మార్గదర్శకాలను ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు మంగళవారం జారీ చేశారు. ఈ చర్యపై ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ తరఫున హర్షం వ్యక్తం చేసినట్లు రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదర్ రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవీ నర్సయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

బదిలీలు కావలసిన పిటిడి ఉద్యోగులందరూ ఈ నెల 23 లోగా సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని వారు సూచించారు. గతంలో ఉమ్మడి రీజనల్ పరిధిలో లేదా ఉమ్మడి జోన్ పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులు, బదిలీలు కోరుకునే వారు ఉమ్మడి జోన్ లో ఉన్న ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు లేదా ఉమ్మడి రీజనల్ పరిధిలో ఉన్న రీజినల్ మేనేజర్ కు తమ బదిలీ అప్లికేషన్లు సమర్పించాలని పలిశెట్టి దామోదర్ రావు తెలిపారు.

## ఎంఈవో-1 ల బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి - మంత్రి లోకేష్ కు ఎంఈవో-1 అసోసియేషన్ లేఖ

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** మండల విద్యాశాఖాధికారులు-1 (ఎంఈవో-1) లకు జీరో సర్వీస్ తో బదిలీలు చేపట్టాలని కోరుతూ, ఏపీ విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ కు మంగళవారం లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు ఎంఈవో-1 అసోసియేషన్ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు.

సామల సింహాచలం ఒక ప్రకటనలో మాట్లాడుతూ, ఎంఈవో-1లకు దాదాపు ఏడేళ్లుగా బదిలీలు జరగకపోవడంతో, 2017 నుండి అదే స్థానాల్లోనే చాలా మంది ఎంఈవో లు కొనసాగుతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో, బదిలీల కోసం ఎంఈవో-1 లు తీవ్రంగా ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఉద్యోగుల బదిలీలకు అనుమతించిన నేపథ్యంలో, ఐదేళ్లుగా ఒకే చోట పనిచేస్తున్న ఎంఈవో-1 లకు బదిలీలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తూ, తమ సంఘం తరఫున విద్యాశాఖా మంత్రికి లేఖ ద్వారా ప్రాతినిధ్యం చేసినట్లు సామల సింహాచలం తెలిపారు.

## సీఎం చంద్రబాబుతో ప్రపంచ బ్యాంకు ప్రతినిధుల భేటీ

- ఈ నెల 27 వరకు అమరావతిలో పర్యటన



**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాజధాని అమరావతి నిర్మాణాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. ప్రభుత్వం చేపట్టిన మరుక్షణం నుంచి అమరావతిలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో నిర్విరామంగా చర్చలు జరుపుతోంది. ఈ తరుణంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. అమరావతి నిర్మాణం కోసం నిధుల సమీకరణ ప్రక్రియ వేగవంతం చేసిన విషయం తెలిసిందే.

సీఎంతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ చర్చలు : అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు భేటీ అయ్యారు. అమరావతి నిర్మాణనికి నిధులు అందించే విషయమై చర్చించారు. అమరావతి నిర్మాణానికి 15 వేల కోట్లు నిధులు అందిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా నేటి నుంచి మూడు రోజుల పాటు ప్రపంచ బ్యాంక్, ఏడీబీ ప్రతినిధులు అమరావతిలో పర్యటిచనున్నారు. ప్రాథమికంగా అమరావతిలో చేపట్టాల్సిన పనులు, దశల వారీగా నిధుల విడుదలపై సీఎంతో ప్రపంచ బ్యాంక్, ఏడీబీ చర్చలు జరిపారు.

## లోక కల్యాణం కోసం శ్రీశైలం దేవస్థానంలో విశేషపూజలు

- నందీశ్వరస్వామి, బయలు వీరభద్రస్వామి అర్చన



**శ్రీశైలం ( జర్నలిస్ట్ ఫైల్ ) :** శ్రీశైలం దేవస్థానంలో మంగళవారం నందీశ్వరస్వామికి (శనగల బసవన్న స్వామివారికి) విశేషపూజలు నిర్వహించారు. లోకకల్యాణం కోసం ప్రతి మంగళవారం మరియు త్రయోదశి రోజున దేవస్థానసేవగా ఈ కైంకర్యం జరుగుతోంది. ప్రదోషకాలంలో సాయంకాలంలో ఈ విశేషార్చనలు నిర్వహించబడుతాయి.

ఈ విశేషపూజల్లో ముందుగా, దేశం శాంతిసౌభాగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రకృతి వైపరీత్యాలు లేకుండా సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండాలని, జనులందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అర్చకస్వాములు సంకల్పం చెప్పడం జరిగింది. ఈ సంకల్పం అనంతరం మహాగణపతిపూజ చేసి, నందీశ్వర స్వామికి పంచామృతాలతో, ఫలోదకాలతో శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. వృషభసూక్తం వంటి వేదమంత్రాలతో నందీశ్వరస్వామికి విశేషాభిషేకం నిర్వహించారు. తర్వాత నూతన వస్త్రాలు సమర్పించి, విశేష పుష్పార్చనలు చేశారు. చివరగా నానబెట్టిన శనగలను సమర్పించి, స్వామికి నివేదన సమర్పించారు.

అదే సమయంలో, శ్రీశైలం దేవస్థానంలో శ్రీబయలు వీరభద్రస్వామివారికి ప్రదోష కాలంలో విశేషపూజలు నిర్వహించారు. ప్రతీ మంగళవారం మరియు అమావాస్య రోజుల్లో ఈ విశేష అభిషేకం, అర్చనలు నిర్వహించ బడుతున్నాయి. శ్రీబయలు వీరభద్రస్వామి, శ్రీశైలక్షేత్ర పాలకుడిగా, శివభక్తగణాలకు అధిపతిగా ప్రసిద్ధి చెందాడు. స్వామి ముకుటంతో, పది చేతులతో వివిధ ఆయుధాలను ధరించి దర్శనమిస్తాడు. ఆయనను దర్శించడం ద్వారా భక్తుల సమస్యలు తొలగిపోతాయని, వ్యాధులు నశించి ఆయురారోగ్యాలు కలుగుతాయని విశ్వసిస్తారు.

ఆగమసంప్రదాయంలో క్షేత్రపాలక పూజకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ పూజ ద్వారా క్షేత్రంలోని భక్తులు భయరహితంగా సుఖశాంతులతో ఉంటారు. మంగళవారం, ఆదివారం మరియు అమావాస్య రోజుల్లో చేసే వీరభద్రపూజ అనేక శుభఫలితాలు ఇస్తుందని ఆగమశాస్త్రాలు చెబుతున్నాయి. ఈ సందర్భంగా, పంచామృతాలతో, బిల్వోదకం, కుంకుమోదకం వంటి పవిత్ర ద్రవ్యాలతో స్వామివారికి శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు.

## కలకత్తా వైద్యురాలిపై అత్యాచారం, హత్య ఘటనకు నిరసనగా ఆత్మకూరు నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థుల ర్యాలీ




**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** కలకత్తాలోని అర్జికర్ హాస్పటల్ వైద్యురాలిపై జరిగిన అత్యాచార, హత్య ఘటనకు మరియు మహిళలపై జరుగుతున్న ఘోరాలకు నిరసన తెలుపుతూ మంగళగిరి ఆత్మకూరులోని నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు మంగళవారం ర్యాలీని నిర్వహించారు.

ర్యాలీని కళాశాల కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ నిర్మల జ్యోతి ప్రారంభించారు. బాలికలను - పుట్టనిద్దాము, బాలికలను బ్రతకనిద్దాం బాలికలను ఎదగనిద్దాం, బాలికలను చదవనిద్దాం,కాపాడుదాం, మహిళల హక్కులను కాపాడుదాం అంటూ విద్యార్థులు ర్యాలీగా బాలికల మరియు మహిళల హక్కులపై ఏర్పాటు చేసిన ప్లకార్డులతో నినాదాలు చేస్తూ కళాశాల నుండి ఆత్మకూరు జంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడి నిరసన తెలియజేశారు.

అనంతరం ర్యాలీగా మంగళగిరి గాలిగోపురం వద్ద నుండి అంబేద్కర్ సెంటర్ మీదుగా పాత బస్టాండ్ వరకు జరిగింది అంబేద్కర్ బొమ్మ సెంటర్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో ప్రజలను చైతన్య పరుస్తూ డాక్టర్ స్పందన ప్రదర్శించిన ఏకపాత్రాభినయం విద్యార్థులను, ప్రజలను ఆకట్టుకుంది. ఈ నిరసన కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి పాముల రెడ్డి, కళాశాల సోషల్ మీడియా సెల్ సమన్వయకర్త డాక్టర్ షేక్ ఆశా బేగం, జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్ రేఖా నరేష్ బాబు, ఆర్ నరసింహ నాయక్, మానవ వికాస మండలి కన్వీనర్ ఆర్. కృష్ణార్జునరావ్, భారత సేవా ట్రస్ట్ సభ్యులు సాయి, కళాశాల విభాగాధిపతులు, స్టూడెంట్ కోఆర్డినేటర్స్ రేవంత్ సాయి, అమూల్య, దీక్షిత, లోకేశ్వరి, కేదారేశ్వరి, రమ్య, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరానగర్ యూపీహెచ్సీ" కి స్టేట్ క్వాలిటీ అస్యూరెన్స్ అవార్డు




**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** రాష్ట్రంలో తొలి నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్ (ఎన్క్వాస్) సర్టిఫికెట్ సాధించిన మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరా నగర్ యూపీ హెచ్సీకి ఎన్ హెచ్ ఎం స్టేట్ క్వాలిటీ అస్యూరెన్స్ డివిజన్ అవార్డు అందజేసింది. ఆచార్య నాగార్జున యూనివర్సిటీలోని ప్రొఫెసర్ వి బాల మోహన్ సెమినార్ హాల్లో ' ఎన్ హెచ్ ఎం స్టేట్ క్వాలిటీ అసోసియన్స్ డివిజన్' ఆధ్వర్యంలో మంగళవారం సమగ్ర ప్రజారోగ్య ప్రయోగశాల మార్గదర్శకాల కోసం సవరించిన కాయకల్ప అండ్ ఎన్క్వాస్ పై రాష్ట్రస్థాయి టీఓటీ ప్రోగ్రామ్ జరిగింది. ఈ సందర్భంగా నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ విజయలక్ష్మి, స్టేట్ క్వాలిటీ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి చేతుల మీదగా ఇందిరానగర్ యూపీ హెచ్సీ తరుపున హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష అవార్డు అందుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ హెల్త్ సెంటర్లో 12 రకాల నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ 96.2 శాతం మార్కులతో రాష్ట్రంలోని తొలి యూపీ హెచ్సీగా ఎన్క్వాస్ సర్టిఫికెట్ సాధించడంలో డాక్టర్ అనూష, సెంటర్ సిబ్బంది కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ ఎన్ హెచ్ ఎస్ ఆర్ సీ కన్సల్టెంట్ డాక్టర్ ఆనంద్, ఎన్సీడీసీడీ స్టేట్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ శ్యామలాదేవి, స్టేట్ ఫ్యామిలీ క్లినిక్ ఆఫీసర్ డాక్టర్ నిర్మల గ్లోరీ, స్టేట్ క్వాలిటీ కన్సల్టెంట్స్ డాక్టర్ నరేంద్ర, జ్యోతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ అనూష రాష్ట్ర, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు, ప్రజాప్రతినిధులకు, హెల్త్ సెంటర్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

## జగన్... వెలిగొండ ప్రాజెక్ట్ పై మాట్లాడే అర్హత నీకు లేదు



- మంత్రి గొట్టిపాటి రవికుమార్

**అమరావతి, (జర్నలిస్ట్ ఫైల్):** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియాతో మాట్లాడుతూ.. వెలిగొండ ప్రాజెక్ట్ పై మాట్లాడే అర్హత జగన్మోహన్ రెడ్డికి లేదన్నారు. వెలుగొండ ప్రాజెక్టును గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వకుండా ఆపింది జగన్మోహన్ రెడ్డి అని తెలిపారు. ఆనాడు చంద్రబాబు సూచనలతో ప్రకాశం జిల్లా నేతలు అందరం ఢిల్లీ వెళ్లి వెలుగొండ ప్రాజెక్టు కోసం కేంద్ర మంత్రిని కలిశామని గుర్తుచేశారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్తో కుమ్మక్కై ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాలను తాకట్టు పెట్టావంటూ జగన్పై దుయ్యబట్టారు. ఐదేళ్లపాటు రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారన్నారు. రాష్ట్రంలో గత ఐదు సంవత్సరాలుగా అన్ని వ్యవస్థలని సర్వనాశనం చేసిన చరిత్ర వైసీపీది అని వ్యాఖ్యలు చేశారు. గుండ్లకమ్మ గేటు పోయి మూడు సంవత్సరాలైనా పెట్టలేని పరిస్థితి వైసీపీదన్నారు. వైసీపీ ప్రభుత్వ అసమర్థత వలన అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయిందని, పులిచింతల గేటు కొట్టుకుపోయిందన్నారు. వైసీపీ ఇసుక దోపిడీతో ప్రాజెక్టుల భద్రతకు ప్రమాదం ఏర్పడిందని చెప్పుకొచ్చారు. జగన్మోహన్ రెడ్డి కొన్నాళ్లపాటు నోరు తెరవకపోవటం మంచిదని.. లేకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ హెచ్చరించారు.

## నిరసన తెలిపిన ఉద్యోగులకు జారీ చేసిన మెమోలను ఉపసంహరించుకోవాలి - సిఐటియు డిమాండ్

**అమరావతి ( జర్నలిస్ట్ ఫైల్ ):** కలకత్తాలో పీజీ డాక్టర్పై జరిగిన అఘాయిత్యాన్ని దేశవ్యాప్తంగా ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఈ ఘటనకు బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రజానీకం ఏకముగా డిమాండ్ చేస్తోంది. దేశవ్యాప్తంగా నిరసనలు ఉధృతంగా కొనసాగుతున్న ఈ సమయంలో, మన రాష్ట్రంలోనూ పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

కాగా, ఆంధ్రప్రదేశ్ లోని ఏ.ఎస్.ఆర్ జిల్లాలో జరిగిన నిరసనల్లో పాల్గొన్న వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగులు, ముఖ్యంగా యం.ఎల్. హెచ్.పి లు, ఇతర 30 మంది ఉద్యోగులకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి మెమోలు జారీ చేయడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండించింది. నిరసన తెలిపిన ఉద్యోగులకు జారీ చేసిన మెమోలు వెంటనే ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏవి నాగేశ్వరరావు, సీహెచ్ నరసింగరావు డిమాండ్ చేశారు.

మన రాష్ట్రంలోని అనేక పి. హెచ్.సి. లలో రాత్రిపూట కనీస భద్రత లేని పరిస్థితుల్లో మహిళా ఉద్యోగినిలు విధులు నిర్వహించాల్సి వస్తోందని సిఐటియు ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వైద్య, ఆరోగ్య శాఖలోని అన్ని ఆసుపత్రుల వద్ద, అలాగే ఇతర ప్రభుత్వ కార్యాలయాల వద్ద తగిన రక్షణ చర్యలు, సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తోంది.

## రౌడీ షీటర్ల బైండోవర్



- ఒక్కొక్కరికి 5 లక్షలు చొప్పున షూరిటీ కి ఆదేశం

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ):** అర్బన్ ఎస్పి , డిఎస్పి ఆదేశాల మేరకు మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల రౌడీషీటర్ అందరికీ మంగళవారం కౌన్సిలింగ్ఇచ్చారు . రౌడీ షీటర్ లను సత్ప్రవర్తన మరియు ఎలాంటి నేరాలు చేయకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యల్లో భాగంగా ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున బాండ్స్ తీసుకుంటూ మంగళగిరి ఎమ్మార్వో వద్ద బైండోవర్ చేశారు. ఈ విషయమై మంగళగిరి రూరల్ ఎస్సై సిహెచ్ వెంకట్ విలేఖరులకు తెలిపారు.

## మంగళగిరి నగర పాలక సంస్థపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల విచారణ..!!

**మంగళగిరి ( జర్నలిస్ట్ ఫైల్ ) :** మంగళగిరి నగరపాలక సంస్థ పై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విచారణ చేపట్టారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆరా తీస్తున్నారు. ఇంజనీరింగ్ విభాగం మరియు టౌన్ ప్లానింగ్ విభాగాలలో భారీ స్థాయిలో అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి.

టిట్కో ఇళ్లలో అనర్హులకు ఇల్లు కేటాయింపులు అర్హుల వద్ద డబ్బుల వసూళ్లకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణలపై నివేదిక ఇవ్వాలని నగరపాలక సంస్థను ఎన్ఫోర్స్మెంట్ మెంట్ అధికారులు కోరారు. ఈ అవకతవకల్లో పలువురు అధికారులు పలువురి ప్రజాప్రతినిధులు హస్తం ఉన్నట్లు వచ్చిన ఆరోపణ నేపథ్యంలో ఎన్ఫోర్స్మెంట్ అధికారులు విచారణ చేపట్టారు.

## మాట మార్చిన అధికారులు - అయోమయంలో వైద్య విద్యార్థులు

**విజయవాడ ( జర్నలిస్ట్ ఫైల్ ) :** విదేశాల్లో వైద్య విద్యను అభ్యసించిన రాష్ట్ర విద్యార్థుల పరిస్థితి అయోమయంగా మారింది. వైద్య విద్యను పూర్తి చేసి ఏడాది పాటు హౌస్ సర్జన్ విధులు నిర్వహించినా పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కాకపోవటంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే తమకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఇవ్వాలని కోరుతూ డా.ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఎదుట ఆందోళన నిర్వహించారు. ఏఐఎస్ ఎఫ్ విద్యార్థి సంఘం దీనికి మద్దతు తెలిపింది.

జాతీయ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలు : కజికిస్థాన్, జార్జియా లాంటి దేశాల్లో రాష్ట్రానికి చెందిన విద్యార్థులు కొందరు వైద్య విద్యను అభ్యసించారు. కరోనా సమయంలో ఆన్ లైన్లో తరగతులకు హాజరయ్యారు. కరోనా అనంతరం తమ కళాశాలకు వెళ్లి ఆఫ్ లైన్లో ప్రాక్టికల్స్ పరీక్షను సైతం పూర్తి చేశారు. అలాగే దీనికి సంబంధించిన ధృవపత్రాన్ని సంబంధిత వైద్య కళాశాల నుంచి తీసుకున్నారు. అనంతరం విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసిన విద్యార్థులు సంబంధిత రాష్ట్రాల్లో ఏడాది పాటు హౌస్ సర్జన్లుగా విధులు నిర్వహించాలని జాతీయ మెడికల్ కౌన్సిల్ ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్వుల ప్రకారం ఏడాది పాటు రాష్ట్రంలోని పలు వైద్య కళాశాలల్లో హౌస్ సర్జన్లుగా విధులు నిర్వర్తించారు. అదికూడా ఈయేడాది మే నెలతో పూర్తయింది. దీంతో విద్యార్థులు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే నెలలు గడిచినా ఏపీఎంసీ అధికారులు ధృవపత్రాలు జారీ చేయటం లేదని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.




**వారు మాట దాటేసే ధోరణితో మాట్లాడుతున్నారు :** ఏపీఎంసీ నూతన కార్యావర్గాన్ని ప్రభుత్వం ఇంకా నియమించలేదని అందుకే ధృవపత్రాల జారీ ఆలస్యమవుతుందని అధికారులు చెబుతున్నారు. దీంతో రెండో ఏడాది కూడా హౌస్ సర్జన్లుగా విధులు నిర్వహించాలని తాజాగా అధికారులు చెప్పటంపై విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 70 మంది విద్యార్థులు ధృవపత్రాలు రాక రోడ్లపై పడ్డామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పీజీ విద్య కోసం నీట్ పరీక్ష రాశామని పరీక్షల్లో ర్యాంక్ వస్తే సర్టిఫికెట్ తప్పని సరి అని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏపీఎంసీ అధికారులు మాట దాటేసే ధోరణితో మాట్లాడుతున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.

"నెలలు గడిచినా ఏపీఎంసీ అధికారులు ధృవపత్రాలు జారీ చేయటం లేదు. ఏపీఎంసీ నూతన కార్యావర్గాన్ని ప్రభుత్వం ఇంకా నియమించలేదని ఒకసారి, ఉక్రెయిన్లో యుద్ధం జరుగుతుందని మరోసారి సాకులు చెబుతున్నారు. ఇప్పుడు ఆన్ లైన్లో తరగతులకు హాజరైన వాళ్లు రెండో ఏడాది కూడా హౌస్ సర్జన్లుగా విధులు నిర్వహించాలని చెప్పటం విడ్డూరంగా ఉంది. మాతో పాటు విదేశాల్లో చదువుకున్న ఇతర రాష్ట్రాల విద్యార్థులకు పర్మినెంట్ రిజిస్టేషన్ సర్టిఫికెట్లు ఇచ్చారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సర్టిఫికెట్లు మంజూరు చేయాలి." - బాధిత విద్యార్థులు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467